ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 337, పేజీలు : 12 వెల : 6.50

రాజ్యసభకు ఆప్‌నేత స్వాతి మలివాల్
రాజస్థాన్ సిఎంకు ఎనిమిది మంత్రిత్వశాఖలు
9లో


Government of India
మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
స్టార్టప్ వ్యవస్థ నవ భారతదేశానికి శక్తి
లక్షలకు పైగా స్టార్టప్‌లు, 100కు పైగా యూనికార్న్‌లు ఉద్యోగాలను, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి
మన సంకల్పం వికసిత భారత్
CBC 22201/13/0099/2324


# అర్హులందరికి సంక్షేమం



శుక్రవారం లబ్దిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

### 68,900 మంది లబ్దిదారులఖాతాల్లో రూ.97.76కోట్లు జమ

### ప్రతిపేద కుటుంబం చిరునవ్వులతో ఉండాలన్నదే లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్క లబ్దిదారుడు తనకు సంక్షేమం అందలేదన్న మాట రాకూడదని ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ప్రతి పేద కుటుంబం చిరునవ్వులతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి పేద కుటుంబానికి కచ్చితంగా ప్రతి కుటుంబానికి సొంతిల్లు,జీవించడానికి ఎటువంటి ఇబ్బంది లేని పరిస్థితి కల్పించాలన్నదే తమ దృక్పథం అన్నారు.అదికారమంటే ఆజమాయిషీ కాదు, ప్రజలు పట్ల మమ కారం చూపడం అన్నారు.గతంలో ఉన్నవి కాక కొత్తగా పెన్షన్, బియ్యం కార్డులు,ఆరోగ్యకార్డులు అందజేస్తున్నామన్నారు. ఆ దిశ లోనూ సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు.అయినప్పటికి పథకాల అమలుపై విమర్శలు వస్తే సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేసారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో ఆరోపణలను పాజిటీవ్‌గా తీసుకుంటేనే మరింత సమర్ధవంతంగా వాటిని అమలు చేయగలమన్నారు.మనపై వచ్చే ఆరోపణల ఏమాత్రం నిజమున్నా సరి చేసుకునే దిశలో మనం అడుగులు వేయాలన్నారు.వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారికి సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి శుక్రవారం కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారులకు డబ్బు జమ చేసారు.జూలై 2023 నుంచి డిసెంబరు 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి కారణాంతరాల వలన లబ్ది అందని 68,900 మంది ప్రయోజనదారులకు రూ.97.76కోట్లును సీఎం జగన్ నేరుగా లబ్దిదారుల ఖాతా డిబిటి విధానంలో జమచేసారు.ఆ లబ్దిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు. జగనన్న చేదోడు ద్వారా ఇప్పుడు 15వేలమందికి,ఈబీసీ నేస్తం ద్వారా 4,180మందికి వైఎస్సార్ వాహనమిత్రద్వారా 3.030 మందికి మంచిచేస్తున్నాం, మత్స్యకార భరోసా ద్వారా 2వేల మందికి, జగనన్న విద్యాదీవేన, వసతి దీవెన, అమ్మఒడికింద 40,616 మంది లబ్దినేడు లభిస్తోంది.వైఎస్సాఆర్ కాపు నేస్తం ద్వారా 1,884, కల్యాణమస్తు,షాదీతోపా ద్వారా1.912 నేతన్న నేస్తం ద్వారా352 మందికి ప్రయోజనం కలుగుతుంది.వీటితో సహా పలు పథకాలు ద్వారా లబ్దిని జమకూర్చారు.ఈ కార్యక్రమానికి ముందు వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా ఆయా జిల్లా కలెక్టర్లు, ఇన్‌చార్జీ మంత్రులు,లబ్దిదారులతో సీఎం జగన్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నాని చెప్పారు.అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకం అందక నష్టపో కూడదన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.వారి కృషి వల్లే గొప్ప వ్యవస్థ తీసుకురాగలిగామని చెప్పారు.కలెక్టర్లు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఏ మంచి పని చేసినా వక్రీకరిస్తున్నామన్నారు. ప్రతిదీ పాజిటీవ్ తీసుకుందామన్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే మనల్ని మనం సరిచేసుకుందామన్నారు. అందులో వాస్తవం లేక పోతే ప్రెస్‌మీట్ పెట్టి గట్టిగాతిట్టండన్నారు. అలా చేస్తే వాళ్ళతప్పు మనం ఎత్తి చూపినట్లు అవుతుందన్నారు.మన ≫2



శుక్రవారం జెఎన్‌టియు స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

## ఇస్రో సౌజన్యంతో వర్సిటీల్లో కొత్త కోర్సులు

### జెఎన్‌టియు స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి జెఎన్‌టియు యూనివర్సిటీలో 12వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పెస్ డా.శ్రీధర్ పనికర్ సోమనాథ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచం ఇప్పుడు భారతదేశం పైపు చూస్తుందని డిగ్రీ పొందడంలో మీకు తల్లి దండ్రులకు ఆచార్యవర్గం వారు మీరు ఎంత కృషి చేశారో మీరు ఎప్పుడు మరువకూడదని అన్నారు. మానవీయ కోణంలో మీరు ఆలోచన చేయాలని జీవితంలో అనేక ఫెల్యూర్ వస్తాయి ఫెల్యూర్ నుండి మనం విజయాల కోసం కృషిచేయాలి తప్పా అయ్యో ప్రయత్నంలో వెనుకపడ్డాం కదా అని మన ప్రయత్నం ఎప్పుడు ఆపకూడదన్నారు. ఇస్రో సంస్థ కూడా 2023లో దాదాపు విజయం వస్తుంది అన్న సమయంలో నాలుగు ఫెల్యూర్ వచ్చాయని అయినా కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ≫2


శుక్రవారం తెలుగుమహాసభలో అతిథులను సత్కరిస్తున్న నిర్వాహకులు

## వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

### తెలుగు మహాసభల్లో జస్టిస్ కృష్ణమోహన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5,ప్రభాతవార్త:** తెలుగుజాతికి పూర్వికులు చేసిన సేవలను గుర్తుంచుకుని వారి వారసులను సత్కరించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం రాజరాజ నరేంద్ర వేదికపై సాయంత్రం నిర్వహించిన పూర్ణకుంభ అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతికి ఎందరో మహనీయులు అంకిత భావంతో, సేవా భావంతో పనిచేసి, ఆనందంగా జీవించారని అదేవిధంగా మనందరం పనిచేసి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని ఉద్భోదించారు. ప్రాధమిక విద్యాభోధన మాతృభాషలోనే కొనసాగాలని మహోన్నత చరిత్రగల ≫2



## ఎంపి టిక్కెట్ రాదు

### పార్టీ అధ్యక్షుడి నిర్ణయాన్ని శిరసావహిస్తా: కేశినేని నాని

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం టిక్కెట్టు ప్రస్తుతం ఆ పార్టీ ఎంపీ కేశినేని శ్రీనివాస (నాని)కి దక్కనట్టేనని తెలిపోయింది. స్వయంగా ఈ విషయాన్ని నాని ఆయా సామాజిక మాధ్యమాల్లో తన ఖాతాల ద్వారా వెల్లడించారు.రానున్న ఎని న్నికల్లో విజయవాడ ఎంపీ టిక్కెట్టును వేరే వ్యక్తికి ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుందని,పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేసారు.పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నిర్ణయాన్ని తాను శిరసావహిస్తానని,ఈ విషయంలో గతంలో తాను తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని తెలిపారు. ఫెస్‌బుక్‌లో పెట్టిన పోస్టింగ్‌లో 'అందరకి నమస్కారం ≫2

## ఆర్5 జోన్ కేసు విచారణ ఏప్రిల్‌కు వాయిదా: సుప్రీం

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఆర్5 జోన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. వెంటనే జోక్యం చేసుకుని విచారణ జరపాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనానికి రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి విజ్ఞప్తి చేసినప్పటికీ కేసును సవివరంగా వింటామని ధర్మాసనం తెలిపింది.విచారణ ఏప్రిల్‌కు ధర్మాసనం వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సెంటు భూమి ఇచ్చి నివాస గృహాలు నిర్మించేందుకు చేసిన ప్రయత్నా ≫2

## భారతి సిమెంటుపై తీర్పును హైకోర్టు పునఃపరిశీలించాలి: సుప్రీం

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీ సిమెంటు విషయంలో హైదరాబాద్ హైకోర్టు గతంలో విధించిన తీర్పును పునఃపరిశీలించాలని భారత అత్యున్నత న్యాయం(సుప్రీంకోర్టు)సూచించింది. ఈవ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై విచారణ ముగించినట్లు వెల్లడించింది. భారతీసిమెంట్స్ ఎఫ్‌డీలపై గతంలో ≫2

### జగన్ హయాంలోనే అన్ని వర్గాల

## అభివృద్ధి

### సామాజిక సాధికార యాత్రలో మంత్రులు విశ్వరూప్, చెల్లుబోయిన వేణు


శుక్రవారం సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన వేణు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5 ప్రభాతవార్త:** వైఎస్సార్‌సిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర 40వ రోజుకు చేరుకుంది. ఈ బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా సాగింది. మల్కిపురంలో జరిగిన బస్సు యాత్రలో భాగంగా మల్కిపురంలోని కేఎస్ఎన్ రాజు నివాసంలో వైఎస్సార్‌సిపి నేతల మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం రెండు గంటలకు శివకోడు లాకుల నుండి బస్సు యాత్ర ప్రారంభమైంది. అనంతరం మూడు గంటలకు మల్కిపురం ప్రధాన సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, పినిపే విశ్వరూప్, ఎంపిలు అనురాధ, మోపిదేవి తదితరులు హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

**అం బేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ : మంత్రి పినిపే విశ్వరూప్:** సభలో మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి సీఎం జగన్ హయాంలోనే జరిగిందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని సీఎం నెరవేర్చారన్నారు. సామాజిక సాధికారతను సీఎం జగన్ చేతల్లో అమలు చేసి చూపించారన్నారు.రాష్ట్రంలో సామాజిక విప్లవం నడుస్తోందని మంత్రి అన్నారు. 2024లో జగన్ రెండో సారి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో నడుస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. అభివృద్ధి చదువు ద్వారానే సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టిన నాయకుడన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల మైనార్టీల ఆత్మ గౌరవాన్ని గుర్తించిన వ్యక్తి జగన్ అని మంత్రి కొనియాడారు.

**చంద్రబాబు బీసీలను బానిసలుగా చూసేవాడు : మంత్రి చెల్లుబోయిన:** మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మాట్లాడారు. రాజోలు నియోజకవర్గం నాకు పుట్టిల్లు అని తెలిపారు. ఇక్కడ నేతలు కృష్ణంరాజు, జక్కంపూడిల సహకారంతో ఎదిగానన్నారు. వైఎస్సార్, సీఎం జగన్ నాకు రాజకీయంగా గుర్తింపు నిచ్చారన్నారు. చంద్రబాబు బీసీలను బానిసలుగా చూసేవాడన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల ఆత్మగౌరవం గుర్తించిన వ్యక్తి సీఎం జగన్ మాత్రమే నన్నారు.అబద్ధం 14ఏళ్ల పాటు పాలించిందన్నారు. జగన్ అనే నిజంవెలుగులోకి వచ్చి ప్రజలసమస్యలుతీర్చిందనిమంత్రి వేణు పేర్కొన్నారు.

**వారు తలెత్తుకుని జీవించగలుగుతున్నారు : ఎంపి మోపిదేవి:** రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ మాట్లాడారు. పేదల సమస్యల గురించి మాట్లాడే నాయకులను మాత్రమే గతంలో చూశామన్నారు. సమైస్యలను పరిష్కరించి, చేతల్లో అభివృద్ధిని చూపిన నాయకుడు సీఎం జగన్ మాత్రమేనన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను అక్షరాల అమలు చేసిన నాయకుడు సీఎం జగన్ అన్నారు. చిన్నవర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన అనేక మందికి సీఎం జగన్ మార్కెట్ చైర్మన్లుగా, ≫2

## సలహాలు సూచనలకు బాక్సులు ఏర్పాటుచేయండి



### లడ్డూప్రసాదం నాణ్యత పెంచండి

### గది అడ్వాన్స్ బుకింగ్ సమయం దాటితే ఇచ్చేలా చూడండి

### 'డయల్ యువర్ ఇఒ'లో భక్తులు

**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు దర్శనం,వసతి,కంపార్టుమెంట్లలో సదుపాయాలు గురించి ఫిర్యాదు చేయడానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయాలని హోసూర్‌కు చెందిన ప్రేమ్‌కుమార్ సూచించారు. భక్తులకు కలిగే అసౌకర్యంపై పరిష్కారానికి సూచనలు,సలహాలతో బాటు ఫిర్యాదు చేసేందుకు వీలవుతుందన్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో గంటల తరబడి వేచిఉండే భక్తులను కలసి సమస్యలు తెలుసుకునేందుకు వీలుగా సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుచేయాలని సూచించారు. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తిరుమలకు వచ్చిన భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పిస్తున్నామని, కొన్ని ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడం సాధ్యంకాదని, కంపార్టుమెంట్లలో సూచనలు సలహాలకు బాక్సులు ఏర్పాటుచేస్తామన్నారు. ముగ్గురు అధికారులను క్యూలైన్ల వద్దకు పంపి భక్తుల సమస్యలు తెలుసుకుంటామన్నారు. బెంగళూరు నుండి ప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 20వతేదీ తిరుమలకు వచ్చేందుకు అడ్వాన్స్ బుకింగ్‌లో గది బుక్‌చేసుకున్నామని, 7.30గంటలకు ఆలస్యంగా వస్తే గది కోటా అయిపోయిందన్నారు. కరెంట్ బుకింగ్‌లోనూ గది ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సమాధానంగా ఇకపై భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామని ఇఒ తెలిపారు. ఆదోని నుండి గిరన్న మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శనంకోసం జారీచేసిన సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు దర్శన విధానం బావుందని, ≫2

## మన భవిష్యత్తు మన చేతుల్లోనే!

### కనిగిరి బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఈ రాక్షస ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని ప్రకాశం జిల్లా పౌరుషాల గడ్డ అని మన బాధ్యత మన చేతుల్లో ఉందని, సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో మీటింగ్‌కు వచ్చిన లక్షా 50 వేల మంది ప్రజానీకంతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హితవు పలికారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలోని సీఎస్ పురం రోడ్డు సమీపంలో రా కదిలిరా సమావేశంను మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎన్నికల శంఖారావం కనిగిరి నుండే మొదలు పెట్టాలి అనే నినాదంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రా కదిరా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అశేష జనవాహినితో మాట్లాడుతూ మొదటి ముఖ్యమంత్రి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు బ్రిటీష్ వారితో పోరాడి కాల్చుమనిగుండె చూపించిన గడ్డ ప్రకాశం జిల్లా అని అన్నారు. 2002లో ఒంగోలుగిత్తకు వీరగా నామకరం చేసిన గడ్డ ప్రకాశం జిల్లా అన్నారు. గతంలో ఎడ్ల బండితో రవాణా జరిగేదన్నారు. ఎద్దులతోనే దుక్కి దున్ని వ్యవసాయం చేశారని, ఎడ్ల బండితోటి ప్రజలు భక్తి పూర్వకంగా పొంగళ్లు పెట్టడం జరిగిందన్నారు. సైకోగా ఉన్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి భయపడతారో, ఒంగోలు గిత్తలాగా పౌరుషంగా ముందుకు నడుస్తారో మీరే నిర్ణయించాలని అక్కడికి వచ్చిన ప్రజానీకాన్ని కోరుతున్నారు. కనిగిరి ప్రజలు చాలా పేదరికంతో జీవనం సాగించారని, కష్టపడి ఇక్కడి నుంచి ఇతర దేశాలకు వెళ్లి కోట్లు గడించడం జరిగిందన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తాను తీసుకుని రావడం జరుగుతుందన్నారు. అప్పట్లో జనార్ధన్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు అంతా ప్రభుత్వ దనాన్ని నష్టపరిచారని, అప్పటి గెలాక్సీని తాను కాపాడానని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎంత వరకు న్యాయం జరిగిందో మీరే తెలియజేయాలన్నారు. ప్రజల యొక్క జీవన ప్రమాణం మెరుగుపడాలంటే తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడితే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నాంది పలకవచ్చన్నారు. అప్పట్లో దివంగత నేత నందమూరి తారకరామారావు పేద ప్రజలను ఉద్దేశించి కిలో రెండు రూపాయలు ప్రకారం బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. పేద మహిళలకు పక్కా ఇళ్లు, సంక్షేమ పథకాల తోటి భారతదేశాన్ని అభివృద్ధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుత సైకో జగన్‌రెడ్డి పాలనలో బటన్ నొక్కే పద్ధతి ద్వారా పది రూపాయలు ఇచ్చి ప్రజల ద్వారా వంద రూపాయలు దోచుకోవడం పరిపాటి అయిందన్నారు. హైదరాబాద్ భాగ్యనగరం ఇంత అభివృద్ధి ≫2



లబ్ధిదారులఖాతాలకు శుక్రవారం కంప్యూటర్ బటన్ నొక్కి డబ్బు జమ చేస్తున్న సీఎం జగన్

# అర్హులందరికి సంక్షేమం

≫ తప్పు ఉంటే సరిదిద్దుకుందామన్నారు.అందులో తప్పుకుడా లేదన్నారు.అలా చేయకపోతే ప్రజల్లోకి రాంగ్ మెసేజ్ పోతుందన్నారు.మనం ప్రజా సేవకులం,పాలన అంటే సేవ అనే విషయాన్ని ప్రతి కలెక్టరు గుర్తు పెట్టుకోవాలన్నారు.అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారికి అవకాశం ఇస్తున్నామన్నారు.పలు సంక్షేమ పథకాల లబ్దిదారులకు నిధులను జమ చేస్తున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నా న్నారు.ఈ మాదిరిగా సంక్షేమ పథకాలు ఇవ్వడం దేశ చరిత్రలోనే లేదని సీఎం జగన్ అన్నారు. సంక్షేమ పథకాలను క్యాలెండరును అనుసరించి అమలు చేస్తున్నా మన్నారు.ఈ క్రమంలో అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు.అలా దరఖాస్తు చేసుకున్న వారికి తిరిగి అర్హతను పరిశీలించి ఏటా రెండు సార్లు లబ్దిని చేకూర్చుతున్నామని తెలిపారు.ప్రతి ఏటా జూలై,డిసెంబరుల్లో ఆయా పథకాలకు సంబంధించి నిధులను వారి ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు.కొత్తగా వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కొత్తగా 2,99,085 మంది లబ్దిదారులను ఎంపిక చేసామన్నారు.పథకాలు మంజూరు చేస్తూన్న తీరు పేదల పట్ల ప్రభుత్వ తపన, తాపత్రయానికి నిదర్శనమన్నారు.వివిధ కారణాల వల్ల పథకాలు అందుకోలేకపోయిన వారికి అవకాశం కల్పించామని పలు పర్యాయాలు ఈ కార్యక్రమంలో సీఎం జగన్ స్పష్టం చేసారు. ముందుగానే నిర్ణయించిన నెలల్లో అర్హులకు ఒక పర్యాయం లబ్ది కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వానికి,తమ ప్రభుత్వానికి పాలనలో తేడాను ప్రజలు గమనించాలన్నారు.ఇవన్నీ తాము నవరత్నాల పాలన ఇస్తామన్న మాటకు కట్టుబడి చేస్తున్నామన్నారు..టీడీపీ హయంలో ఎన్నికలకు రెండు నెలల ముందు పెన్షన్‌దారులకు రూ.1000 పెంచారన్నారు.వారు ఎన్నిక లకు ఆరు నెలల ముందు వరకు టీడీపీ హయంలో 39లక్షల మందికి రూ.400కోట్లు ఇచ్చేవారన్నారు. దేశ చరిత్రలోనే అత్యధికంగా 66.34 లక్షల మందికి తమ ప్రభుత్వం పెన్షన్లు ఇస్తోందన్నారు. వీటితో పాటుగా కొత్త_గా అదనంగా 1,17,161 మందికి పెన్షన్ కార్డులను పంపిణీ చేస్తున్నా రని తెలిపారు. ఎప్పుడులేని విధంగా మనం వాలంటీర్- సచివాలయ వ్యవస్థను గ్రామ స్థాయి నుంచి తీసుకుని వచ్చా మన్నారు. నేటి నుంచి 8వ తేది వరకు పెన్షన్ల పెంపు కార్యక్రమ అమలు అవుతుందన్నారు.మన ప్రభుత్వం రాకముందు ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు రూ.1000మాత్రమే పెన్షన్ ఇచ్చే వారన్నారు.మనం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2250లు చేసామన్నారు.రూ.3వేలకు పెంపు కుంటూ వచ్చామన్నారు.గతంలో నెలకు రూ.400కోట్లు మాత్రమే గత ప్రభుత్వంలో సగటున పెన్షన్లకోసం ఖర్చు చేసేవారన్నారు.ఇప్పుడు మనం రూ.1950కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.ఇక ప్రతి సంవత్సరం జూన్,డిసెంబర్లల్లో అంటే ఏడాదికి రెండు ధపాలు సంక్షేమ పథకాలు అందుకోలేని లబ్ధిదారులు ఎవ్వరైనా ఉంటే వారికి మంచి జరుగుతుందన్నారు.డిసెంబరు నుంచి ఏ పథకం అమల్లోకి సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి లబ్ధిపొందనివారికి జూన్‌లో,జూన్ నుంచి నవంబరు వరకు అర్హత ఉండి లబ్దిపొందని వారి డిసెంబరు ప్రయోజనాన్ని అందిస్తున్నామన్నారు. గతంలో 39లక్షల మందికి పెన్షన్ ఇస్తే ఇప్పుడు 64లక్షలు వరకు పెరిగిందంటే,60శాతం మంది ఎక్కువగా పెన్షన్ అందిస్తున్నామన్నారు గతం ప్రభుత్వం హయంలో పెన్షనులకు రూ.400 కోట్లు ఖర్చు చేస్తే మన ప్రభుత్వం ఇప్పుడు రూ.1700 కోట్లుపైగా నెలకు ఖర్చు చేస్తుందన్నారు. గడిచిన 50 నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా లంచాలకు,వివక్షకు తావులేకుండా నేరు డీబీటీ రూపంలో నేరుగా రూ.2.33లక్షల కోట్లను పేదఖాతాల్లో జమచేసామన్నారు. మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మన భవిష్యత్తు మన చేతుల్లోనే!

≫ దశలో ఉండటే 25 సంవత్సరాలకు ముందు తాను ఐటీని ప్రమోట్ చేయడం జరిగిందన్నారు. ఆ యొక్క సంకల్పంతోనే భాగ్య నగరం ప్రజలు సుఖసంతోషాలతో ఉండి బెంగుళూరు, అమెరికా ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాల ద్వారా ఉపాధి పొందుతున్నారని అన్నారు. అదే తెలుగు జాతి గొప్పదనం అన్నారు. ఈ సైకో ప్రభుత్వంలో ఉద్యోగాలు లేవు, సంపద లేదు, పెట్టుబడులు, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ అనేది లేదన్నారు. పనికిమాలిన ముఖ్యమంత్రికి సర్వేల సర్వేలతో ఓడిపోతానని పిరికితనం మొదలైందన్నారు. ఎమ్మెల్యేలను ట్రాన్స్‌ఫర్ చేయడం, మంత్రులను ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగు తుందన్నారు. మదుసూదన్‌యాదవ్ పరిస్థితి మనిషానదియాదవ్ అన్నారు. అంతా దోపిడి మయం అన్నారు. తన ఇంటిలోని చెత్తను వేరే ఇంటిలో వదేయడం జరుగుతుందన్నారు. యర్రగొండపాలెంలో మంత్రికి ట్రాన్స్‌ఫర్ వచ్చిందని, కొండపి వేస్తారో యర్రగొండపాలెం చెత్తను కొండపికి మార్చడం జరిగిందన్నారు. మార్కాపురం నయామ్ బ్యాచ్ అని, ఆయన తమ్ముడు వోటా నయామ్‌ను గిద్దలూరుకు పోటీ చేయమంటే పారిపోయారని అన్నారు. దర్శిలో ఉన్న ఆయనకు అసలు సీటే లేదు. ఒంగోలు ఆయన పరిస్థితి అడ్రస్ గల్లంతైందన్నారు. చెత్తరాజకీయాల్లో సైకో నాయకుడు తప్పు చేస్తే ఎమ్మెల్యేలు బలిపశువులు అయ్యారని అన్నారు. తన జీవితంలో ఎప్పుడు బాధపడలేదని, తన భార్యను అసెంబ్లీలో తిట్టారని, అప్పటి నుండి శపదం చేసి ముఖ్యమంత్రిగా అసెంబ్లీలోకి రావడం జరుగుతుందని చంద్రబాబు అన్నారు. రైతు బిడ్డగా పుట్టి తాను ఐటీని ప్రమోట్ చేయడం జరిగిందన్నారు. బాధలు ఎప్పుడు ఉండవని, పది కోట్ల మంది ప్రజలను ఆంధ్రరాష్ట్రంలో ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. మహాశక్తికి శ్రీకారం చుట్టామని, వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో నెలకు రూ.1500లు ఆడ బిడ్డలకు ఇస్తానన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.15వేలు ఇస్తానన్నారు. ముగ్గురు పిల్లలకు రూ.45వేలు ఇస్తానని వారి ప్రమాణాలకి ఆదర్శవంతులు అవ్వాలన్నారు. తాను ముందు చూపుతో పనిచేస్తా నన్నారు. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తానని, టీడీపీ రాగానే ధరలకు కళ్ళెం వడిపోతాయన్నారు. ఆడ పడుచులకు ఉచిత బస్సు ద్వారా సంరక్షణ పథకం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టీడీపీ డెండా పట్టుకున్న పురుషులకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు. రూ.20లక్షలు ఉద్యోగాలు ఇస్తానని, కనిగిరి వాళ్లకు ఇంటిలోనే పనిచేసి నెల జీతం ఇచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. గుండ్లకమ్మ, కొరిశపాడు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని, గుంటూరు నుండి పర్చూరుకు గోదావరి నీళ్లు అందిస్తామన్నారు. ఒంగోలును జిల్లాగా ఉంచాలని, మార్కాపురం జిల్లాగా అభివృద్ది చేస్తామన్నారు. 2024 నుండి తెలుగుజాతి స్వర్ణయుగం కావాలన్నారు. వివేకాను దొడ్డిని అన్యాయంగా చంపారని, గుండెపోటుతో, రక్తపోటుతో మరణించారని అబద్ధపు మాటలు సైకో చెప్పారని అన్నారు. కోడికత్తి డ్రామాతో కొన్ని కోట్లు సంపాదించారని, సొంత చెల్లెలు కోర్టుకు ఎక్కితే ఆమెపై కేసులు పెట్టారని అన్నారు. షర్మిల వేరే పార్టీలో చేరితో జీర్ణించుకోలేకపోయారని అన్నారు. ఎన్నికలకు ముందు అన్ని హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. తన ప్రభుత్వం ద్వారా సూపర్‌సిక్స్‌తో పేదరికాన్ని నిర్మూలిస్తామన్నారు. ఐడియాల ద్వారా నేను అభిప్రాయం తీసుకుం టానని, ప్రతివారు నాకుడైరెక్టుగా ఫోన్‌చేయవచ్చుని, అందరికి సామాజిక న్యాయం జరగాలని తెలిపారు.

## జగన్ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

≫ దేవాలయాలు చైర్మన్లుగా పదవులిచ్చి సమాజంలో గౌరవం కల్పించారన్నారు. టిడిపి బీసీ నేతలను సృష్టించే ఫ్యాక్టరీ అయితే, సీబీఎన్ ఎందుకు బీసీ నేతను రాజ్యసభను పంపలేకపోయింది అని ప్రశ్నించారు. కానీ జగన్ మాత్రం బీసీలకు ప్రాతినిధ్య కల్పించారన్నారు. ఈవర్గాలకు నిజమైన సాధికారత చేకూరిందన్నారు.ఎవరి దగ్గర చేయి చాచ కుండా బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలు వాళ్ల కాళ్లపై వాళ్ల జీవించగలిగే పరిస్థితిని జగన్ కల్పించా రన్నారు. దేశంలోని అత్యున్నతమైన రాజ్యసభ పదవులు నలుగురు బీసీలకు జగన్ కట్టబెట్టారన్నారు. 14ఏళ్ల పాటు సిఎంగా ఉన్న చంద్రబాబు బీసీలకు చిన్నపాటి రాజకీయ హోదా కూడా ఇవ్వలేక పోయాడని ఎద్దేవా చేశారు. 2024లో కూడా సీఎం జగన్ రావాలని మోపిదేవి పేర్కొన్నారు.

## వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

≫ తెలుగు వారందరికీ మనం ప్రతినిధులమన్న సంగతి మర్చిపోకుండా ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని మాజీ ఉప సభాపతి మండలి బుద్ద ప్రసాద్ అన్నారు. గజల్ శ్రీనివాస్, డాక్టర్ చైతన్యరాజు అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించడం ద్వారా నూతనోత్తేజం కల్గించారని ప్రశంసించారు. ఏది ఏమైనా ప్రాథమిక విద్యాభోదన తెలుగులోనే సాగి తీరాలని ఆయన స్పష్టం చేశారు. అలాగని తాము ఇంగ్లీషుకి వ్యతిరేకం కాదన్నారు. సినీ రచయిత తనికెళ్ళ భరణి మాట్లాడుతూ ఇంతమంది గొప్ప తెలుగువారి వారసులను ఒకే వేదిక మీదకు రప్పించి పురస్కారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్ తలపెట్టిన ఈ సభల నిర్వహణకు సహకరించడం చైతన్య రాజుచిరకాలంగుర్తుంటారని భరణి పేర్కొన్నారు. ఘనంగా పూర్ణకుంభ పురస్కారాలు ప్రధానం అనంతరం తెలుగుజాతికి సేవలందించిన వివిధ రంగాల ప్రముఖుల వారసులు అలాగే వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులకు పూర్ణకుంభ పురస్కారాలతో జస్టిస్ కృష్ణమోహన్, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య కొలకలూరి ఇనాక్, ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ చైతన్యరాజు, డాక్టర్ గజల్ శ్రీనివాస్ అందజేశారు. తరిగొండ వెంగమాంబ, కవి మొల్ల, తిక్కన సోమయాజి, డొక్కా సీతమ్మ, పరవస్తు చిన్నయ సూరి, గుర్రం జాషువా, మధునాపంతుల్ల సత్యనారాయణ శాస్త్రి, పెద్దింటి దీక్షిత్ దాసు, ఘంటసాల వెంకటేశ్వర రావు, మండలి వెంకట కృష్ణారావు, సాలూరి రాజేశ్వరరావు, పిబి శ్రీనివాస్, జంధ్యాల, జమునా రాయలు, బాపు, తదితరుల వారసులు పురస్కారాలు స్వీకరించారు. అలాగే విశ్వనాధ గోపాలకృష్ణ, దాట్ల బుచ్చి వెంకటపతిరాజు, జిత్ మోహన్‌మిత్రా, ఎర్రా ప్రగడ రామకృష్ణ, కూచిబొట్ల ఆనంద్, రసరాజు, బాదం బాలకృష్ణ, వంశీ రామరాజు, చెరుకువాడ రంగసాయి, తనికెళ్ళ భరణి, గౌతమీ గ్రంధా లయం, నన్నయ భట్టారక పీఠం, చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ ప్రతినిధులు పురస్కారాలు అందుకున్నారు. రాజానగరం ఎమ్మెల్యే జక్కం పూడి రాజా, కె శశివర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, తెలుగు మహాసభల సమన్వయకర్త సునంద రమేష్, సలహా మండలి సభ్యులు టీవీఎస్ సాయిబాబా3, ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సలహాదారులు కె.రామ్‌ప్రసాద్, శతవధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం కనిగిరిలో జరిగిన చంద్రబాబు సభకు హాజరైన ప్రజానీకం

## సలహాలు సూచనలకు బాక్సులు ఏర్పాటుచేయండి

≫ సప్తగిరి వసతి గృహాలలో గీజర్లు పనిచేయడం లేదని, క్యాలైన్లలో ఎక్కువసమయం వేచిఉండాల్సి వచ్చిందన్నారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ సప్తగిరి వసతి గృహాలను ఆధునీకరిస్తామని, భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుమలేశుని లడ్డూప్రసాదాల్లో చక్కెర ఎక్కువగా ఉందని, నాణ్యతలేదని, రుచి తగ్గిందని పిఠాపురం నుండి వెంకట్, బెంగళూరునుండి మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సమాధానంగా లడ్డూనాణ్యత గురించి పోటు సిబ్బందికి సూచనలు ఇస్తున్నామన్నారు. నాణ్యమైన నెయ్యిని వినియోగిస్తున్నామని, రోజుకు నాలుగు లక్షల లడ్డూలు తయారుచేస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం 9గంటల నుండి 10గంటల వరకు జరిగింది. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, రాజేంద్ర, లోకనాథం, ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సివిఎస్ఒ నందకిశోర్, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమతో కలసి భక్తులు అడిగిన ప్రశ్నలకు, ఫిర్యాదులపై ఇఒ ధర్మారెడ్డి సమాధానమిచ్చారు. బెంగుళూరునుండి రంగనాధన్, మెదక్ నుండి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్ బుక్‌చేసుకుని భక్తులు రాలేకపోతే వాయిదావేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ వాయిదా వేసుకునే అవకాశం లేదని, ఆ సమయానికి రాలేకపోతే టిక్కెట్లు రద్దవుతాయన్నారు. భక్తులు తిరుపతిలో ఎస్ఎస్‌డి టోకెన్లు, సర్వదర్శనం ద్వారా వెంకన్నను దర్శించుకోవచ్చున్నారు. గుంటూరు నుండి పురుషోత్తం మాట్లాడుతూ తిరుమలకొండపై టీ దుకాణాల్లో మట్టిగ్లాసులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందుకు సమాధానంగా తిరుమలలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించామని, ప్లాస్టిక్ కప్పుల స్థానంలో పేపర్‌కప్పులను వినియోగిస్తున్నామన్నారు. టీస్టాళ్ళ యజమానులతో చర్చించి మట్టి కప్పులు వినియోగించేలా అవగాహన కల్పిస్తామని ఇఒ తెలిపారు. హైదరాబాద్‌నుండి జగన్ మాట్లాడుతూ అంజనాద్రి కాటేజీలో గీజర్ పనిచేయడం లేదని, అన్నదానంలో పరిశుభ్రత సరిగా లేదని,వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నపై స్పందించిన ఇఒ ధర్మారెడ్డి గీజర్ల సమస్యను పరిష్కరిస్తామని, తిరుమలలో పరిశుభ్రతను పెంచేలా సిబ్బందికి సూచనలు ఇస్తామన్నారు. వైకుంఠద్వార దర్శనం రోజుల్లో వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేయలేదని తెలిపారు.

## ఎంపీ టిక్కెట్ రాదు: కేశినేని

≫ గురువారం సాయంత్రం చంద్రబాబు ఆదేశాల మేరకు మాజీ మంత్రి ఆలపాటి రాజా,ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ తనను కలిసారని వివరించారు.ఈ నెల తిరువూరులో జరిగే సభకు వేరే వారిని ఇన్‌చార్జీగా నియమించినందున ఆ విషయంలో నన్ను కలుగజేసేకోవద్దని చంద్రబాబు చెప్పినట్టు వారు తెలియజేసారు.రానున్న ఎన్నికల్లో విజయవాడ లోక్‌సభ అభ్యర్ధిగా నా స్ధానంలో వేరేవారికి అవకాశం ఇవ్వాలనుకుంటున్నారని తెలిపారన్నారు.పార్టీ వ్యవహారాల్లో ఎక్కువగా జోక్యం చేసుకోవద్దని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు.అధినేత ఆజ్ఞలను తుచా తప్పకుండా అనుసరిస్తానని, తాను వారికి హామీ ఇచ్చానను" అని నాని వివరించారు.

## ఏప్రిల్‌కు వాయిదా: సుప్రీం

≫ లు అడ్డుకున్నారని సింఘ్వి వాదించారు. రాజధానికి సంబంధించిన ప్రధాన పిటిషన్ ఇదే ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉందని రైతుల తరపు సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందిస్తూ. ఏం జరుగుతుందో తమకు అన్ని తెలుసని జస్టిస్ సంజీవ్‌ఖన్నా అన్నారు. సింఘ్వి విజ్ఞప్తిని ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. కేసు విచారణ ఏప్రిల్‌లోనాన్ మిస్లేనియస్ డేరోజు తుది విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది.

## భారతి సిమెంటుపై తీర్పును హైకోర్టు పునఃపరిశీలించాలి

≫ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలను మరో సారి క్షుణంగా పరిశీలించాలి నిర్ణయం తీసుకోవాలని కోరింది.భారతీ సిమెంట్స్‌కు చెందిన రూ.150కోట్లు ఎఫ్‌డీ మొత్తాన్ని విడుదల చేయాలని ఈడీని ఆదేశిస్తూ గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.భారతీ సిమెంట్స్ ఎఫ్‌డీల స్ధానంలో బ్యాంకు గ్యారంటీలు తీసుకుని ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది.హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ చేస్తున్న వాదనలను పరిగణనలోకి తీసుకుంటామన్నది,గతంలో ఇచ్చిన హైకోర్టు తీర్పును పునఃపరిశీలించాలని హైకోర్టుకు సుప్రీం కోర్టు సూచించింది. కేవలం సూచన చేస్తున్నామని వెల్లడించింది.ఈ కేసులో భారతీ సిమెంట్లు తరుపున ముకుల్ రోహత్గీ కోర్టుదృష్టికి పలు అంశాలు తీసుకుని వచ్చారు. అవన్ని హైదరాబాద్ హైకోర్టులోనే తెల్చుకోవాలని,తదనుగుణంగా హైకోర్టును ఆదేశించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది.

## ఇస్రో సౌజన్యంతో వర్సిటీల్లో కొత్త కోర్సులు

≫ దేశప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం వారు మాపైన ఎంతో నమ్మకం ఉంచారు. మేము కూడా ఎక్కడ పొరపాటు జరిగిందో మళ్ళీ మళ్ళీ ఆలోచన చేసి పలు తప్పులను సరిచేసుకొని చంద్రయాన్‌ను మీ అందరి సపోర్ట్‌తో విజయం సాధించిన సందర్భంగా ప్రజలు ఎప్పుడు మరువరని చెప్పారు. నేను మీకు ఇచ్చే ఒకే సలహా ఎప్పుడూ కూడా ఇక చాలు అన్న ఆలోచన మీరు మనసులోకి రానివ్వకండి ఇంకా ఇంకా ఎంతో నేర్చుకోవలసి ఉన్నది అన్న ఆలోచనతో ముందుకు పోవాలి తప్పా ఎప్పుడు కూడా ఓ డిగ్రీ వచ్చింది కదా అని ఎలాంటి ప్రయత్నం చేయకుండా ప్రయోగాలు చేయకుండా ఉండకూడదని హితవు పలికారు. మనం చదువుకున్న చదువు సమాజానికి, ముందు తరాలకు ఉపయోగపడేలా మనం ప్రయోగాలు చేయాలని అలాగే నిరంతరం ఆలోచన చేస్తూ ఉండాలని కొత్త కొత్త ఆలోచనలు రావాలన్నారు. యూనివర్సిటీలో కూడా కొత్త_ కొత్త కోర్సులు ముఖ్యంగా ఇస్రోతో చర్చలు చేసి మా సహాయంతో కొత్త విద్యా విధానంలో మార్పు కోసం యూనివర్సిటీలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరిగిందని కొత్త ఆవిష్కరణల కోసం వారు ముందుకు వస్తున్నారన్నారు. మన విజయం మన ఆలోచనతోనే ఉంటుంది విద్యార్థులు విద్యార్థి దశలో ఇతర వ్యాపకాలకు వారి మనసు మరోదారి పట్టకుండా చూసుకొని జీవితంలో మంచి విజయాల కోసం కృషి చేయాలన్నారు. తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానము చేసిన సందర్భంగా యూనివర్సిటీలో ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ పరీక్ష విభాగం డాక్టర్ కె.వెంకటేశ్వరరావు వేదిక మీద బంగారు పథకాలు పొందిన 54 మంది విద్యార్థులను వేదిక మీదకు పిలవగా డా. శ్రీధర పనికర్ సోమనాథన్ వారికి మెడలో గోల్డ్ మెడల్ వేసి ఘనంగా సత్కరించారు. యూనివర్సిటీ డైరెక్టర్ అకాడమిక్ ప్లానింగ్ విభాగం డాక్టర్ కె.లక్ష్మణరావు వేదిక మీద పీహెచ్‌డి పొందిన 142 విద్యార్థులకు డా.శ్రీధర పనికర్ సోమనాథన్ వైస్ ఛాన్సలర్ వారికి డిగ్రీ పట్టాలు ఇచ్చి సత్కరించారు. యూనివర్సిటీ 12 స్నాతకోత్సవంలో బీటెక్‌వారు 69573 మంది విద్యార్థులు కాగా, అన్ని డిపార్ట్‌మెంట్‌లో పీజీ విద్యార్థులు 2586మంది, అలాగే ఎంబీఏ వారు 6113 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. యంఫార్మ్‌సి వారు 188మంది, బీఫార్మ్‌సి వారు 5509 మంది, వారివారి డిగ్రీలు యూనివర్సిటీ ప్రధానం చేసింది. ఫార్మడి వారు 804మంది పట్టాలు అందుకోగా ఎమ్‌టెక్, పీటపీజి వారు56మంది వారి వారిడిగ్రీలు అందుకున్నారు. వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ కొత్త కోర్సులకు అధిక ప్రాధ్యనత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్ తాను రాలేకపోయినందుకు మన్నించండి అని చెప్తూ ఆడియో సందేశంలో యూనివర్సిటీ పనితీరుకు అభినం దనలు తెలియజేస్తూ ఆయా డిపార్ట్‌మెంట్‌లో డాక్టరేట్ పట్టాలు పొందిన వారిని బంగారు పథకాలు సాధించిన వారికి అభినందనలు తెలియజేశారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:05/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 245255
2nd Prize Rs.7000/- 50075
3rd Prize Rs.3500/-
03995 05408 05476 11645 53965
58550 65257 77661 90431 92626
4th Prize Rs.200/-
0977 1505 3068 3373 4973 6608 6918
9288 9914 9974
5th Prize Rs.100/-
1381 1721 2649 3237 3694 3971 4040
5858 6203 6708
6th Prize Rs.50/-
0037 2005 3095 4772 6612 7754 8841
0292 2063 3281 4907 6719 7801 8888
0517 2085 3287 4962 6734 7931 8936
0670 2099 3314 4965 6775 7954 9381
0735 2313 3325 5207 6817 8024 9443
1050 2371 3353 5284 6842 8031 9573
1125 2426 3586 5492 6871 8167 9632
1283 2622 3814 5646 6901 8270 9669
1299 2659 3843 5707 6967 8354 9827
1384 2703 4034 5772 7012 8393 9881
1426 2763 4164 5842 7034 8413
1591 2774 4181 6198 7149 8425
1633 2831 4299 6422 7215 8693
1908 2941 4545 6521 7557 8712
1931 3065 4558 6601 7672 8807

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 437572
2nd Prize Rs.7000/- 90384
3rd Prize Rs.3500/-
10235 15663 17257 19920 22526
26445 31668 38312 65576 69563
4th Prize Rs.200/-
0312 1772 3051 3452 4101 5619 8061
8210 8226 9206
5th Prize Rs.100/-
0367 0885 1529 3602 3608 5716 7514
8564 9419 9420
6th Prize Rs.50/-
0059 1875 3316 4603 5993 7870 8788
0125 1900 3328 4686 6000 7900 8790
0268 1959 3337 4704 6153 7926 8880
0511 2019 3489 4799 6210 8004 9021
0565 2223 3616 4822 6212 8085 9443
0569 2234 3619 4949 6229 8088 9461
0655 2312 3621 5101 6294 8122 9579
0850 2568 3638 5282 6421 8224 9671
1090 2581 3758 5414 6577 8403 9775
1213 2771 4037 5447 6685 8405 9993
1318 2809 4088 5501 6993 8478
1384 3005 4369 5607 7247 8561
1456 3132 4433 5708 7438 8592
1639 3150 4511 5850 7686 8701
1658 3155 4585 5963 7862 8724

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:05/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 295195
2nd Prize Rs.7000/- 16006
3rd Prize Rs.3500/-
01165 09566 27325 35374 42717
64128 69624 72922 89825 90981
4th Prize Rs.200/-
0088 3814 5036 5688 6278 6961 7491
8123 8340 8768
5th Prize Rs.100/-
1499 3596 3755 5009 5794 6156 6948
8762 9083 9234
6th Prize Rs.50/-
0059 2131 4323 5753 6447 7503 9123
0120 2143 4349 5796 6604 7731 9303
0177 2280 4428 5829 6632 7954 9313
0216 2391 4573 5832 6686 8116 9521
0499 2467 4712 5895 6708 8162 9611
0530 2669 4800 5952 6716 8189 9745
0618 2829 4891 6073 6743 8267 9858
0704 2950 4916 6113 6753 8332 9871
1231 3088 5207 6122 6792 8453 9933
1257 3188 5230 6166 6798 8553 9972
1296 3218 5399 6178 6828 8650
1556 3228 5411 6233 6906 8822
1687 3371 5413 6269 7035 8824
1804 3586 5652 6311 7113 8871
2022 4005 5665 6317 7288 9006

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 146384
2nd Prize Rs.7000/- 74176
3rd Prize Rs.3500/-
00049 02032 17231 41835 50876
51964 52178 63016 69585 79672
4th Prize Rs.200/-
0110 1862 3460 3741 4314 4913 7648
8151 9604 9983
5th Prize Rs.100/-
0655 2625 2917 2973 3800 3951 4091
4604 5110 8691
6th Prize Rs.50/-
0009 1903 3058 4787 6150 7580 8860
0014 1920 3086 4847 6151 7597 8864
0195 1958 3176 4952 6201 7634 8937
0314 2072 3191 4999 6334 7707 9082
0316 2080 3305 5178 6598 7786 9338
0468 2310 3619 5205 6614 7975 9417
0770 2387 3879 5242 6674 7993 9653
0842 2449 4099 5257 6679 8153 9671
0863 2464 4231 5276 6859 8289 9721
0896 2519 4243 5661 6946 8293 9740
1070 2585 4256 5679 6991 8325
1352 2673 4345 5885 6999 8390
1354 2753 4443 5921 7163 8505
1451 2892 4540 6020 7331 8666
1631 3052 4609 6126 7382 8846

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:05/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 315115
2nd Prize Rs.7000/- 17859
3rd Prize Rs.3500/-
04981 07629 09454 23981 34080
59523 61356 67666 71745 87248
4th Prize Rs.200/-
0007 0356 0473 1679 5981 6386 7140
8157 8650 9618
5th Prize Rs.100/-
2017 2831 4545 4838 5459 6936 7608
8068 8734 9126
6th Prize Rs.50/-
0118 1132 2738 4544 6220 7679 8843
0157 1214 2810 4620 6428 7686 8901
0470 1254 2824 4737 6469 8047 8954
0486 1321 2911 4808 6545 8108 8979
0487 1377 3032 4844 6625 8131 9000
0645 1595 3065 4868 6683 8304 9041
0651 1653 3212 5179 6769 8341 9043
0735 1730 3450 5189 6787 8392 9093
0737 1799 3542 5264 6810 8401 9678
0782 1802 3700 5698 6885 8427 9906
0795 1913 3813 5785 6997 8431
0810 1916 3859 5929 7027 8523
0853 2318 4150 6007 7209 8547
1088 2364 4247 6011 7218 8551
1128 2626 4495 6159 7295 8662

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 831506
2nd Prize Rs.7000/- 53101
3rd Prize Rs.3500/-
12256 13194 26923 31569 36267
48570 52845 73278 98964 99124
4th Prize Rs.200/-
0799 1170 2071 2904 4643 4750 5844
6492 9282 9397
5th Prize Rs.100/-
0529 1585 1649 1991 2646 2978 5863
6182 6602 9514
6th Prize Rs.50/-
0136 1867 3875 5280 6340 7885 9057
0227 2083 3895 5407 6396 8039 9186
0329 2109 4208 5442 6403 8132 9205
0376 2367 4220 5511 6469 8169 9263
0406 2493 4243 5579 6757 8193 9429
0560 2505 4294 5617 6777 8449 9521
0587 2686 4345 5701 6916 8491 9552
0676 2734 4367 5708 7033 8554 9684
0874 2965 4785 5724 7070 8641 9801
1073 3319 4832 5810 7099 8727 9890
1179 3406 5055 5823 7214 8849
1323 3455 5156 5942 7317 8865
1587 3503 5182 5977 7366 8909
1600 3615 5191 6031 7520 9020
1853 3711 5217 6175 7822 9022

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:05/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 924789
2nd Prize Rs.7000/- 07294
3rd Prize Rs.3500/-
10386 22388 42586 53655 69166
74727 84538 88389 92758 93182
4th Prize Rs.200/-
0380 0716 1285 2034 2957 3253 3631
3674 5304 9108
5th Prize Rs.100/-
0000 0400 1312 2440 3598 5499 6427
6455 7156 9938
6th Prize Rs.50/-
0047 1188 2679 4072 5753 7124 8377
0132 1214 2710 4107 5771 7153 8463
0375 1258 2796 4292 5792 7273 8510
0620 1402 3204 4524 5852 7355 8614
0638 1420 3220 4615 5883 7441 8658
0639 1680 3243 4792 5946 7601 8823
0705 1692 3403 4841 6005 7632 9074
0739 1696 3452 4943 6104 7664 9084
0753 1757 3594 4953 6233 7696 9315
0817 1939 3604 5022 6393 7734 9688
0837 1968 3617 5042 6642 7869
0861 2045 3793 5182 6824 8031
0928 2234 3860 5449 6936 8062
0962 2363 3985 5596 7098 8310
1148 2575 4046 5610 7117 8320

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 564684
2nd Prize Rs.7000/- 99701
3rd Prize Rs.3500/-
25250 35135 45056 46471 54578
58529 62700 77648 81613 81976
4th Prize Rs.200/-
1441 2581 2774 3413 4213 4928 5907
7109 7442 9075
5th Prize Rs.100/-
0799 1085 3692 4867 5559 6424 7684
8263 9791 9889
6th Prize Rs.50/-
0143 0960 2575 3706 5123 6928 8277
0262 1010 2598 3735 5338 6961 8609
0316 1322 2943 3770 5344 7212 8674
0318 1384 2947 3772 5351 7306 8681
0323 1630 2970 3805 5586 7368 9057
0393 1705 3016 3841 5872 7453 9063
0450 1809 3091 4071 6031 7459 9513
0509 1990 3134 4257 6094 7618 9536
0518 2029 3238 4298 6151 7675 9773
0554 2067 3240 4317 6244 7679 9951
0719 2165 3308 4341 6303 7859
0768 2359 3412 4430 6364 7978
0788 2402 3452 4503 6645 8038
0795 2520 3488 4807 6836 8087
0911 2548 3505 5119 6885 8275

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:05/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 762853
2nd Prize Rs.7000/- 56496
3rd Prize Rs.3500/-
00450 05146 07782 09551 13435
13943 37794 50722 64779 68256
4th Prize Rs.200/-
0483 0973 3722 4458 4603 5475 6920
7603 8412 9007
5th Prize Rs.100/-
1019 1306 2281 2465 3362 4925 6205
7170 9150 9304
6th Prize Rs.50/-
0115 1567 2938 4169 5789 7273 8474
0203 1624 3001 4181 5874 7418 8482
0214 1627 3125 4353 5883 7499 8811
0472 1715 3290 4361 5977 7541 8871
0640 1760 3293 4496 6039 7660 9048
0686 1776 3314 4503 6217 7803 9339
0806 1836 3511 4730 6225 7891 9353
0812 1853 3559 4739 6377 7899 9522
0919 1922 3564 4858 6439 7982 9907
1083 2023 3608 4867 6563 8005 9959
1109 2365 3673 5302 6665 8036
1114 2371 3713 5354 6713 8096
1127 2494 3746 5496 6723 8128
1201 2592 3959 5624 6768 8440
1248 2869 4120 5765 6946 8458

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 958465
2nd Prize Rs.7000/- 35100
3rd Prize Rs.3500/-
00531 05018 10253 46557 59918
64441 80145 88013 89210 92988
4th Prize Rs.200/-
0697 1463 2064 5623 5815 5875 6320
6585 8170 8687
5th Prize Rs.100/-
2446 3003 3838 4592 5545 5831 8253
8505 9679 9975
6th Prize Rs.50/-
0167 2481 3441 5275 6662 8194 9449
0359 2508 3447 5809 6680 8290 9458
0400 2525 3582 5891 6735 8418 9574
0423 2528 3586 5906 6744 8547 9590
0550 2600 3641 5990 6875 8575 9658
0564 2675 3672 6037 7145 8601 9729
0742 2809 4173 6189 7358 8666 9757
0908 2833 4197 6220 7367 9006 9810
1013 2921 4251 6314 7380 9063 9896
1032 3053 4375 6339 7692 9081 9953
1126 3067 4429 6377 7697 9148
1271 3078 4535 6409 7734 9356
1432 3085 4607 6540 7738 9420
2425 3278 4804 6644 8014 9421
2463 3405 5220 6651 8024 9440

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:05/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 321532
2nd Prize Rs.7000/- 98502
3rd Prize Rs.3500/-
19563 19963 21825 32903 43553
54678 65305 76500 87215 87779
4th Prize Rs.200/-
3090 4909 5247 5254 6288 6608 7818
7927 8297 9503
5th Prize Rs.100/-
0921 0934 0942 3297 3932 5950 7587
7681 7880 9469
6th Prize Rs.50/-
0348 1349 3260 4762 5827 7647 8573
0361 1519 3268 4900 5935 7655 8592
0463 1667 3281 4924 6054 7946 8689
0495 1744 3401 4951 6190 7949 8935
0551 1877 3664 4995 6244 8023 9001
0723 2000 4027 5054 6252 8119 9101
0796 2084 4174 5066 6682 8156 9521
0824 2316 4359 5154 6841 8303 9836
0864 2322 4446 5192 6903 8332 9856
0967 2541 4493 5231 6942 8369 9891
1098 2661 4517 5314 7345 8464
1107 2774 4555 5410 7372 8474
1138 2916 4569 5437 7437 8477
1264 3009 4713 5485 7568 8498
1281 3206 4730 5799 7609 8546

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 153119
2nd Prize Rs.7000/- 75954
3rd Prize Rs.3500/-
18801 29303 31419 42376 53741
64961 75141 75789 86580 97920
4th Prize Rs.200/-
0449 4133 5230 5389 5614 6139 6598
7002 8849 9838
5th Prize Rs.100/-
0211 0987 2994 4537 4774 5302 5877
7193 8840 9005
6th Prize Rs.50/-
0289 2369 3328 4474 5787 7393 9073
0547 2398 3346 4478 5916 7460 9113
0599 2466 3476 4694 6005 7630 9215
0680 2689 3776 4860 6132 7778 9313
0708 2735 3995 4925 6133 7930 9478
0962 2815 3996 4981 6143 8035 9688
1069 2827 4000 5036 6260 8085 9722
1209 2972 4003 5111 6349 8174 9747
1394 3026 4055 5145 6450 8210 9809
1669 3038 4056 5245 6644 8276 9978
1821 3047 4075 5365 6733 8478
2173 3065 4135 5383 6959 8777
2201 3117 4276 5454 7056 8875
2273 3262 4360 5533 7069 8884
2361 3308 4411 5665 7252 8952

### వారం - వర్జ్యం

తేది : 06-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
దశమి రా.12.42, స్వాతి రా.9.23
వ.రా.3.09-4.48
దు.ఉ.6.47-8.19, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం - ఉ.5.00-5.35
రాహుకాలం - ఉ.9.00-10.30 వరకు

### వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు సన్నిహితుల సహాయంతో పూర్తిచేస్తారు. వాహన యోగ సూచన

**వృషభం:** వాహనాల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. శుభవార్తలు వింటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ముఖ్యమైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ చాలా అవసరం. నూతన వస్తు కొనుగోలు.

**కన్య:** ఏ పని చేపట్టిన విజయవంతంగా పూర్తిచేస్తారు. రుణాలు చాలా వరకు తీరుస్తారు.

**తుల:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. స్వల్ప ధనలాభం

**వృశ్చికం:** వైద్య, విద్య రంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు ఉంటాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**ధనుస్సు:** సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మకరం:** జీవితభాగస్వామి నుండి సహాయసహకారాలు పొందుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త.

**కుంభం:** పారిశ్రామిక, వైద్య రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. ధనలాభం

**మీనం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# అయోధ్యకు లక్ష శ్రీవారి లడ్డూలు

## - ఫిబ్రవరి 3నుండి తిరుమలలో ధార్మికసదస్సు - ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** పసిద్ధ హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలో ఈనెల 22వతేదీ శ్రీరామచంద్రుని విగ్రహప్రతిష్ట, రామమందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకుని భక్తులకు 25గ్రాముల బరువుతో లక్ష తిరుమలేశుని లడ్డూలు శ్రీవారి ప్రసాదంగా అందించే ఏర్పాట్లు చేశామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అవసరమైన అన్ని సిద్ధం చేసుకుంటుందని చెప్పారు. సనాతన హైందవ ధర్మప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 3వతేదీ శనివారం నుండి 5వతేదీ సోమవారం వరకు మూడురోజులు ప్రసిద్ధ దివ్యక్షేత్రం తిరుమలలో దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులుతో బాటు ధార్మికసంస్థలతో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకుగాను దేశంలో ఉన్న ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు భక్తుల నుద్దేశించి ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, డిప్యూటీ ఇఒలు శెల్వం, భాస్కర్, రాజేంద్ర, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,



ఏపిఆర్ఒ నీలిమతో కలసి పలు అంశాలపై వివరించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం రోజు భక్తులకు ప్రసాదవితరణగా పంపిణీ చేసేందుకు 25గ్రాముల లడ్డూలను తిరుమల నుండి పంపనున్నామని తెలిపారు. తిరుపతిలోని అలిపిరిలో ఉన్న సప్తగోప్రదక్షిణమందిరంలో జరుగుతున్న శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమంలో పాల్గొనే భక్తులు తిరుమలలో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్‌లో వెళ్ళి 300 రూపాయలు టిక్కెట్ కొనుగోలుచేసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ధనుర్మాస కార్యక్రమాలు ముగింపులో భాగంగా జనవరి 15వతేదీ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఫెరేడ్ మైదానంలో సాయంత్రం 6.30గంటల నుండి 8.30గంటలవరకు "శ్రీగోదాకల్యాణం"వైభవంగా జరిపిస్తామన్నారు. దేశవిదేశాల్లోని భక్తులు నకిలీ వెబ్‌సైట్ల కారణంగా మోసపోకుండా ఉండేందుకు టిటిడి అధికారిక వెబ్‌సైట్‌ను టిటిడి పేరున ఉన్నట్లు రూపొందించి భక్తులకు అందుబాటులో తీసుకువచ్చామన్నారు. భక్తులు ఆర్జితసేవలు, దర్శనం, విరాళాలు, వసతి బుక్‌చేసుకోవాలనుకునే వాళ్ళు "టిటిడిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"లో మాత్రమే బుక్‌చేసుకోవాలని ఇఒ కోరారు. జనవరి 16వతేదీ మంగళవారం కనుమపండుగ సందర్భంగా తిరుమలలో పార్వేట ఉత్సవం, 25వతేదీ శ్రీరామకృష్ణతీర్థ ముక్కోటి వైభవంగా జరుగుతాయన్నారు.

ధార్మికసదస్సుకు 60నుండి 70మంది మఠాధిపతులు, పీఠాధిపతులు విచ్చేస్తారన్నారు. అన్నప్రసాదంలోవినియోగించే బియ్యాన్ని నేరుగా మిల్లర్లద్వారా కొనుగోలుచేస్తామని ఇఒ తెలిపారు. 2023 డిసెంబర్‌నెలలో ఏడుకొండలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 19.16లక్షలమందికాగా, మొక్కుబడుల రూపంలో హుండీలో కానుకల ద్వారా ఆదాయం 116.73కోట్లు రూపాయలు లభించింది. 1.46కోట్ల లడ్డూలు విక్రయాలు జరిగాయి. 6.87లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు.



## స్మాల్ శాటిలైట్ల అభివృద్ధికి ఇస్రోతో ఎంఆర్ఐసి మధ్య ఒప్పందం

### కేంద్ర కేబినెట్‌లో ఆమోదం

**శ్రీహరికోట (తడ), జనవరి 5 ప్రభాతవార్త** ఉపగ్రహాల అభివృద్ధి, వాటి ప్రయోగాలకు ఇతర దేశాలతో ఇస్రో ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఇందులో భాగంగా జాయింట్ స్మాల్ శాటిలైట్స్ డెవప్ మెంట్ సహకారానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మారిషస్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మధ్య ఒక అవగాహన ఏర్ప డింది. కేంద్ర కేబినెట్ దీనికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇస్రో ఎంఆర్ఐసిల మధ్య ఉమ్మడి ఉపగ్రహం అభివృద్ధితో పాటు మారిషస్‌లోని గ్రౌండ్ స్టేషన్ వినియోగంపై సహకారం కోసం ఒక ఫ్రేమ్ వర్క్‌ను ఏర్పాటు చేయడంలో ఈ ఒప్పందం కుదిరింది. దీని ఖర్చు రూ.20 కోట్లుగా చెప్తున్నారు. ఉమ్మడి ఉపగ్రహం సాకారం కోసం అంచనా వ్యయం మొత్తాన్ని భారత ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## ధార్మికసదస్సు ఏర్పాట్లు చక్కగా ఉండాలి

### - పీఠాధిపతులు, మఠాధిపతులకు సకలసౌకర్యాలు
### - అధికారులకు టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఆదేశం



**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మూడురోజులపాటు ఫిబ్రవరిలో తిరుమల ఆస్థానమండపంలో నిర్వహించే ధార్మిక సదస్సు ఏర్పాట్లు చక్కగా ఉండాలని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సదస్సుకు దేశం నలుమూలల నుండి విచ్చేయనున్న పీఠాధిపతులు, మఠాధిపతులకు అసౌకర్యం కలగకుండా, చిన్నపాటి లోటులేకుండా సౌకర్యాలు కల్పించాలని నిర్ధేశించారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలపై శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సిఇ నాగేశ్వరరావు, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు,ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విభీషణశర్మ, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పాశివసుబ్రమణ్యఅవధానితో కలసి టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. తిరుమల ఆస్థానమండపాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని, సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లుచేయాలన్నారు. విచ్చేసే ప్రముఖులకు, పీఠాధిపతులు, మఠాధిపతులకు రవాణా సౌకర్యం, వసతి ,దర్శనం తదితర వాటిని అధికారులు దగ్గరుండి చూడాలన్నారు. ఇందుకు అన్ని విభాగాల అధిపతులు సమన్వయంతో పనిచేయాలని, ప్రణాళికలు రూపొందించుకుని ఇప్పటి నుండే ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రశాంతంగా, విజయవంతంగా సదస్సు నిర్వహణకు అందరూ పనిచేయాలని ఇఒ సూచించారు.

## శ్రీవారి సేవలో సినీనటి జాన్వీకపూర్



**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఇద్దరు సినీనటులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సినీనటి మహేశ్వరి, బాలీఉడ్ నటి జాన్వీకపూర్ ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం వేళ తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అచ్చతెలుగు ఆడపడచులా సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చిన జాన్వీకపూర్‌ను చూడటానికి, సెల్ఫీలకు అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు.

## టిటిడి ట్రస్టులకు రూ.40లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్టులకు దాతలు విరాళాలిచ్చారు. శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని దాతలు హైదరాబాద్‌కు చెందిన కెవి రాజశేఖర్‌కు చెందిన జెకెసి ప్రాజెక్ట్సు లిమిటెడ్ సంస్థ ఎస్వీబిసి ట్రస్టులకు 10లక్షలు. అన్నదానం ట్రస్టులకు కొల్లిగోపాలకృష్ణ 10లక్షలు, కొల్లిమాధవ 10లక్షలు, ఢిల్లీకి చెందిన శివంగ్‌కౌర్ బర్డ్ ట్రస్టుకు 10లక్షల రూపాయలు విరాళాల డిడిలను వారి ప్రతినిధులు వి.మణిరెడ్డి, వై.రాఘవేంద్రతో కలసి అందజేశారు. దాతల సహకారాన్ని అభినందించారు.

## నూతన సంవత్సరంలో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - శ్రీవారి అభిషేకసేవలో ప్రముఖులు


**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ టిటిడి ఇఒ,ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. శుక్రవారం వేకువజామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేక సేవలో ఇరువురు వేర్వేరుగా పాల్గొన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి అభిషేకసేవలో స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

## షర్మిల పాదయాత్రతోనే జగన్‌మోహనరెడ్డి గెలిచారు

### మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు

**బొబ్బిలి: జనవరి5ప్రభాతవార్త:** వైఎస్‌షర్మిల విస్తృతమైన ప్రచారంతోనే జగన్‌మోహనరెడ్డి సిఎం అయ్యారని లేని పక్షంలో జైలు గోడల్లో ఉండవలసి వచ్చేదని మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణ రాంగారావు అన్నారు. శుక్రవారం కోటలో విలేకర్ల కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ జగన్‌మోణరెడ్డి స్థాపించింది కాని వైఎస్ఆర్ షర్మిల పాదయాత్ర చేసి పార్టీకి బలమైన శక్తినిచ్చింది అన్నారు. ఆమే ఆనాడు పార్టీ జంఢా మోసి పార్టీకి మంచి బలాన్నిచ్చి పార్టీవిజయానికి దోహదపడ్డాదని అన్నారు.షర్మిలకాంగ్రెస్ పార్టీలో చేరడమనేది ఆమె వ్యక్తిగత విషయం అన్నారు. పార్టీలో చేరిందని ఆమె వ్యక్తిగత విషయ మన్నారు జగన్‌మోనరెడ్డి చేసి అవినీతి అక్రమాలు చెప్పాలంతే అనేకం ఉన్నాయని వారి చిన్నా హత్య తదితర అంశాలు షర్మిలే చెప్పవలసి ఉందని అన్నారు. పార్టీ అధ్యక్షుడుగా నడిపే పరిస్థితిలో లేదన్నారు. ఆమెకు ప్రజలు గుర్తింపు పొందింది. ప్రజలు కాంగ్రెస్ షర్మిలను గుర్తిస్తారా లేక వైఎస్ఆర్‌న్ గుర్తిస్తిరా అని ప్రశ్నించారు.

## నేటి సాయంత్రం లాగ్రాంజ్-1 పాయింట్‌కి ఆదిత్య ఎల్1




ఆదిత్య ఎల్1లో శాస్త్రవేత్తలు పంపించిన ఉపకరణాలు

**శ్రీహరికోట (తడ), జనవరి 5 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం లాగ్రాంజ్-1 పాయింట్‌కి శనివారం సాయంత్రం చేరే అవకాశం ఉంది. భూమి, సూర్యుడి మధ్య కొన్ని లక్షల కిలోమీటర్ల దూరం ఆదిత్య ఎల్1 ప్రయాణం కొనసాగింది. ఇందులో ఏడు అత్యంత ఆధునిక శక్తివంతమైన ఉపకరణాలను అమర్చారు. ఆదిత్య ఎల్1 ప్రయోగం సూపర్ సక్సెస్ సాధించింది. అయితే అది సూర్యుడిపై పరిశోధనలు చేయడానికి భూమి, సూర్యుని మధ్య ఉన్న నిర్ణీత కక్ష్యలో ప్రవేశించాల్సి ఉంది. ముందుగా శాస్త్రవేత్తలు నిర్దేశించినట్లు జనవరి 6న సాయంత్రం 4.30 గంటల మధ్య ఇది క్షేమంగా లాగ్రాంజ్-1 పాయింట్‌ను చేరుకుంటే దాదాపుగా ఈ ప్రయోగం నూటికి నూరుశాతం విజయవంతమైనట్లు లెక్కిస్తారు. సూర్యుని రహస్యాలు ఆ పాయింట్ నుంచే ఆదిత్య ఎల్1 శోధిస్తుంది. ముఖ్యంగా సౌర తుపానుల వంటివి ఏ విధంగా వస్తాయో తెలుసుకొని అన్ని జాగ్రత్తలు తీసుకునే అవకాశం కూడా ఉంది. ఇప్పటికి ఎన్నో మార్లు రైజింగ్ ఆపరేషన్ల ద్వారా ఉపగ్రహంలోని ద్రవ ఇంధనాన్ని మండిస్తూ ఆదిత్య ఎల్1ను ఇస్రో శాస్త్రవేత్తలు నడిపించారు. ఇక శనివారం సాయంత్రం అనుకున్నది జరిగితే మన దేశంతో పాటు ప్రపంచంలోని ఇతర దేశాలకు కూడా ఈ విలువైన సూర్య పరిశోధనలు అందుబాటులోకి వస్తాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ

**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త** విశాఖ సౌత్ నియోజకవర్గం, విశాఖ 33వ వార్డులో జాగరపు చిన్న కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక చిన్న (47) గుండెపోటుతో మరణించారు. బాధిత కుటుంబ యోగ క్షేమాలను భువనేశ్వరి అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు అందజేసి ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

# రాష్ట్రంలో అందుబాటులో మరో డబ్లింగ్ విద్యుదీకరణ రైలు మార్గం



**గుంతకల్లు రైల్వే, జనవరి 05 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో తాజాగా మరో డబ్లింగ్ విద్యుదీకరణ, రైలు మార్గం అందుబాటులోకి వచ్చింది. దక్షిణ మధ్య రైల్వేలో కీలకమైన గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో నంద్యాల-గుంటూరు సెక్షన్‌లోని గిద్దలూరు-జగ్గంబోట్ల కృష్ణాపురం మధ్య విద్యుదీకరణతోపాటు డబ్లింగ్ రైలు మార్గాలను దక్షిణ మధ్య రైల్వే తాజాగా ప్రారంభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు-గుంతకల్లు డబ్లిఇంగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు వేగం పుంజుకుని మంచి పురోగతిని సాధించింది. ఈ ప్రాజెక్టులోని వివిధ విభాగాలలో ఇప్పటికే 281 కిలోమీటర్ డబుల్‌లైన్ పూర్తయింది. ఇందులోప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 74 కిలోమీటర్లమేరా ప్రాజెక్టు పనులను పూర్తి చేశారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ జోన్ గిద్దలూరు-జగ్గంబోట్ల కృష్ణాపురం స్టేషన్ల మధ్య 26.4 కిలోమీటర్ల విద్యుదీకరణ, డబుల్ లైన్ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చింది. ప్రస్తుతం ఈసెక్షన్‌ను డబ్లింగ్ చేయడంతో, గుంటూరు-గిద్దలూరు స్టేషన్‌ల మధ్య 200 కిలోమీటర్ల వరకు విద్యుదీకరణతోపాటు నిరంతరంగా డబుల్‌లైన్ సౌకర్యం ఉంటుంది. గుంటూరు-గుంతకల్లుప్రధాన రైలు మార్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు నగరాన్ని రాయలసీమ ప్రాంతంతో దక్షిణాది రాష్ట్రాలలోని ఆపైన ప్రాంతాన్ని అనుసందానించే కీలకమైన రైలు మార్గం. ఈ లైన్ గుంటూరు, ప్రకాశం, పల్నాడు. నంద్యాల, జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలను కలుపుతుంది. నిరంతరాయ రవాణాను అందించడానికి ఈ మార్గంలో రద్దీని తగ్గించడానికి, గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు 2016-17 సంవత్సరంలో సుమారు రూ.3887 కోట్ల అంచనా వ్యయంతో 401 కిలోమీటర్ల దూరం కోసం మంజూరు చేయబడింది. ఇప్పటి వరకు నల్లప్పాడు-జగ్గంబోట్ల కృష్ణాపురం మధ్య 174 కిలోమీటర్ల మేర బేతంచెర్ల-గుంతకల్లు మధ్య 107 కిలోమీటర్ల మేరక డబ్లింగ్, విద్యుదీకరణతో మొత్తం 281 కి.మీ. ప్రాజెక్ట్ పూర్తి అయింది. ప్రస్తు గిద్దలూరు-జగ్గంబొట్ల కృష్ణాపురం మధ్య మరో 26 కిలోమీటర్ల మేర పనులు పూర్తి కావడంతో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని వివిధ విభాగాలలో మొత్తం 307 కిలోమీటర్ల మేర రెండవ లైన్‌తోపాటు విద్యుదీకరణ పూర్తి చేసింది. ముఖ్యంగా గుంటూరు-గిద్దలూరు మధ్య 200 కిలోమీటర్లు బేతంచెర్ల-గుంతకల్లు మధ్య 107 కిలోమీటర్లలో రైళ్లు నిరంతరాయంగా నడపబడుతాయి. ఈ విభాగాలను డబ్లింగ్ చేయడం వల్ల కీలకమైన ఈ విభాగంలో రద్దీ తగ్గుతుంది. ప్రాజెక్టులో మిగిలిన సెక్షన్ బేతంచెర్ల-గిద్దలూరు మధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొత్తం ప్రాజెక్టు డబ్లింగ్, విద్యుదీకరణ పూర్తి చేయడం మూలంగా సెక్షన్‌లో రద్దీ తగ్గడమే క ఆకుండా రైళ్ల సగటు వేగాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ కీలకమైన ఈ విభాగంలో డబ్లింగ్, విద్యుదీకరణ పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేసినందుకు రైల్వే నిర్మాణ సంస్థ, గుంటూరు డివిజన్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. మొత్తం ప్రాజెక్టు పూర్తయితే దేశంలోని తూర్పు ప్రాంతాలు, దక్షిణాది రాష్ట్రాల మధ్య రైలు కార్యకలాపాలు సులభతరం అవుతాయని, మరిన్ని రైలు సేవలను ప్రవేశ పెట్టడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు.

# విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేస్తాం

## గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.అంజి

**మంగళగిరి, జనవరి 5,ప్రభాతవార్త :** విఆర్ఎ ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈనెల 20వ తేది తర్వాత సమ్మె చేస్తామని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.అంజి అన్నారు.శుక్రవారం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి సిసిఎల్ఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర వ్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు పెద్దసంఖ్యలో ఈ ధర్నా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు శతవిధాల ప్రయత్నించి చివరకు ధర్నాచేసి వినతిపత్రం అందజేయడానికి అంగీకరించారు.ఈ ధర్నాను ఉద్దేశించి అంజి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు విజయవాడ అలంకార్ థియేటర్ వద్ద జరిగిన దీక్షలు పాద్రయా త్ర సందర్భంగా వచ్చి అధికారం వచ్చిన వెంటనే విఆర్‌ఏల సమస్యలన్నింటిని వారంలోపు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.నేటికి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేశారని విమర్శించారు.2023సెప్టెంబర్ నెలలో ధర్నా చేసినప్పుడు డిఏ రూ.500ల వేతనంతో కలిపి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు.నామినీలకు ప్రమోషన్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు.నామినీలకు ప్రమోషన్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు.గతంలో 10వ తరగతి ఉండగా,ప్రస్తుతం ఇంటర్మీడియట్,డిగ్రీ కా ్వలిఫికేషన్ ఉండాలని పెట్టడం జరిగిందన్నారు.తెలంగాణా ప్రభుత్వం లాగా పేస్కేలు అమలుచేస్తామని అమలు చేయలేదని విమర్శించారు.విఆర్ఏలకు వాచ్‌మెన్, విఆర్ఓ,అటెండర్ పోస్టులు 70శాతం పెంచి ఎన్నికలలోపు ఖాళీగా ఉన్న వీఆర్వో,అటెండర్ పోస్టులను సీనియార్టి పద్దతిలో భర్తీచేయాలని డిమాండ్‌చేశారు.గ్రామాల్లో రీసర్వే కూడా తమ చేయిస్తున్నారని అన్నారు.బిఎల్ఓ డ్యూటీలు కూడా చేస్తున్నామన్నారు.ఈ సమస్యలన్నిటిని తక్షణం ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయకపోతే ఈనెల 20వ తేది తర్వాత సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విఆర్ఏ ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు.అనంతరం భూ పరిపాలన అధికారి ఏఎండి ఇంతియాజ్‌కు సిసిఎల్ఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన స్పందించి మాట్లాడుతూ మీ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషిచేస్తానని తెలిపారు.ఈ మేరకు ప్రభుత్వ దృష్టికి వెళతానని తెలిపారు. ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టి నట్లుగా తెలిపారు.కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు బంది,త్రినాధ్, రవి,రమేష్, నాగేంద్రం,ఆంజనేయులు,సుబ్బయ్య,ప్రసాద్,వెంకటరమణ,రహిమాన్,నాగేష్ ు పాల్గొన్నారు.

# వైభవంగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5, (ప్రభాతవార్త):** ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలు రాజమహేంద్రవరంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైన వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీశ్రీ రాజ రాజ నరేంద్రుల పట్టాభిషేకం సహస్రబ్ధి నీరాజనంగా, నన్నయ భారతాంధ్రీకరణకు వెయ్యేళ్ళ సందర్భంగా ఈనెల 7వ తేదీ వరకూ ఈ మహా సభలు జరుగనున్నాయి. రాజ రాజ నరేంద్ర, నన్నయ భట్టారక, నారాయణ భట్టు వేదికలపై ఏకబిగిన కార్యక్రమాలతో సందడి చేసిన ఈ ఉత్సవాలను రాజరాజ నరేంద్ర వేదికపై విశాఖ శారదా పీఠం అధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి లాంఛనంగా ప్రారంభించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ స్వాగతం



పలికిన ప్రారంభ సభకు చైతన్య విద్యా సంస్థల అధినేత, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ కెవివి చైతన్యరాజు అధ్యక్షత వహించారు. ఛత్తీస్‌ఘడ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ కార్యకారి వారణాసి రామ్ మాధవ్, మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ, పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కవి అందెశ్రీ, జెఎన్టీయు విసి ప్రసాదరావు, ఎపి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, పారిశ్రామిక వేత్త వర్మ, అష్టావధాని బులుసు అపర్ణ తదితరులు మాట్లాడారు. సభకు ముందు ప్యూచర్ కిడ్స్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, భువన విజయం ఆకట్టుకున్నాయి. రవివర్మ, శశివర్మ, మంతెన కేశవరాజు, బైర్రాజు ప్రసాదరాజు, సత్యనారాయణ రాజు మాష్టారు, పీఎస్ రాజు, వర్మ, వేటుకూరి సూర్యనారాయణ రాజు, నీరుకొండ వీరన్న చౌదరి, నడింపల్లి సీతారామరాజు, తెలుగు మహాసభల సమన్వయకర్త సునంద రమేష్, సలహా మండలి సభ్యులు టీవీఎస్ సాయిబాబా, సుమేధ రాజు, ప్యూచర్ కిడ్స్ రవి, అప్పుస్మ అధ్యక్షుడు సుంకవల్లి మురళి, ఆకుల ప్రకాష్, బర్ల సత్యనారాయణ, ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సలహాదారులు కె.రామ్‌ప్రసాద్, శతావధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## తీగలవేణిలో దారుణం కొడుకు చేతిలో తండ్రి హత్య

**గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త** కన్న కొడుకే కాలయముడయ్యాడు. తండ్రి అన్న కనీస విచక్షణ, ప్రేమ లేకుండా దారుణంగా హతమార్చాడు. ఈ సంఘటన మండలంలోని తీగలవేణి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తీగలవేణి గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పూజారిగా వ్యవహరిస్తున్న కందాళం లింగాచారి (70)పై ఆయన చిన్న కుమారుడు కందళం రమేష్ ఆస్తి తగాదాల నేపథ్యంలో గురువారం రాత్రి దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన లింగాచారి అక్కడి కక్కడే మృతి చెందాడు. తండ్రితో గొడవ పడిన రమేష్ అతనిపై బండరాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరచినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. లింగాచారి పెద్ద కుమారుడు బ్రహ్మాచారి ఫిర్యాదు మేరకు రమేష్‌పై శుక్రవారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా రమేష్ భార్య ఆమె పుట్టినింట్లో ఉంటోందని, దానికి తన తండ్రి లింగాచారే కారణమన్న ఆవేశంతో రమేష్ తన తండ్రిపై దాడి చేసాడన్న మరోమాట కూడా గ్రామస్తులు చెపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.28.00 లక్షల విలువ గల 1 పనికి నిట్ నెం. EE/R&B/GNT/56/2023-24, తేది: 02.01.2024 ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడవచ్చును. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 10.01.2024, మ.3.30గం.వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు.
DIPR.No. 12320/CL/Advt/1/1/2022-23 తేది: 05.01.2024

వార్త

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.

-ఎమర్సన్

# అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకునడిచేకొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది.కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి ఏదో ఒకరూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు.అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలని రహదారులు,పరిశ్రమలు, ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికేఅర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారి పట్టకుండా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఇటుపాలకులపైన, అటు అధికారగణం పైన ఉన్నది. అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. కంచె చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. చిన్న స్థాయి నుండి కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. దేశవ్యాప్తంగా కూడా ఎంతో మంది ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి.కొన్నింటిలో విచారణ కూడా చేయిస్తున్నారు. ఇక రాజకీయ పార్టీల నేతలు మీరు అవినీతి పరులంటే కాదు మీరే అవినీతిపరులంటూ వేదిక లెక్కి పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు, కేంద్ర మంత్రులుగా పనిచేసినవారు సైతం ఈ అవినీతి ఆరోపణల్లో ఇరుక్కుపోతున్నారు. అవినీతి జిడ్డు అంటకుండా ఉన్న కేరళ ముఖ్యమంత్రి పినయరాయ్ విజయన్ బంగారం స్మగ్లింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అక్కడే కాదు ఉత్తరాదిలో ఎంతో మంది ముఖ్యమంత్రులు అవినీతి కుంభకోణాల్లో మునిగితేలుతున్నారు. కేసులు, దర్యాప్తుల పేరుతో దశాబ్దాల కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో చాలిచాలని సిబ్బంది, న్యాయమూర్తుల కొరత ఇలాంటి కారణాలు ఎన్నో ఈ కేసులు ఏళ్ల తరబడి కొనసాగడానికి కారణాలవుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన ఆస్తులు అక్రమ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగుయేళ్లపాటు జైలుశిక్ష అనుభవించి మొన్న ఆ మధ్యనే బయటకు వచ్చారు. ఆమెకు అప్పట్లోనే ఘనమైన స్వాగతం లభించింది. తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నవారు ఎందరో ఉన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానం కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ఇప్పటికీ ఆ కేసుల నుంచి పూర్తిగా బయట పడలేకపోతున్నారు. బహుశా ఆయన శేషజీవితం అలాగే ముగిసిపోతుందేమో. హర్యానాలో 2000 ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్ దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్ చౌతాలా విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. న్యాయస్థానం ఆదేశం మేరకు సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. 2013లో ఆయనను, ఆయన కుమారుడితో మరికొందరిని దోషులుగా నిర్ధారించింది. అలాగేకాంగ్రెస్ పార్టీకి చెందిన అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో సిబిఐ విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ రాష్ట్రంలో ఇనుప ఖనిజం, బొగ్గుగనుల కేటాయింపుల్లో చోటుచేసుకున్న అవకతవకల్లో అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మధుకోడాపై ఆరోపణలు వచ్చాయి. జార్ఖండ్ కోర్టు ఆదేశం మేరకు సిబిఐ విచారణ చేపట్టింది, జైలుపాలయ్యారు. ఇక తాజాగా లిక్కర్ స్కామ్‌లో అనేకమంది ప్రముఖులతో పాటు ఢిల్లీ ఉపముఖ్యమంత్రి, అనేక మంది ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. దర్యాప్తులు కూడా ఎదుర్కొంటున్నారు. మరికొందరు నేతలు ఈ అవినీతి ఆరోపణ ఊబిలో చిక్కుకొని ఉజ్వలమైన తమ రాజకీయ భవిష్యత్‌కు మంగళం పాడుకున్నారు. అవినీతిని సహించేది లేదని, అది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించివేస్తామని ఇటు రాష్ట్రాల పాలకులు అటు కేంద్ర పాలకులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు, ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడంలేదు. అవినీతిపరుల్లో భయంభక్తి లేకుండాపోతున్నది. చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కొందరు అవినీతిపరులు కేసుల నుంచి బయటపడగలుగుతున్నారు. వర్ధమాన దేశాల్లో ప్రజలకు ప్రధాన సూత్రం అవినీతేనని ప్రపంచ బ్యాంకు ఎన్నోసార్లు హెచ్చరించింది. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో లంచాలు వంటి కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. హంగేరి, దక్షిణకొరియాల్లోలంచగొండితనం నిరోధక చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. చైనాలో అవినీతిపరులైన నేతలకు, అధికారులకు భారీ జరిమానాలు,కొన్ని సందర్భాల్లో మరణశిక్షలు కూడా విధిస్తున్నారు.కానీ మనదేశానికి సంబంధించి చట్టాలుఎన్ని ఉన్నా అమలులో జరుగుతున్న అవకతవకలతో అవినీతిపరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేనంత కాలం పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా అవినీతిని అదుపు చేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

> ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మాగాంధీ

> పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నానీ పాల్కీవాలా

# విషసంస్కృతి విషమిస్తే విలయమే!

**సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనీయండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానం రూపొందించాలి. అలాగే ఈ క్లబ్బులు, పబ్బుల్లో, సైబర్ కేఫ్‌ల్లో నీలిచిత్రాలు,అంగాంగ ప్రదర్శనలపై ఉక్కుపాదం మోపాలి. శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించేందుకు సంసిద్ధులు కావాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతిపరిరక్షణకు ఏకైక మార్గం.**

దామెర్ల సాయిబాబ


చదువుకోకముందు పెసలు అనేవారు, చదివిన తర్వాత పిసలు అన్నారట వెనుకటికి ఎవరో. చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనల్లో మార్పులు రావాలి. ఏది మంచో, ఏది చెడో గ్రహించే విచక్షణ ఈ చదువులతోపాటు పెంపొందాలి. సంస్కారం, సభ్యత అలవర్చుకోవాలి. అందుకు విద్యాబోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులనువిద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతోపాటు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు తాము రాచబిడ్డలమని, రాచరికపు ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం.విద్యావిధానంలో సమగ్రమైన మార్పులు వచ్చాయి. అత్యంత ప్రతిభావంతులైన యువకులు అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషిచేసి దేశవిదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. కానీ పాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితి గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతుందేమోననే కలవరం కలగక తప్పదు. నూతన సంవత్సరం ఆరంభం పేరుతో వెర్రిగంతులు వేయడం,కొన్ని క్లబ్బుల్లో నృత్యాల పేరుతో చేసే వెకిలిచేష్టలు వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతికి పరాకాష్ఠ. యువతీయువకులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతం పేరుతో నానా హంగామా చేశారు. 'హ్యాపి న్యూయిర్' అంటూ నినాదాలు చేశారు. అసలు వారు ఎవరికి చెప్తున్నారో వారికే తెలియదు. ఈసారి పోలీసులు తీసుకున్న జాగ్రత్తలు, పటిష్టమైన చర్యల కారణంగా ప్రమాదాలు తగ్గాయనే చెప్పొచ్చు. అయినా కొన్ని పబ్బులు, క్లబ్బుల్లో ఈ ఆనందకేళిలో అదుపు తప్పి ఎంత మంది గాయపడ్డారో తెలియదు. అర్ధరాత్రితో ముగించాలని పోలీసులు ఆరాటపడినా, ఆదేశాలు ఇచ్చినా కొన్ని హోటళ్లలో తెలవార్లూ పాశ్చాత్య సంగీతపుహోరు, అశ్లీల నృత్యాల జోరులో మునిగిపోయాయి. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాలేదు. తెలుగు రాష్ట్రాల్లో అనేక పట్టణాల్లో, నగరాల్లో చివరకు కొన్ని గ్రామాల్లో కూడా ఈ విష సంస్కృతి వికృత రూపం దాల్చింది.కొన్ని టీవీల్లో జుగుప్సాకరమైన నృత్యాల ప్రచారం జరిగింది. తల్లిముందు కూతురు, తండ్రి ముందు కొడుకు ఇలా కుటుంబ సభ్యులంతా కలిసి కూర్చొని టీవీ చూడలేని విధంగా కొన్ని కార్యక్రమాలు సాగాయి.ఇటువంటి కార్యక్రమాలు యువతీయువకులకు ఒకింత ఆనందం కలిగించినప్పటికీ అవి ఆ క్షణానికే పరిమితం అవుతాయి.పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణ నగరాలను దాటి కుగ్రామాలకు సైతం పాకిపోతున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి,సంప్రదాయాలకు అద్దం పట్టే కూచిపూడి, భరతనాట్యం, జానపద కళలు పాశ్చాత్య నాగరికత వెల్లువ ఆధునిక ముసుగులో కనుమరుగైపోతున్నాయి. అనేక మతాలు, కులాల అంతరాల దొంతర్లపై నిర్మితమైన మన కళాసంస్కృతిని కాపాడుకోలేమోననిపిస్తున్నది. గతంలో జాతరలు, తిరునాళ్లు జరిగిన ఆయా ప్రాంతాలకు ఆచార వ్యవహారాలకు అద్దంపట్టే జానపద కళలు, పురాణాలకు చెందిన హరికథలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, నాటకాలు, పగటివేషాలతో ఎంతో ఆహ్లాదకరంగా ప్రదర్శించేవారు. పండుగ దినాల్లో కూడా ఇలాంటి కళలతోపాటు కోలాటం, భజనలు చేస్తుండేవారు. ప్రతి కళారూపం మనసంస్కృతికి అద్దంపట్టడమేకాక ధర్మాధర్మ వివేచన, ఆలోచనల్లో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉండేవి. మనం వేసే ప్రతి అడుగులోనూ మన సంస్కృతి,నాగరికతలు విశిష్టత పరిమళాలు గుబాళిస్తుండేవి. మన ప్రతి మాటలో సభ్యత, సంస్కారం తొణికిసలాడుతుండేవి. దసరా, సంక్రాంతి ఏ పండుగ తీసుకున్నా వాటికి ఒక విశిష్టత ఉండేది. ఇప్పుడు ఆ పండుగల జాబితాలో 'జనవరి ఫస్ట్'కూడా చేరిపోయింది.కానీ కళారూపాల స్థానాల్లో డిస్కో,రికార్డు డాన్సులు ప్రత్యక్షమయ్యాయి. గ్రామాల్లో సైతం వేలాదిప్రజల ముందు అంగాంగ ప్రదర్శనలు చేస్తున్నారు.మద్యం,మత్తు, సెక్స్‌సీమలుగా గ్రామసీమలు మారిపోతున్నాయి. ఏ సందర్భంలోనైనా పండుగ,పబ్బాలకేకాదు చావులాంటి విషాద సందర్భాల్లోకూడా మద్యంవాడకం విపరీతంగాపెరిగిపోతున్నది. ఒక్క తెలంగాణలోనే మొన్న జనవరి ఒకటి సందర్భంగా వెనకా ముందు మూడు రోజుల్లో ఆరువందల నలభైరెండు కోట్ల రూపాయలమద్యం అమ్ముడుపోయింది. ఐదులక్షల డెబ్బై ఐదువేల కేసులకుపైగా మద్యం, ఆరు లక్షల ఇరవైఆరువేల కేసుల బీరుసేవించారు.దీనికితోడు డ్రగ్స్ కూడా పెద్దఎత్తునే వినియోగం అయింది.సరఫరా చేస్తూ బిటెక్ విద్యార్థి ఒకరు పట్టుబడ్డాడు. ఢిల్లీ నుంచి హైదరా బాద్‌కు తీసుకువస్తున్న డ్రగ్స్‌తోసహా మరొక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నిజామాబాద్ పోలీసులకు చిక్కాడు. ఇక రాజేంద్రనగర్ పరిధిలో ఒక ఐటి కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని డ్రగ్స్‌తోసహా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఆనందకేళి కార్యక్రమంలో పాల్గొని తెల్లవారుజామున ఇంటికివెళుతూ దుర్గం చెరువు వద్ద డివైడర్‌ను ఢీకొని ఇంజినీరింగ్ కళాశాలలో సెకండియర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే చనిపోగా మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరి మృత్యువుతో పోరాడుతున్నాడు.ఇక గుడుంబా,అక్రమసారా గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇక వినాయక చవితి సందర్భంగా కొందరు మత్తులో తూగుతూ చిందులు వేస్తున్న దృశ్యంచూస్తే ఎవరికైనా ఆవేదన కలగకతప్పదు. ఏపండుగ అయినా మద్యం, మత్తు వినియోగం విపరీతంగా పెరిగిపోతున్నది. మన సంస్కృతిని కాపాడేందుకు ప్రభుత్వపరంగా కూడా పెద్దగా చర్యలు తీసుకున్నట్లు కన్పించదు. ఏదో సందర్భం వచ్చినప్పుడు వేదికలెక్కినప్పుడు తప్పదన్నట్లుగా హామీలు ఇస్తున్నారుతప్ప అంతగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ విషయం ఒకటి, రెండుసార్లు రాష్ట్ర శాసనసభలో చర్చకూడా జరిగింది. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న విష సంస్కృతి, అందువల్ల ఏర్పడుతున్న దుష్ప్రభావంపై 1999 మార్చి నాలుగోతేదీన శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. దీనిపై పలువురు శాసనసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటి హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి చర్చలోపాల్గొంటూ పెరుగుతున్న ఈ విష సంస్కృతి పట్ల ఆందోళన వ్యక్తంచేశారు.జంటనగరాల్లో నిబంధనలను ఉల్లంఘించే పబ్‌లకు, డిస్కోటెక్‌లకు లైసెన్సులను రద్దు చేయగలమని ప్రకటించారు. అంతెందుకు మొన్న ఆ మధ్య తెలంగాణ హైకోర్టు దృష్టికి అర్ధరాత్రి తర్వాత కూడా వికృతచేష్టలు, అరుపులు, వెర్రికేకలు వింత శబ్దాలతో క్లబ్బుల్లో జరిగే విన్యాసాలను కొందరు పౌరులు తీసుకొచ్చారు. జనవాసాల్లో అలా ఎలా అనుమతులు ఇచ్చారంటూ న్యాయస్థానం సంబంధిత అధికారులను ప్రశ్నించింది. దీంతో ఆ ప్రాంతంలో తాత్కాలికంగా తగ్గినా మళ్లీ యథాతథంగానే జరుగుతున్నాయి. ఈ విష సంస్కృతి గతంలో మగవారికే పరిమితమై ఉండేది. కానీ అది క్రమేణా యువతులు కూడా అందులో భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. మధ్యతరగతికి చెందిన యువతీయువకులుఏదోవిధంగా ఆ క్లబ్బుల్లో ప్రవేశానికి ఆరాటపడుతున్నారు. ఇదొక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. కొందరు యువతీయువకులు కేవలం తమ విలాస జీవితాలకోసం డ్రగ్స్ సరఫరాతోపాటు దొంగతనాలకు పాల్పడుతున్నారు. అంతెందుకు మొన్న జనవరి ఒకటిన డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తాను చేసిన అప్పులు తీర్చేందుకు ఈ డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసుల ఎదుట అంగీకరించారు. మరొకపక్క లైంగిక నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. మిగిలిన నేరాలు తగ్గుతున్నప్పటికీ ఈ నేరాలు పెరగడానికి విష సంస్కృతి కూడా కారణమని పోలీసు అధికారులు అంగీకరిస్తున్నారు.మన సంస్కృతి,సంప్రదాయాలను తెలిపేపురాణ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అతికొద్ది ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. మఠాధిపతులు చేసే ఆసక్తికరమైన ఆధ్యాత్మిక ప్రసంగాలు, ఇతిహాస పురాణగాథలు, నిరుపేద, మధ్య తరగతి గ్రామీణులకు అందాల్సిన అవసరం ఉంది. సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనీయండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయినుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానం రూపొందించాలి. అలాగే ఈ క్లబ్బులు, పబ్బుల్లో, సైబర్ కేఫ్‌ల్లో నీలిచిత్రాలు,అంగంగా ప్రదర్శనలపై ఉక్కుపాదం మోపాలి. శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించేందుకు సంసిద్ధులు కావాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం. ●

## ఒక్క మాట

# అనాథల ఆక్రందనలు-ప్రపంచానికి శాపాలు!

ఐ.ప్రసాదరావు

రోమన్ కాలంలోనే యుద్ధాల సందర్భంగా అనాథులైన వారిని, వితంతువులను చేరదీసివారి అభివృద్ధికి సహాయ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం జనవరి 6వ తేదీన జరుపుకునే "ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం (వరల్డ్ వార్ ఆర్ఫన్స్ డే)కు మాత్రం కారణం ఫ్రాన్స్‌కు చెందిన 'ఓ.యస్.ఎన్ ఫాంట్స్ ఎన్‌డిట్రెస్' సంస్థ ప్రతిపాదించింది. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు, వ్యాధులు,పేదరికం, కరవు ప్రకృతి విపత్తుల వలన 18సంవత్సరాలలోపు పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయిన లేక ఎవరైనా కోల్పోయినట్లయితే వారిని అనాథలుగా పరిగణిస్తారు అని యూనిసెఫ్ తెలిపింది.ప్రస్తుతం ప్రపంచంలో 14 కోట్లమంది అనాథలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.యుద్ధాల సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న అనాథలపై దృష్టి రెండవ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. దీనికి కారణం రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఒక్క పోలెండ్‌లోనే 3లక్షల మంది, యుగోస్లేవియాలో 2 లక్షలమంది అనాథలుగా మారారు. వీరి భవిష్యత్తు కోసం తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించారు. ప్రస్తుతం మన కళ్లముందే జరుగుతున్న "ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంలో" సుమారు 30,000మంది మరణించారు. వారిలో 9077 మంది అభం-శుభం తెలియని పసికందులు మరణించుట చూసి యావత్ ప్రపంచాన్ని కన్నీటితో ముంచెత్తింది. అంతర్జాతీయ స్థాయిలో ఇటువంటి యుద్ధాలు ఆపడానికి అన్ని దేశాలు ముందుకు రావాలి.అనాథలుగా మారుతున్నవారి సంక్షేమం కోసం అంతర్జాతీయసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు తగిన చర్యలుచేపట్టాలి. లేకపోతే ఇటువంటి అనాథలే భవిష్యత్తులో సంఘ విద్రోహశక్తులుగా మారతారు అని గ్రహించాలి. అందుకే 'బ్రూక్ రాండోల్ఫ్' 'కుటుంబంలేని పిల్లలు ప్రపంచంలో అత్యంత హానికలిగించే వ్యక్తులు" అని తెలిపారు. ఆధిపత్యం కోసం, మతవ్యాప్తికోసం,జాతి,లింగ, భాషా,ప్రాంత వంటి వివక్షతలతో మనుషులు మధ్య, దేశాలమధ్య ఘర్షణలు, యుద్ధాలు జరుగుతూ అనేకమంది అనాథలుగా మారుతూ




ఉండుట జరుగుతుంది. ఇక మనదేశంలో అనాథలుగా ఎక్కువ మంది మారాడానికి ప్రధాన కారణం తల్లిదండ్రులు పిల్లలను పోషించలేకపోవడం, పేదరికం,ఉపాధి లేకపోవడం.అవిద్య, కుల,మత, ప్రాంతీయ,లింగ అసమానతలు ప్రస్తుతం మన దేశంలో సుమారు 30 లక్షలమంది అనాథలుగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువమంది చైల్డ్ అబ్యూసైకి,అక్రమ రవాణాకు గురవుతున్నారు. భిక్షాటన, స్కైవింజర్ వంటి వృత్తులు చేపడుతున్నారు. అవిద్య,అనారోగ్యం, పోషకాహార లోపం, ఇంటి వసతి లేకపోవడం, కుటుంబ కారణాలు వంటి సమస్యలతో బాధపడుతున్నారు.అంతర్జాతీయ న్యాయసూత్రాలకు అనుగుణంగా ప్రతి దేశం పయనించాలి. లేకపోతే 'పెరిగే అనాథల సంఖ్య' పెను ఉపద్రవాలకు కారణం అవుతుందని గ్రహించాలి. 2015 నాటికే ప్రపంచ వ్యాప్తంగా 14కోట్లమంది ఉన్నట్లు తెలుస్తోంది.వీరిలో ఆసియాలో 6.1 కోట్లు, ఆఫ్రికాలో 5.2 కోట్లు, లాటిన్ అమెరికా, అరేబియన్ దేశాల్లో ఒక కోటి, తూర్పుఐరోపా, సెంట్రల్‌ఆసియాలో 73లక్షల మందిఅనాథలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా వివిధరకాలుగా అనాథలుగా మారుతున్న వారి సంక్షేమం, ఆరోగ్యం,చదువు, ప్రయోజకులుగా మార్చే ఉద్దేశ్యంతోనే ప్రపంచవ్యాప్తంగా యుద్ధ అనాథల దినోత్సవం జరుపుకుంటున్నాం.ముఖ్యంగా అభివృద్ధిచెందినదేశాలు తమ ఆధిపత్యం ధోరణి విడనాడాలి. అంతర్జాతీయ సంస్థలు పారదర్శకంగా పనిచేయాలి. అసమానతలు,వివక్షతల నిర్మూలనకు కృషి చేయాలి. ధనిక,పేద ప్రజల మధ్య అంతరం తగ్గించాలి.జాతి,లింగ, వివక్షతను తొలగించాలి. ఆర్థిక, సామాజిక అంతరాలు తగ్గించాలి.విద్య అందరికీ సమానంగా అందించాలి. సామ్యవాద లౌకిక, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రపంచ దేశాలు పయనించాలి. దోపిడీ వ్యవస్థలకు, అవినీతి, లంచగొండితనం, అఘాయిత్యాలు, మానభంగాలు వంటి వాటిపై పోరుబాట పట్టాలి. ముఖ్యంగా అనాథలను వివక్షతతో చూడరాదు. మానసికంగా శారీరకంగా హింసించరాదు. లైంగిక వేధింపులు చేయరాదు. చదువు,సంస్కారం నేర్పాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.వలసలను అరికట్టాలి.'అనాథలే నిజమైన దేశభక్తులు' అని ప్రపంచానికి చాటి చెప్పాలి.అనాథల ఆక్రందనలు ప్రపంచానికి శాపాలు అని గ్రహించాలి. అనాథలను అన్నిరకాలుగా అభివృద్ధిపరచి, మంచి పౌరులుగా తీర్చిదిద్దుటయే ఆ యుద్ధ అనాథల దినోత్సవ పరమార్థం. ●



# ప్రజావాక్కు

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనంలో కూలిపోతున్నాయి.కరీంనగర్‌లోనిఎలగంధులఖిల్లా, ఖిలా వరంగల్‌లో రాతిస్తంభాలు,రామప్ప వేయి స్థంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళా సంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనులరాజ్యాధికారంకోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. జయశంకర్ భూపాలపల్లి ఘనపురంమండల కేంద్రంలోని కోటగుళ్లు, జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గల నాలుగు వందల ఇరవై సంవత్సరాల చరిత్ర ఉన్న కట్టడం కూలిపోవడం బాధాకరం.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజాపాలన దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రకొత్త ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న తెలంగాణ ఉద్యమకారుల దరఖాస్తులలో22వకాలంలో ప్రత్యేకంగాపొందుపరచడం చాలా అభినందనీయం.దరఖాస్తులను ప్రత్యేకంగా విచారణ చేసి ప్రభుత్వ సంక్షేమపథకాలలో తప్పకుండా ప్రాధాన్యత కల్పించాలి. 250 గజాల ఇంటి స్థలం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్. బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు, తెలంగాణ ఉద్యమకారుల కాలనీలను మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో ఏర్పాటు చేయాలి.ఉచిత ప్రయాణం, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పర్యాటక స్థలాలను అభివృద్ధిపరచాలి

ఉమ్మడి మహబూబ్‌నగర్ (పాలమూరు) జిల్లాలో అనేక పర్యాటక స్థలాలు, దేవస్థానాలు ఉన్నాయి. పిల్లలమర్రి, అలంపురం బీచుపల్లి ఆంజనేయస్వామి దేవస్థానం గద్వాల కోట ఇలా ప్రాచీన దేవస్థానాలు కోటలు ఉన్నాయి. వీటికి పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. కొత్త ముఖ్యమంత్రి ఈ విషయాన్ని గమనించాలి.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు. ప్రతి వ్యక్తి రోడ్డు మీదప్రయాణించేటప్పుడు గమనిస్తూనే ఉంటారు. ప్రమాదాలు ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతున్నాయి. అవి ఒకటి యువకులు 2వీలర్‌లో ప్రయాణం చేసే వారికి లైసెన్సులు ఉండవు. అయినప్పటికీ అతివేగంగా ప్రయాణం చేయడంతో ప్రమాదాలు చేస్తూఉంటారు. మరొకటి కొంతమంది ఆటోవాళ్లు అతివేగంగా ప్రయాణం చేయడంవల్ల ప్రమాదాలకు గురి చేస్తూ ఉంటారు. మరో కొంత మంది అల్లరిమూకలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రక్కువాళ్లు అతివేగంగా ప్రయాణం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వీరిని ఎవరు అరికట్టాలి. ఎవరు అరికడతారు. ప్రజలు ప్రతిరోజు సతమతమవుతున్న అతిపెద్ద సమస్యలు.

-కొండమూరి సుబ్బరాయుడు, సాయిపేట, కడప

### కేప్‌టౌన్ టెస్ట్ విజయం

దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన రెండవ క్రికెట్ టెస్ట్‌మ్యాచ్‌లో రోహిత్ సారథ్యంలో టీం ఇండియా విజయం సాధించింది. ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై భారత ఫాస్ట్ బౌలర్లు మహమ్మద్‌సిరాజ్,బుమ్రా అత్యుత్తమ ప్రదర్శనచేశారు. సిరాజ్ దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 15 పరుగులకే ఆరు వికెట్లు సాధించగా రెండవ ఇన్నింగ్స్‌లో బుమ్రా ఆరుగురు బ్యాట్స్‌మెన్‌లను పెవిలియన్‌కు పంపారు. భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లు కూడా దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.ఇది భారత జట్టు సాధించిన అత్యుత్తమ టెస్ట్‌మ్యాచ్ విజయాల్లో ఒకటిగా భారత్ కెప్టెన్ పేర్కొన్నారు. విదేశాల్లో ఫాస్ట్‌పిచ్‌లపై లభించిన ఈ విజయంజట్టులోని యువ క్రీడాకారులకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగాఇస్తే ఎవ్వరూ కష్టపడరు.అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం,విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకిఇవ్వాలి.అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్‌లకు ఉచితపథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్యవంటి వాటిదగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.అలా చేస్తేపేదవాళ్లని ఆదుకున్నవారవుతారు.

-వి.వివేక్, విశాఖపట్నం

# కొత్త ప్రభుత్వ పాలనలో కొత్తతరం పాలన చూస్తామా?

డా. సదానందం గుల్లపెల్లి

భారతదేశంలో ఒక సుదీర్ఘమైన పోరాటాలు చేసేప్రజలు ఎవరైనా ఉన్నారు అంటే అది తెలంగాణ ప్రజలు మాత్రమే అని గొప్పగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఈ గడ్డ ప్రజలు 75ఏళ్లపాటు నిర్విరామంగా అలసట లేకుండాపోరాటాలు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఉద్యమ ఆశయాలు బిఆర్ఎస్‌లో ఉన్న ఉద్యమకారులు మాత్రమే నెరవేర్చుతారు అని ప్రజలు 2014లో టిఆర్ఎస్ పార్టీకిఅధికారం అప్పచెప్పారు.మొదటి ప్రభుత్వంలో ఉద్యమకారులకు పదవులువచ్చాయి.మొదట్లో కొంతవరకుకాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ పథకాలు మొదలెట్టారు. కానీ ఉద్యోగ నిరుద్యోగ సమస్యలు నీరుగార్చడంతో ప్రభుత్వ వ్యతిరేకత చాలాపెరిగింది.కానీ 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ చంద్రబాబు పార్టీతో పొత్తుపెట్టుకోవడంతో తెలంగాణ సెంటిమెంటును పండించి అనూహ్యంగా టిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.కానీ రెండవసారి ప్రభుత్వంలో ఉద్యమకారుల ఊసేలేకుండాపోయింది. తద్వారా సగటుప్రజలకు పాలకులు దూరమయ్యారు. నియామకాలు, ఉద్యోగులు, నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వ అసమర్థత కొట్టొచ్చినట్టు అగుపడింది.పాలనమీద వ్యతిరేకత పెరిగింది. ప్రభుత్వ నిర్బంధాలను అధిగమించి తెలంగాణ సమాజం పోరాటాలు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుమూడేళ్లకే మేడిగడ్డవద్ద కుంగిపోయింది. కార్పొరేట్ వైద్యం మొత్తాన్ని కబళించేస్తాం అన్నారు. కానీ కనీసం ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్స్‌లేని పరిస్థితిని చూశాం. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అన్నారు. కానీ గల్లీకి ఒక బెల్టుషాపుల పేరుతో మద్యం మాత్రం ఏరులైపారింది. ఉద్యోగాలు లేక, ఉద్యోగాల పేపర్లు లీక్ అయి,యూనివర్సిటీలలో భర్తీలేక నిరుద్యోగుల అవస్థలు అనంతం. ఉద్యమంలో చెప్పినట్లు దళిత ముఖ్యమంత్రి లేరు. అలాగే బిసి,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాల్సిన చోట దళితబంధు, బర్లు, గొర్లు, చేపలు, భవనాలు అంటూ ఏమరుస్తూ ఉద్యమ పార్టీ కాస్త కుటుంబ పార్టీగా మారిపోయి తీవ్రమైన వ్యతిరేకతతో అధికారం కోల్పోయి ఈ ఎన్నికల్లో 39స్థానాలు మాత్రమే గెలవగలిగింది. రాష్ట్రం ఏర్పడిన దశాబ్దకాలంపాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పాలన మీద ప్రజల పక్షం నుండి కొట్లాడిన ప్రధాన పార్టీలుగా కాంగ్రెస్, బిజెపిలు ప్రజల్లోకి వెళ్లాయి. అయితేమొదట్లో రెండుదఫాలుగా కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేలు గెలవడం తరువాత టిఆర్ఎస్ పార్టీలోకి పోవడంతో కాంగ్రెస్ పార్టీబలహీనపడింది. రేవంత్‌రెడ్డి పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికవడం, బట్టి విక్రమార్క సిఎల్పీ నేతగా పాదయాత్రలు చేయడం పార్టీకి కలిసివచ్చిన అంశాలు. అలాగే 2019 పార్లమెంటు ఎన్నికలలో బిజెపిపార్టీ నాలుగు సీట్లు గెలవడం, బండి సంజయ్ అధ్యక్షుడు అయినా తరువాత జిహెచ్ఎంసి ఎన్నికలు, దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో విజయం సాధించడం, అలాగే సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలతో గ్రామీణ ప్రాంతాలకు పార్టీని విస్తరించడంతో తెలంగాణలో టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపి అని ప్రజల్లోకి బాగాపోయింది. కానీ అది కుదరలేదు. తరువాత సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో అదే జోరు తెలంగాణలో కూడా ఉంటదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భావించారు. ఈ రెండు విషయాలు ప్రజల్లోకి పోయిన సందర్భంలో బిజెపి పార్టీలోని నాయకుల మధ్య విభేదాలను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా బండి సంజయ్ అధ్యక్ష పదవినుండి తప్పించి కేంద్ర నాయకత్వం వ్యూహాత్మక తప్పిదం చేసింది. కిషన్‌రెడ్డి బిజెపిపార్టీ అధ్యక్షుడు అయ్యాక పరిస్థితిని అంచనా వేయడంలో వైఫల్యం అయ్యారు. చివరికి కేంద్ర నాయకత్వం కళ్లుతెరిచి పార్టీ శ్రేణులు పూర్తిగా నిరుత్సాహంలోకి వెళ్లకుండా ఉండేందుకు ఎన్నికల సమయంలో వ్యూహాత్మకంగా ఎన్నికల్లో గెలిస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఎస్సీ వర్గీకరణకుమద్దతు ఇస్తూ మాదిగ విశ్వరూప మహాసభకు ప్రధానిరావడం లాంటివి జరిగినా కూడా అప్పటికే జరగాల్సిన నష్టంజరిగిపోయి చివరికి ఎన్నికల్లో 8స్థానాల్లో మాత్రమేగెలిచింది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో దానిప్రభావం తెలంగాణలో ఉంటుంది కాబట్టిఇక్కడ కాంగ్రెస్ గెలవకుండా బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఒక్కటయ్యాయి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దశాబ్దకాలం తరువాత ఇప్పుడు తెలంగాణ ఇచ్చినపార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ కొత్త ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. అందులో ఒకటి బిఆర్ఎస్ పార్టీకి పదేళ్ల ప్రతిపక్షం లేకుండా పాలనకొనసాగింది. కానీ ఇప్పుడు అలా కాదు.బలమైన ప్రతిపక్షం స్థానంలో బిఆర్ఎస్ నుండి కెసిఆర్, కెటిఆర్‌లను ఎదుర్కోవల్సి ఉంటుంది. బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులను సరిచేస్తూ,ఉద్యమ ఆకాంక్షలైన నీళ్ల,నిధులు,నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలు, విద్య,వైద్యరంగాల పటిష్టత, రైతాంగ సమస్యలు పరిష్కరిస్తూ అన్నిరంగాలను అభివృద్ధి చేస్తూ, గ్రామాల్లో మద్యం మాత్రం ఏరులైపారకుండా బెల్టుషాపుల తొలగింపు చేయాలి.కొత్త రాష్ట్రంలో కొత్తరకం, కొత్తతరం పాలనతో సబ్బండ వర్గాల ప్రజలకు రాజ్యాధికారం ఇవ్వడంలో కాంగ్రెస్‌పార్టీ కృషి చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# గుంటూరు వార్త

## టిడిపి,జనసేన ప్రభుత్వం ఏర్పడాలి: ధూళిపాళ్ల

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: టిడిపి, జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు టిడిపి, జనసేన కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కోరారు. మండల పరిధిలోని



కట్టెంపూడి గ్రామానికి చెందిన జనసేన నాయకులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించడం జరుగుతుందని, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎలాంటి అపోహలకు తావులేకుండా ఐకమత్యంతో పనిచేద్దామని, తద్వారా రాష్ట్రంలో మంచి పరిపాలన అందించే దిశగా అడుగులు వేద్దామని నరేంద్రకుమార్ జనసేన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యక్కటి రామయ్య, రామకృష్ణ, సాయికిరణ్, సున్న శ్రీకాంత్, కొమ్మినేని నరేంద్ర, సూర్నేని రాము, సున్నా గోపిచంద్, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండ్లమూడి బాబూరావు, యక్కటి రామారావు తదితరులున్నారు.

## దాసరి వెంకాయమ్మకు ఎమ్మెల్యే ఘన నివాళి

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండముది గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు దాసరి శ్రీనివాసరావు తల్లి వెంకాయమ్మ(70) మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య శుక్రవారం కొండముది వెళ్ళి వెంకాయమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వెంకాయమ్మ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే కిలారి వెంట వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, షేక్ సైదుల్లా, దాసరి నారాయణరావు, నాగిశెట్టి నరసింహ తదితరులున్నారు.



## పట్టణ భాజపా అధ్యక్షునిగా గోవాడ

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ పట్టణాధ్యక్షుడిగా గోవాడ వెంకటకృష్ణారావును నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వనమా నరే ంద్రకుమార్ నియామకపత్రాన్ని అందజేశారు. భారతీయ జనతాపార్టీలో అంకిత భావంతో పనిచేసేవారికి పదవులు వాటంతటవే



వస్తాయని జిల్లా అధ్యక్షుడు స్పష్టం చేశారు. పట్టణాధ క్షుడిగా నియామకమైన గోవాడ వెంకటకృష్ణారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన నేపథ్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు పదవి ఇవ్వడం అంటే తన బాధ్యతను పెంచినట్లుగా భావిస్తున్నట్లు చెప్పారు. తన నియామకానికి సహకరించిన అసెంబ్లీ కన్వీనర్ వరికూటి వీర సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కలపాల శ్రీనివాసరావు, అసెంబ్లీ ఇన్‌చార్జి చెరుకూరి తురుపతిరావు ఇతర పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బోగస్ ఓట్లు తొలగించాలి..అర్హులందరికీ ఓట్లు ఉండేలా చూడాలి

గుంటూరు కల్చరల్, జనవరి 5,ప్రభాతవార్త : గుంటూరు నగరం,జిల్లాకు సంబంధించిన ఓటర్ల జాబితాల్లో చాలా పెద్దసంఖ్యలో తప్పులతడకలు కొనసాగుతున్నాయని క్షేత్రస్థాయిలో సక్రమంగా పరిశీలన చేస్తే 15శాతం ఓట్లు తొలగించవచ్చని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం




అధికార్లకు విజ్ఞప్తి చేసింది. సమావేశంలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఈనెల 22న విడుదల కానున్న ఓటర్ల తుదిజాబితా దోషరహితంగా రూపొందించాలని, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు పక్షపాత రహితంగా పరిష్కరించాలని అన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సా ్వతంత్ర్యం వచ్చి ఇన్న సంవత్సరాలైనా, టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందినా ఓటర్ల జాబితాలో మృతులపేర్లు, డబుల్ ఎంట్రీలు, బోగస్ ఓట్లు కొనసాగతం దారుణమన్నారు. సమావేశంలో చంద్రయ్య, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కొల్లిపర, జనవరి 5 ప్రభాతవార్త: వైద్యాధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి మంజుల అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్-2 కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి



క్యాంపులో వైద్యాధికారులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మందులను పరిశీలించారు. వ్యాధుల న్నింటికీ సంభందించిన మందులు ఉన్నాయా లేదా అని మెడికల్ సిబ్బందిని అడిగి తెలుసుకుని తప్పనిసరిగా రోగులందరికీ మందులు ఇవ్వాలన్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ప్రభుత్వం పేదలందరికీ మెరుగైన వైద్యసేవలు అందిచటం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎ.శ్రావణబాబు, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ అన్నపూర్ణ, మెడికల్ జిల్లా కో-ఆర్డినేటర్ శిరీష, ఎంపీడీఓ విజయలక్ష్మి, మండల వైద్యాధికారి లక్ష్మీసుధ, పరిపాలనాధికారి చంద్రమోహన్, ఈఓపిఆర్‌డి పూర్ణ శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి



కొల్లిపర, జనవరి 5 ప్రభాతవార్త: అంగన్‌వాడీలకు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని సీఐటీయు మండల అధ్యక్షుడు కోటా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలు సాధన కొరకు సమ్మె 25 వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు డి.శివపార్వతీ, ఆదిలక్ష్మి, గుంటూరు స్వర్ణలత, దీప్తి, శ్రీలక్ష్మి, సువర్ణలత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల విశ్లేషణ సభ

గుంటూరు కల్చరల్, జనవరి 5,ప్రభాతవార్త : ప్రపంచ జనాభా 800కోట్ల మైలురాయికి చేర్చి 2023కాలగర్భంలో కలిసిపోయిందని, అయితే మానవ కల్పిత మహావిషాదాలతో గత ఏడాది చేసిన గాయాలను ప్రపంచ ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో 2023జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల విశ్లేషణపై జరిగిన సభలో పాల్గొన్న విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సంస ్థ కార్యాలయంలో జరిగిన విశ్లేషణ సభకు రాజ్యాంగ అమలు చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి అధ్యక్షత వహించారు. విశ్లేషణ సభలో ఆలిండియా ప్రొగ్రెసివ్ ఫోరం కార్యదర్శి, ప్రముఖ విశ్లేషకులు ఎస్.హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఆకలిదప్పులు, రోగాలు, రోష ్టలు, యుద్ధాలు, సాయుధ ఘర ్షణలు, ప్రకృతి విపత్తులు ప్రపంచదేశాల ప్రజలు అనేక ఇక ్టట్లను ఎదుర్కొన్నారన్నారు. ప్రముఖ అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు గూడవల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 30దేశాల్లో ఎడతెరపి లేకుండా సాయుధ ఘర్షణలు సాగుతున్నాయని కొత్తఏడాది గతేడాది గాయాలను మానుపట్టిసు ్తందన్న ఆశతో ప్రపంచవాసులు ఎదురు చూస్తున్నారన్నారు

## యార్డుకు 42వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 42,502 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 45,624 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 32,626 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం ూ.9,500నుంచి 21,000వరకు, ఐదవ నంబర్ రకం రూ.11,000నుంచి 17,000 వరకు, 273 నంబర్ రకం రూ.10,500 నుంచి రూ.15,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,500 నుంచి 21,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.23,000వరకు, బాడిగి రూ.10,000 నుంచి 23,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

# స్టార్టప్ సంస్థలకు ఏఎన్‌యు ఆహ్వానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 5,ప్రభాతవార్త : ఇన్నోవేటివ్ ప్రాజెక్టులకు, స్టార్టప్, ఇంకుబేషన్ సెంటర్ల ఏరా ్పటుకు పూర్తిసహాయ సహకారాలు అందిస్తుందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం వర్సిటీలోని బయో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ స్టార్టప్ ఏకోసిస్టం ఇన్ బయో సైన్సెస్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ కార్యశాల ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న విసి మాట్లాడుతూ ఏఎన్‌యులోసరిపడా మౌలిక వనరులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఇక్కడ స్టార్టప్ కేంద్రాలు, ఇంక్యుబేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. పరిశోధనలు వేగవంతం చేసే క్రమంలో ఏఎన్‌యు ఆధ్యాపకులకు రెండు లక్షల చొప్పున రీసెర్చ్ సీడ్ మని కేటాయించామని పేర్కొన్నారు. వర్సిటిలో ఇప్పటికే ఇంక్యూబేషన్ సెంటర్లు నడుస్తున్నాయని వాటిని విద్యారు ్థలు సద్వినియోగం చేసుకొని నూతన ఆలోచనల వైపు పయనించాలన్నారు. ఏ సంస ్థ అయినా ఇంక్యూబేషన్ సెంటర్లు ఏర్పాటు చేసుకునేందుకు వర్సిటీని సంప్రదించాలని పేర్కొన్నారు. సైన్స్ విద్యార్థులకు కూడా ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటుపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సదస్సు నిర్వాహకులకు తెలిపారు. సదస్సులో విశిష్ట అతిధులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర టి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆంధ్ర యూనివర్సిటీలో ఏయూ హబ్ పేరుతో స్టార్టప్‌ను ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని రానున్న రోజుల్లో ఏఎన్యూలో కూడా సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నేటి రోజుల్లో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచుకునే ఆసక్తి క్రమక్రమంగా పెరుగుతుందని విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వాలు అందజేస్తున్న ఇటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీసీఎంబి అటల్ ఇంక్విబేషన్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రాంజీ పల్లెల, హైదరాబాదులోని ద ఎంటప్రెన్యూర్ జోన్ ఫౌండర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నందిత సేతి, విట్ ఏపి యూనివరి ్సటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగప్రసాద్ పువ్వాడ తదితరులు అతిధులుగా పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ఈ క్రమంలో ఆలోచనలు ద్వారా స్టార్ ్టప్‌ను తయారు చేయవచ్చని వాటికి అవసరమైన ఆర్థిక వనరులు ఏలా సమకూర్చుకోవాలో వివరించారు. వర్క్‌షాపు డైరెక్టర్ డాక్టర్ జె.రాజేశ్వరీ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇన్నోవేటివ్ ఐడియాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యశాలలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, సైన్స్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిని ్సపాల్స్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు, ప్రొఫెసర్ పి.సిద్దయ్య, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మారథాన్‌లో పాల్గొనాలి

గుంటూరు విద్య, జనవరి 5,ప్రభాతవార్త : గుంటూరు జిల్లాలోని అని ్న ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల్లోని విద్యార్థులందరూ 2023-24 ఏటిఎల్ మారథాన్ అనే జాతీయ స్థాయి ఇన్నోవేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని atl.unisolve.org వెబ్‌సైట్ ద్వారా జనవరి 26వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి పి.శైలజ తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ఏ.రవికుమార్‌ను 9849627708సెల్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## భాజపా జిల్లా కార్యదర్శిగా తోట శ్రీనివాసరావు

గుంటూరు విద్య, జనవరి 5,ప్రభాతవార్త : బిజేపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ బిజేపి జిల్లా కార్యదర్శిగా తోట శ్రీనివాసరావును నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ 2001 నుంచి 2017వరకు 17సంవత్సరాలు భారతీయ వాయుసేనలో పనిచేసిన మాజీ సైనికుడని, ప్రధాని నరేంద్ర మోడీపై అభిమానంతో భారతీయ జనతపార్టీ పట్ల ఇష్టంతో సైన్యం నుంచి వచ్చిన వెంటనే 2017లో బిజేపి లో కార్యకర్తగా చేరాను, 2019లో జిల్లా ఎక్స్ సర్వీస్‌మెన్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించాను, ప్రస్తుతం గుంటూరు జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందు సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తులసీ రామచంద్రప్రభు, రాష్ట్ర ట్రేడర్ సెల్ కన్వీనర్ తోట రామకృష్ణలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతీయ జనతాపార్టీ అభివృద్ధిలో భాగస్వామిని అవుతున్న ందుకు చాలా సంతోషంగా ఉంది, ప్రధాని నరేంద్ర మోడీ అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.



## మైలవరంలో రు.77.5లక్షలతో రైతుబజార్ నిర్మాణానికి శంకుస్థాపన

మైలవరం, జనవరి 5, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం పట్టణంలో రు.77.5లక్షల మార్కెటింగ్ శాఖ నిధులతో నిర్మించ తలపెట్టిన రైతుబజార్ భవన సముదాయ నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతుబజార్ పరిసర ప్రాంతాలను, భవన నిర్మాణ సముదాయ ప్లాన్‌ను పరిశీలించారు. మైలవరం పట్టణ



ప్రజల బహిరంగ ప్రజా ప్రయోజనాలకోసం, ఇటు రైతులకు, అటు ప్రజలకు ప్రయోజనకరంగా వుండేలా రైతుబజార్ నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. రైతుబజార్లవల్ల రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు కూరగాయలు, నిత్యావసర వస్తువులు లభిస్తాయన్నారు. మైలవరం నియోజకవర్గాభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. సాధ్యమైనంత త్వరగా రైతుబజార్ భవన నిర్మాణం పూర్తి చేసి సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన సూచించారు. సిఎం జగనన్న సారథ్యంలోని రాష్ట ్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, దీనివల్ల రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. స్థానిక ప్రజాప్రతినిథులు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత చైతన్య వేదిక సంఘం సేవలు అభినందనీయం

నందిగామ జనవరి 5 ప్రభాతవార్త : పేద ప్రజలకు ఉచితంగా పట్టెడన్నం పెట్టాలనే తలంపు రావడం దళిత చైతన్య వేధిక నాయకులు అభినందనియమైనదని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు తెలియజేశారు. దళిత చైతన్య వేధిక ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఉచిత బోజన పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అరుణ కుమార్ ప్రారంభించారు. దళిత చైతన్య వేధిక ప్రతినిధులు ఏర్పాటుచేసిన ఉచిత బోజన కార్యక్రమం రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా అంబెద్కర్ క్యాంటిన్ పేరుతో ఉచిత బోజనం పంపిణీ నిర్వహించటం ఆదర్శనీయమైనదన్నారు.

## మహాకుంభాభిషేకం విజయవంతం

### -శ్రీ భావదేవ మహాకుంభాభిషేక మహోత్సవ కమిటీ హర్షం

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: పట్టణంలోని అతిపురాతనమైన సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ మహాకుంభాభిషేక మహోత్సవం విజయవంతానికి సహకరించిన దాతలకు, భక్తులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మహాకుంభాభిషేక మహోత్సవ కన్వీనర్ పులిపాక వెంకట సత్యసాయి ప్రసాద్ తెలిపారు. స్థానిక దేవాలయంలో జరిగిన సమావేశంలో ఆయన అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు, స్వర్ణపురి పట్టణ ప్రముఖులు, ఈ క్రమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విరాళాలు, వస్తు రూపంలో రూ.36.74లక్షలు వచ్చాయన్నారు. వీటిలో మహాకుంభాభిషేకానికి రూ.31.72లక్షలు



ఖర్చుయినట్లు చెప్పారు. రూ.5.02లక్షలు మిగిలినట్లు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ వేదిక ముందు భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్డు నిర్మాణానికి సభ్యులు ఆమోదించడం జరిగిందన్నారు. షెడ్డు నిర్మాణానికి రూ.6.80లక్షలు ఖర్చు అవుతుందన్నారు. మిగిలిన రూ.5.02లక్షలను షెడ్డు నిర్మాణానికి ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిన రూ.1.80లక్షలను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఇవ్వనున్నట్లు పివిఎస్‌ఎస్‌వి ప్రసాద్ చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, ఎండోమెంట్ ఎఈ రేటూరి చక్రధరరావు, కమిటి సభ్యులు పరాశరం రఘునాథబాబు, మంద్రు అనిత, సిహెచ్‌ఎల్‌ఎన్ ప్రభాకర్, కొల్లిపర శ్రీనివాసరావు, ఇండ్ల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సేవారంగ ధీరుడు వీరప్రకాశరావు కు విశిష్ట పురస్కారం



గుంటూరు విద్య, జనవరి 5,ప్రభాతవార్త : ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని రాజరాజ నరేంద్ర కళావేదికపై ఈనెల 6వ తేది సాయంత్రం 5గంటలకు వివిధ రంగాల్లో విస్తృత సేవలు అందించిన ప్రముఖులకు విశిష్ట పురస్కారాల ప్రధానం కార్యక్రమం జరగనుంది. గుంటూరుకు చెందిన ప్రముఖ లయన్ సేవారంగధీరుడు, దివ్యాంగుల ప్రధాత, పేద ప్రజల ఆశాజ్యోతి, లయన్ నూతలపాటి వీరప్రకాశరావు సేవారంగంలో ప్రముఖుల చేతులమీదుగా పురస్కారం అందుకోనున్నారు. ఈ పురస్కార కార్యక్రమాలకు హర్యానా గవర ్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. గవర ్నర్ చేతుల మీదుగా లయన్ ప్రకాశరావు పురస్కారం అందుకోవడం గుంటూరు ప్రజలు గర్వపడాల్సిన అంశం, చిన్ననాటి నుండే కాకుండా ఉద్యోగ విధులు ముగిసిన తర్వాత కూడా ఇప్పటివరకు లెక్కకుమించిన సేవా కార్యక్రమాలు చేసి గుంటూరు ప్రజలకు అత్యంత చేరువైన లయన్ వీరప్రకాశరావు కు ఈ తరహా పురస్కారం లభించడం గుంటూరువాసులు గరి ్వంచదగ్గ విషయం.

## జాతీయ స్థాయి మల్లాఖంబ్ పోటీలకు చింతాయపాలెం విద్యార్థులు

గుంటూరు స్పోర్ట్ ్స, జనవరి 5,ప్రభాతవార్త : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయి మల్లాఖంబ్ పోటీలను మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో జనవరి 8నుంచి 12వరకు జరిగే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు అత్యంత ప్రతిభ కనబరిచిన చింతాయపాలెం హైస్కూల్ క్రీడాకారులు



అండర్-14 బాలుర విభాగంలో కె.జయచంద్రారెడ్డి 8వ తరగతి, రాష్ట్ర స్థాయి మల్లాఖంబ్ పోటీల్లో తృతీయస్థానం పొందాడు. అండర్ 17 విభాగంలో పి.కార్తీకరెడ్డి 10వ తరగతి తృతీయస్థానం పొందాడు. అండర్ 17బాలికల విభాగంలో పి.అనురాధరెడ్డి 10వ తరగతి, ఎం.జాహ్నవి 10వ తరగతి తృతీయస్థానం పొందగా, పి.జెస్సీకా 8వ తరగతి విద్యార్థి అండర్ 19 బాలికల విభాగంలో తృతీయస్థానం పొంది జాతీయస్థాయి మల్లాఖంబ్ పోటీలకు ఎంపికైయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకటరాజు, పిడిఎం గోపి తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.పద్మకుమారి, నర్రా శ్రీనివాస రావు, పుష్పేంద్ర రెడ్డి, శ్రీనివాస రెడ్డి, శేషు, రాఘవేంద్ర, శ్రీనివాస రావు, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సెయింట్ ప్యాట్రిక్స్‌లో ఘనంగా ఫ్రూట్ ఫెస్ట్

గుంటూరు విద్య, జనవరి 5,ప్రభాతవార్త : స్థానిక లాలాపేటలోని సెయింట్ ప్యాట్రిక్స్ స్కూల్ డైరెక్టర్ పి.సాయిబాబు, ప్రిన్సిపాల్ కోటిసూర్యం ఆధ్వర్యంలో వెజిటబుల్, ఫ్రూట్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీలక్ష్మి పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించారు. ఈ



సందర్భంగా చిన్నారులచే వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పండ్లు, కూరగాయల గురించి వాటిని వాడటం వలన కలిగే ప్రయోజనాల గురించి చిన్నారులు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులకు తమ పిల్లల అహభావాలు ఎంతగానో మెపి ్పంచాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో జరుపుకోవాలని డైరెక్టర్ పి.సాయిబాబు ఆశీర ్వదించారు. చిన్నారులకు చిన్నితనం నుండి ఇలాంటి వాటిపై అవగాహన కల్పించడం ద్వారా మంచి ఆలోచనా దృక్పదం పెంపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోటిసూర్యం ఎంతగానో అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాచర్ల రూరల్, వెల్దుర్తి, ముప్పాళ్ల, క్రోసూరు, బెల్లంకొండ, రెంటచింతల, అమరావతి, పెదకూరపాడు టౌన్

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

'వార్త' యూనిట్ కార్యాలయము

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్ : 89 786 45935

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## వైకాపా ఓట్ల దొంగలపట్ల అప్రమత్తంగా ఉండాలి : టిడిపి, జనసేన నాయకులకు ప్రత్తిపాటి సూచన

చిలకలూరిపేట,జనవరి5,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ, జనసేన కార్యకర్తలంతా వైకాపా ఓట్ల దొంగలపట్ల అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం రాత్రి పట్టణంలోని 10,11 వార్డులలో టిడిపి నాయకులతో ఆయన సమీక్షా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ఓటమి ఖాయమైన పరిస్థితుల్లో విపక్షాల ఓట్ల జాబితాలో గోల్‌మాల్‌కు జగన్ రెడ్డి ముఠా ఎంతకైనా తెగించే అవకాశం ఉందన్నారు. సొంతపార్టీ నేతలే బైబై అని పారిపోతున్న పరిస్థితులలో బ్లూబ్యాచ్ విపక్షాల ఓట్లు తొలగించడం, దొంగ ఓట్లు చేర్పించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 22వ ఫోటోలతో కూడిన తుది ఓటరు జాబితాను విడుదల చేసేందుకు ఈసి సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఓటును చాలా జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రత్తిపాటి తెలిపారు. ఉన్న ఓట్లు తొలగింపు, కొత్త ఓట్ల చేర్పులపై ఎలాంటి అనుమానం ఉన్నా తక్షణం పిర్యాదులు చేయాలని, పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకొని రావాలని ఆయన సూచించారు. ఈ విషయాలతో పాటు పట్టణంలో టిడిపిని బలోపేతం చేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఓటరు జాబితా విషయంలో జాగ్రత్తతో ఉండటంతో పాటు, వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ప్రత్తిపాటి సూచించారు. ఆదే సమయంలో టిడిపి హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. తొలివిడత మానిఫెస్టోలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మినీ మేనిపెస్టో పథకాలపై ప్రతి ఇంట్లో రిజిస్ట్రేషన్ విధిగా జరగాలని అన్నారు. ఓటర్ల పరిశీలనపే ఎవరూ నిర్లక్షం చేయవద్దని, జాబితాపైనే ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి ఓటు కీలకం అని, పొరపాటు జరగకుండా చూసుకోవలసిన భాద్యత మన అందరిపై ఉందన్నారు. అనేకమంది వైసిపినుంచి టిడిపిలోకి రావడం శుభపరిణామం అని ప్రత్తిపాటి తెలిపారు. వైసిపిని శాశ్వతంగా ఇంటికి పంపించే విధంగా వచ్చే ఎన్నికలలో టిడిపి, జనసేన శ్రేణులు సమిష్టిగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

## పాడిపంటలతో పల్లెలు కళకళలాడాలి :



చిలకలూరిపేట, జనవరి5, ప్రభాతవార్త: ఆంజనేయస్వామి అనుగ్రహంలో అందరికి శుభాలు కలగాలని, పాడిపంటలతో పల్లెలు కళకళలాడాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్షించారు. గురువారం మండలంలోని గోపాళంవారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్వించిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని ఆలయ అర్చకుడు శేషవస్త్రంతో సత్కరించి వేదాశ్వీరచనం అందచేశారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని, ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

## వార్త -2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ కందిమళ్ల జయమ్మ

చిలకలూరిపేట,జనవరి5,ప్రభాతవార్త: వార్త దినపత్రిక నూతన సంవత్సరం సందర్భంగా ముద్రించిన క్యాలెండర్‌ను నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు, ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ వల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ శుక్రవారం కెజె ఆసుపత్రి ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు వార్త దినపత్రిక జిల్లా ఇన్‌చార్జి దండా గోపి, ఇన్నర్‌వీల్ 315 జిల్లా చైర్మన్ కోలా విజయలక్ష్మి, ఒయాసిస్ సంస్థ ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మి,ఒయాసిస్ మెడికల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రత్తిపాటి ప్రవుల్లాదేవి, ఒయాసిస్ ఉపాధ్యక్షురాలు యండి కరీమా, సాంస్కృతిక విభాగ కన్వీనర్ శైలజ, పి సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## ఒయాసిస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు : డాక్టర్ కె జయమ్మ

చిలకలూరిపేట,జనవరి5,ప్రభాతవార్త: ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాల కాలంలో చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో, పక్క జిల్లాలలో 7 కోట్లరూపాయిలతో అనేక సేవా కార్యక్రమాలను పేద మహిళలకు, విద్యార్దులకు, యువకులకు, పాఠశాలలకు నిర్వహించినట్లు సంస్ద అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కరణం విజయలక్ష్మిలు శుక్రవారం కెజె ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియచేశారు. 11మంది సభ్యులతో ప్రారంభమైన ఈ సంస్ద నేడు 165మంది సభ్యులతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. మహిళాభివృద్ధికోసం ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నామని దానిలో భాగంగా కుట్టుమిషన్ సెంటర్‌ను ఏర్పాటుచేసి ఉచితంగా కుట్లు నేర్పించడం చేస్తున్నామని అన్నారు. నేర్చుకున్నవారికి ఉచితంగా కుట్టు మిషన్లు సంస్దనుంచి అందచేస్తున్నట్లు వారు వివరించారు. ఇప్పటివరకు 1000 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినట్లు వారు చెప్పారు. ప్రతి సంవత్సరం క్యాన్సర్ డిటెక్షన్ క్యాంపులు నిర్వహించి వారికి తగిన సూచలను సంబంధిత నిపుణుల బృందంచే చేయిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దివ్యాంగుల కోసం ఇప్పటివరకు 500 మూడుచక్రాల సైకిళ్లను అందచేశామని అన్నారు. యువతకోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటుచేసి వారికి ఎవేర్‌నెస్ ప్రత్యేక నిపుణులచే ఇవ్వడం జరిగిందని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి నిధులు ఇవ్వడంతోపాటు, విద్యార్ధులు కూర్చోవడానికి అనేక పాఠశాలలో బెంచీలు ఏర్పాటుచేయడం, స్పోర్ట్స్ కిట్స్ అందచేయడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఒక మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్ధికి చదువుకోవాడానికి ఆర్ధిక సహాయం అందిస్తూ, వారి కోర్సు పూర్తయ్యేవరకు ఒయాసిస్‌నుంచే ఆర్ధిక సహాయం అందచేస్తుమని వారు వివరించారు. ముఖ్య అతిధులుగా నరసరావుపేట యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ధనలక్ష్మి గ్రూప్ సంస్దల డైరక్టర్ పేర్నివీరనారాయణ, టెక్స్‌టైల్ అసోసియేషన్ అద్యక్షులు పెరవలి కోటిరావులు పాల్గొంటున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా 15మంది పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ, 11మంది విద్యార్ధులకు ఉపకారవేతనాలు, నలుగురు దివ్యాంగులకు మూడుచక్రాల సైకిళ్లు, ఒకరికి వైద్య ఖర్చులనిమిత్తం రూ 25వేలు, పెండ్లి ఖర్చులకోసం ఒకరికి రూ15వేలు, ఒక పేద విద్యార్ధికి తాను చదివినంతకాలం ఆర్ధిక సహాయం అందించనున్నట్లు వారు వివరించారు. ఒయాసిస్ ఆర్గనైజర్ కోలా విజయలక్ష్మి, ఒయాసిస్ సంస్ద ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మి,ఒయాసిస్ మెడికల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రత్తిపాటి ప్రవుల్లాదేవి, ఒయాసిస్ ఉపాధ్యక్షురాలు యండి కరీమా, సాంస్కృతిక విభాగ కన్వీనర్ శైలజ, పి సంధ్య తదితరులు పాల్గొనారు.



## ఆంజనేయస్వామి విగ్రహానికి పూజలు

చిలకలూరిపేట,జనవరి5,ప్రభాతవార్త: మండలంలోని గోపాలంవారిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన అభయాంజనేయస్వామి 29 అడుగుల విగ్రహ ప్రతిష్ట మహత్సవ కార్యక్రమంలో



శాసనమండలి సభ్యులు, కృష్ణ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజశేఖర్‌కు వేదాశ్వీరచనాలు అందచేశారు. అనంతరం స్వామివారి తీర్ధప్రసాదాలను రాజశేఖర్ గైకొన్నారు. రాజశేఖర్‌తో పాటు తొట్టెంపూడి శ్రీనివాసరావు, మానుకొండ బాలయ్యలు పాల్గొన్నారు.

## నరసరావుపేటను భారీ మెజార్టీతో గెలిచి సియం జగన్‌కు అందిస్తాం : ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి

నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికలలో నరసరావుపేటను భారీ మెజార్టీతో గెలిచి తమ ప్రియతమ నేత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డికి బహుమతిగా అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనకు మూడవసారి పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన సియంకు, పార్టీ అధిష్టానానికి కృతఘ్నతలుతెలిపారు. స్దానిక నియోజకవర్గంలో పార్టీలో ఎటువంటి అసంతృప్తులు, వ్యతిరేకత లేదని స్పష్టం చేసారు. ఒక కుటుంబంలో అన్నదమ్ముల మధ్య ఉండే చిన్న అభిప్రాయభేదలు వంటివి మాత్రమే తమ వద్ద ఉన్నాయని వివరించారు. వాటిని బూతద్దంలో చూడల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికలలోఅవన్నీ వదిలి పార్టీ విజయానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేస్తామని తెలిపారు. తమ ఐక్యతను ప్రతిపక్షపార్టీలు, ఎల్లో మీడియా మాత్రమే దెబ్బతీసే కుట్రలు చేస్తున్నాయని వాటిని పట్టించుకునే పరిస్దితి లేదన్నారు. తమ కార్యకర్తలే పార్టీకి బలమని, వారిని కంటికి రెప్పాల కాపాడుకుంటామని, వారి కోసం ఎల్లప్పుడు ముందు ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



## చంద్రబాబు పాలన పేద విద్యార్థులకు స్వర్ణయుగం : టిడిపి

నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త : టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు హాయం పేద విద్యార్ధులకు స్వర్ణయుగమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పారా లక్ష్మయ్యతో కలిసిఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా ఎందరికో ఉన్నత అవకాశాలు కల్పించారని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల నోటీఫికేషన్ లుఇచ్చారని గ్రూప్-1, గ్రూప్-2, సివిల్స్‌కు యువత సిద్ధమవు తున్నారని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో వెంకటపతి విద్యదీవెన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శిక్షణ తమ సంస్ద తరుపున అందిస్తున్నామని పారా లక్ష్మయ్య ఈ సందర్భంగా తెలిపారు. వినుకొండలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ తరగతులుసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకంగా పేద విద్యార్ధుల కోసం తమ సంస్ద ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ గత కొన్ని సంవత్సరాలుగా అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం మరి కొద్ది నెలలో నిర్వహిస్తున్న పరీక్షల కోసం ఈ ఏడాది తిరిగి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.8500218036 అనే నెంబర్‌కు ఫోన్ చేసి తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. శిక్షణకు సంబంధించి ఆన్‌లైన్ లింక్ తీసుకుని తమ చేయూతను పల్నాడు యువత వినియోగించుకోవాలని పారా లక్ష్మయ్య ఈ సందర్భంగా తెలిపారు.



## పట్టణంలో రూ.3వేల పెన్షన్ స్కీంను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి

నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త : ఇచ్చిన మాటకు కట్టుబడి సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెన్షన్ రూ.3వేలు అందిస్తున్నారని ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాతూరులో 27,28,31వార్డులకు సంబంధించి వైఎస్సార్ పెన్షన్ కానుకను ప్రారంభించారు. సిఎం జగన్ ప్రతి ఏడాది పెన్షన్ పెంచుకుంటూ నేటికి రూ.3వేలు అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు ఆర్దిక తోడ్పాటు అందించేందుకు, వారి ముఖంలో చిరునవ్వులు కనిపించేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు పెన్షన్‌ను అందిస్తున్నారని తెలిపారు. నేను ఉన్నాను- నేను విన్నాను అని వారికి భరోసా ఇచ్చిన విధంగా సియం మాటను నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి వాలంటీర్ ఒకటవ తేదిన ఠంచునుగా పెన్షన్ అందించటం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటిలోని పెద్దవారు ఎవరి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడకుండా పింఛను సొమ్ము ఉపయోగపడుతుందన్నారు. సియం వైఎస్ జగన్ ప్రతి ఇంటికి పెద్ద కుమారుడిగా ఈ పెన్షన్ అందిస్తున్నారని, అటువంటి ముఖ్యమంత్రికి అందరు ఎన్నికలలో మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. కార్యక్రమంలో పురపాల క సంఘ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వాగ్దేవి కళాశాలకు నాక్ బిప్లస్ గుర్తింపు

నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త : వాగ్దేవి డిగ్రీ కళాశాలకు నాక్ బి ప్లస్ గుర్తింపు లభించింది. బెంగుళూరులోని నాక్ సంస్ద ప్రధాన కార్యాలయంఈ అంశం ప్రకటించింది. బిప్లస్ గుర్తింపుకు సంబంధించిన సర్టిఫికేట్‌ను కళాశాలకు వచ్చిన్నట్లు ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ వివరాలు తెలిపారు. తమ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది అందరి కృషితో ఈగౌరవం దక్కిందన్నారు. నాగార్జున యూనివర్శిటి వైస్-ఛాన్సలర్ పి రాజశేఖర్‌ను ఈ సందర్భంగా వారు కలిసారు. యూనివర్శిటి ఆఫిలియేషన్ కళాశాల ప్రారంభించి 10సంవత్సరల లోపు నాక్ గుర్తింపు లభించటం సంతోషంగా ఉందన్నారు. అభినందన కార్యక్రమంలో డైరెక్టర్స్ రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, ఎస్ సురేష్‌బాబు, ఎం కోటేశ్వరరావులు పాల్గొన్నారు.



## విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ

నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని వైఎస్ఆర్ అండ్ వైవిఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారంవిద్యార్ధులకు విద్యాజ్యోతి పుస్తకాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. 10వ తరగతి విద్యార్దుల కొరకు ప్రత్యేకంగా ప్రభుత్వం విద్యాజ్యోతి పుస్తకాలు



అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్ధుల ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని సూచించారు. రానున్న 60రోజులలో విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏప మధుకుమార్, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, నాయకులు యన్నం రాధాకృష్ణారెడ్డి, కనక పుల్లారెడ్డి, రవీంద్రరెడ్డి, సర్పంచ్ దేశింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి అసిస్ట్ సేవలు ఎనలేనివి : వైసిపి ఇన్‌చార్జి మల్లెల

చిలకలూరిపేట,జనవరి5,ప్రభాతవార్త: సమాజాభివృద్ధికి అసిస్ట్ స్వచ్ఛందసేవాసంస్థ చేస్తున్న సేవలు నిరుపమానమని నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు అన్నారు. శుక్రవారం సుభాని నగర్‌లో అసిస్ట్, సీడ్స్‌సంస్ద సంయుక్త ఆధ్వర్యంలో ఒంటరి, నిరుపేద మహిళలైన 250మందికి రూ5లక్షలు విలువచేసే నిత్యావసర వస్తువులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని వాటిని మహిళలకు అందచేశారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ గుంటూరు, ప్రకాశం జిల్లాలలో అసిస్ట్ సంస్ద అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించిందని ఈ సందర్భంగా వివరించారు. అసిస్ట్ సంస్దతో తమ కుటుంబానికి ఎంతో మంచి అనుబంధం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, అసిస్ట్ ఆపరేషనల్ డైరక్టర్లు జాష్టి కృష్ణ హరీష్, జాష్టి విష్ణుప్రియ,మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, అసిస్ట్ సంస్ద ప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## బోయపాలెం శ్రీపార్వతిదేవి అమ్మవారి ఆలయంలో పూజలు

యడ్లపాడు,(చిలకలూరిపేట),జనవరి5,ప్రభాతవార్త: జాతీయ రహదారి ప్రక్కన యడ్లపాడు మండలం బోయపాలెం పరిధిలో వేంచేసియున్న శ్రీ పార్వతీదేవి అమ్మవారి దేవస్ధానంలోశుక్రవారం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజేష్‌నాయుడకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో విలసిల్లాలని, సుభీక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు రాజేష్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిపిలు, జడ్‌పిటిసిలు, మండలపార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



### ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొని పూజలు నిర్వహించిన రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట,జనవరి5,ప్రభాతవార్త: మండలంలోని గోపాళంవారిపాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి 29 అడుగుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాజేష్‌నాయుడుతోపాటు చిలకలూరిపేట యంపిపి దేవినేని శంకర్రావు,మండలపార్టీ అధ్యక్షుడు గుత్తా వేములయ్య, పార్టీ నాయకులు వెంగళరాయుడు, బేరింగ్ మౌలాలి, సైదావలి, శ్రీనివాసరావు, బుచ్చయ్య, సుబ్బారావు, కోటేశ్వరరావు, బాలయ్య, కోటయ్య, మహేష్ పాల్గొన్నారు.

## 7న విశాఖలో జరిగే బిసి సామాజిక చైతన్యసభకు బిసిలు తరలిరావాలి

చిలకలూరిపేట,జనవరి5,ప్రభాతవార్త: జనవరి7వతేదిన విశాఖలో జరగనున్న బిసి సామాజిక చైతన్యసభకు నియోజకవర్గంలో ఉన్న బిసిలంతా తరలిరావాలని ఓబిసి రాష్ట్ర మోర్చా సభ్యులు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, ఉమ్మడి గుంటూరుజిల్లా మాజీ అధ్యక్షలు పోట్రు పూర్ణచంద్రరావు, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి లు పిలుపు నిచ్చారు. దీనికి సంబందించిన గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, అంజిరాజు, నాగరాజు, డి పుల్లయ్య, జిపిచ్చయ్య, దేవిడ్, క్రాంతి, శ్రీలక్ష్మి, హసీనాలు పాల్గొన్నారు.



## జీరో బ్యాలెన్స్‌పై అకౌంట్



దుర్గి, జనవరి 5, ప్రభాతవార్త : జిరో బ్యాలెన్స్‌పై దుర్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అకౌంట్‌ను అందిసు_న్నట్లు సొసైటీ అధ్యక్షులు కటకం రామమోహన్‌రావు తెలిపారు. జిరో బ్యాలెన్స్ అకౌంట్‌తోనే ఎటియం సౌకర్యంతో పాటు రూ.20లతో రూ.2లక్షల ప్రమాదభీమా, రూ.436లతో జీవితభీమా సౌకర్యం కలి్పస్తున్నామన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామమోహన్ తెలిపారు.

## 12 బాడ్మింటన్ పోటీలు

దుర్గి, జనవరి 5, ప్రభాతవార్త : దుర్గి శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి తిరునాళ్ళ సందర్భంగా ఈ నెల 12న బాడ్మింటన్(షటిల్) పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటి తెలిపింది. ఉమ్మడి గుంటూర జిల్లా స్థాయిలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి తమ టీమ్‌ను ఎంట్రీ చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు తప్పనిసరని, నాకౌట్ పద్ధతిలో జరుగుతుందని ఒక జట్టులో ఆటగాడు మరోజట్టులో ఆడరాదని, ఎంపైర్‌దే తుది నిర్ణయమన్నారు. పూర్తి వివరాలకు 8688906887, 7732037881,6301693670, 7680834912 సెల్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## పలు గ్రామాల్లో గ్రామోదయం

విజయపురిసౌత్, జనవరి 5 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు మాచర్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు బూడిద మంగమ్మ అధ్యక్షతన గురజాల డివిజనల్ అభివృద్ధి అధికారి గబ్రునాయక్, జడ్పీటీసీ మల్లుస్వామి, ఎంపీడీఓ సరోజినీదేవిలు పలు గ్రామాల్లో గ్రామోదయం నిర్వహించారు. మాచర్ల మండలం నాగులవరం, బెల్లంకొండ వారిపాలెం, పెద్ద అనుపు, చెంచుకాలనీ గ్రామాల్లో ట్రాన్సాట్ వాక్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, స్టంటెడ్ చిల్డ్రన్, బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు వైద్యపరీక్షలు చేశారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ పాఠశాలల్లో పిల్లలకు అందుతున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పనితీరు, పరిశుభ్రత, మండల పరిషత్ పాఠశాలలో బంగారుతల్లి కార్డులను పరిశీలించారు. ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను సందర్శించిన అనంతరం నాగులవరం పంచాయతీ పరిధిలో ఉన్న ఐటీడీఏ పాఠశాలనఉ సందర్శించి, గిరిజనులకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ కోటేశ్వరరావు, ఐటీడీఏ ఏపీఓ రాజు, పంచాయతీరాజ్ ఏఈ సురేంద్రకుమార్, గ్రామీన నీటి సరఫరా విభాగం ఏఈ బాబునాయక్, జాతీయ గ్రామీన ఉపాధిహామీ పథకం జేఈ వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యులు ప్రవీణ్, ప్రకాష్, వ్యవసాయశాఖ సిబ్బంది, సర్పంచ్ వెంకట్రావమ్మా వెంకటేశ్వరరెడ్డి, సచివాలయం సిబ్బంది, మహిళా శిశు సంరక్షణ శాఖ అధికారిణి లీలావతి, పల్నాడు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దాసు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## చింతపల్లిలో అయోధ్య శ్రీరాములవారి శోభాయాత్ర

కారంపూడి, జనవరి 5 ప్రభాతవార్త: మండలంలోని చింతపల్లి గ్రామంలో జనార్ధనస్వామి ఆలయ అర్చకులు మారేపల్లిన్ల జగదీష్ ఆధ్వర్యంలో శ్రీరాములవారి శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రతిష్టకు ఏర్పాటు చేసిన అక్షింతలు, చిత్రపటంతో ఊరేగింపుగా అన్ని దేవాలయాల్లో పూజలు చేశారు. మంగళవాద్యాలతో, కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతి ఇంటి నుండి మహిళలు చిత్రపటం ముందు వారు పోసి, కొబ్బరికాయలు కొట్టి భక్తిభావంతో



జైశ్రీరామ్ అని ముక్తకంఠంతో శోభాయాత్ర జరిగింది. కార్యక్రమంలో ఆత్మకూరి సాంబశివరావు, ఉన్నం లక్ష్మయ్య, పంగులూరు సత్యనారాయణ,రాచకొండ నరసింహారావు, ఉన్నం భద్రయ్య, ఆత్మకూరి సాయిరాం, మహిళాభక్తులు, చింతపల్లి గ్రామ భక్తజన బృందం, గురజాల ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు అనంత నరసింహారావు, గురజాల ప్రచార ప్రముఖ బొడ్డపాటి శివప్రసాద్, కారంపూడి విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు, సభ్యులు భవిరిశెట్టి రామారావు, గుండా వెంకట ఉమామహేశ్వరరావు, గుండా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

## రోడ్లను పరిశీలించిన ఆర్అండ్బీ అధికారులు

### తక్షణమే పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్కు ఆదేశాలు

కారంపూడి, జనవరి 5 ప్రభాతవార్త: అధ్వానంగా ఉన్న తారురోడ్లను ఆర్అండ్బీ అధికారులు శుక్రవారం పరిశీలించారు. నరమాలపాడు నుండి ఒప్పిచర్ల జంక్షన్ వరకు కోటి 90 లక్షల రూపాయలు మంజూరుకాక అందుకు పనులు చేయడానికి కాంట్రాక్టర్ ససేమిరా అనడంతో కాంట్రాక్టర్తో చర్చించారు. ఆర్అండ్బీ సీఈతో మాట్లాడి నిధులు పెంచే విధంగా చూస్తామని పనులు ప్రారంభించాలని తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. 2 కోట్ల 30 లక్షలతో పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ సుముఖత వ్యక్తం చేశారు. కారంపూడి నుండి 4వ కి.మీ. వరకు 11 నుండి 15వ కి.మీ. వరకు 2 కోట్ల 10 లక్షలు మంజూరయినట్లు అధికారులు తెలిపారు. బొల్లాపల్లి మండలం జయంతి రామాపురం నుండి బొమ్మరాజుపల్లి గ్రామం వరకు రోడ్డు మరమ్మతులకు 40 లక్షలు మంజూరయినట్లు తెలిపారు. తారురోడ్ల నిర్మాణ పనులను శరవేగంగా ప్రారంభించి ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడకుండా చూస్తామని తెలిపారు. రోడ్లను ఆర్అండ్బీ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ రాజానాయక్, డీఈ గోపీకృష్ణలు పరిశీలించారు.



## ఘనంగా వైకాపా నేత చిలుకూరి జన్మదినోత్సవం

కారంపూడి, జనవరి 5 ప్రభాతవార్త: వైఎస్సార్సీపీ మండల యువనేత చిలుకూరి చంద్రశేఖరరెడ్డి జన్మదినోత్సవ వేడుక శుక్రవారం మండల కేంద్రమైన కారంపూడిలోని ఇందిరానగర్ కాలనీలో ఘనంగా జరిగింది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైకాపా యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల ఆధ్వర్యంలో యువనాయకుడిగా ఎదిగారు. కార్యక్రమంలో వైకాపా నేతలు చిలుకూరి రవీంద్రరెడ్డి, రాజేష్, గుండుబోయిన శివ, దినకర్, రామావతు జాన్పాల్, బుడెసా, చల్లా నాని, అంజిరెడ్డి, దస్తగిరి, దేగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేయడమే తమకు తెలిసిన నైజం

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: అభివృద్ధి చేయడమే తమకు తెలిసిన నైజమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం నూతన కార్యాలయ భవనానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ తనను నమ్మి నియోజకవర్గ ప్రజలు గెలిపించారని, నియోజకవర్గాన్ని అని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా పనిచేస్తున్నానన్నారు. భావనారాయణస్వామి దేవాలయంలో కార్యాలయం, వంట గదులు, హోమశాలలు, కళ్యాణమండపాలు శిథిలావస్థకు చేరి తొలగించాలని అనేక పర్యాయాలు సంబంధిత అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే తన వంతుగా దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం వద్ద నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేయలేని అభివృద్ధిని తాను చేస్తున్నందువల్ల తమపై లేనిపోని నిందలు వేస్తున్నారని, అయినప్పటికీ వాటిని పట్టించుకోనని, అభివృద్ధి అనే ఆయుధంతోనే వారికి సమాధానం చెప్తానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నట్లు చెప్పారు. కార్యాలయ భవనానికి రూ.45లక్షలు నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో భవనం సుందరంగా రూపుదిద్దుకొంటుందని చెప్పారు. దాతలు కూడా ముందుకు వచ్చి దేవాలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, ఎండోమెంట్ ఎఈ రేటూరి చక్రధరరావు, కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు, వ్యవసాయ మార్కెట్యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దానరి నారాయణరావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము),ఆకుల రామమోహన్, పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ తదితరులున్నారు.



## ప్రయాణికులు ఆర్టీసిని ఆదరించాలి

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: ప్రయాణీకులు ఆర్టీసిని ఆదరించాలని డిపో మేనేజర్ కోరారు. స్థానిక డిపో ఆవరణలో శుక్రవారం వివిధ రూట్లలో తిరుగుతున్న బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకులకు లక్కీడిప్ నిర్వహించారు. నెలలో రెండుసార్లు ఈ విధంగా లక్కీడిప్ తీసి విజేతలకు బహుమతులు అందజేస్తున్నారు. అందులో భాగంగా పొన్నూరు-నిజాంపట్నం, పొన్నూరు-తెనాలి, పొన్నూరు-వటిచెరుకూరు మార్గాలలో తిరిగే బస్సులలో ఈ లక్కీడిప్ నిర్వహించారు. అందులో భాగంగా విజేతలైన షేక్ అఫ్రిన్, డి.రమేష్, ఆర్.శ్యామల విజేతలుగా నిలిచారు. వీరికి వరుసగా డిపో మేనేజర్ టి.అజితకుమారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్యారేజీ సిబ్బంది, బహుమతి దాతలు జమీల్ అహ్మద్ తదితరులున్నారు.



## రోటరీక్లబ్ భవన నిర్మాణానికి భూమిపూజ

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న రోటరీక్లబ్కు ఇప్పటి వరకు కార్యాలయం లేకపోవడంతో భవన నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చేందుకు నిడుబ్రోలుకు చెందిన అయినంపూడి శ్రీనివాసరావు దంపతులు ముందుకు వచ్చారు. దీంతో శుక్రవారం రోటరీక్లబ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్లు వేర్వేరుగా వచ్చి కొబ్బరికాయ కొట్టి రోటరీ నిర్వాహకులను అభినందించారు. రోటరీక్లబ్ నిర్మాణం ఇన్నేళ్ళ తర్వాత నిర్మాణం చేసుకోవడం శుభపరిణామమని పలువురు ప్రశంసించారు. స్థలాన్ని ఇచ్చేందుకు ముందుకొచ్చిన దాతలను, భవన నిర్మాణానికి ముందుకు వచ్చిన పలువురు దాతలను రోటరీక్లబ్ నిర్వాహకులు అభినందించారు. కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, యాసం వీరయ్య, నారాయణం మేఘనాథ్, పాములపాటి రవీంద్రనాథ్, కొత్తమాసు రామకృష్ణ, డాక్టర్ రవి రాకేష్దేవ్ పాల్గొన్నారు.



## పేదలకు రక్ష జగనన్న సురక్ష: కిలారి

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: పేదలకు రక్ష జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పేదలకు వారి ఇంటి వద్దే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్యులు గ్రామానికే వచ్చి అనారోగ్యంగా ఉన్నవారిని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి సేవలు అందిస్తారన్నారు. మొదటి విడతలో ఎంతో మందికి ఈ సేవలు అందించడం జరిగిందన్నారు. దీని ద్వారా అనారోగ్యంతో బాధపడేవారి యొక్క పూర్తి సమాచారం వైద్యశాఖాధికారుల వద్ద ఉంటుందన్నారు. దీని వల్ల ఏదైనా అత్యవసర సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. అర్హులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కిలారి కోరారు. అనంతరం పులువురికి ఉచితంగా కళ్ళజోళ్ళను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇక్కుర్తి మల్లికార్జునరావు, వ్యవసాయ మార్కెట్యార్డు చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య తదితరులున్నారు.





## పలువురి మృతికి సంతాపం

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: పట్టణంలోని 21వ వార్డుకు చెందిన ప్రసాద్ సెల్ పాయింట్ అధినేత మునగాల ప్రసాద్ తండ్రి మునగాల శ్రీహరి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శ్రీహరి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. అదే విధంగా 14వ వార్డుకు చెందిన టిడిపి యువ నాయకుడు నూర్ బాషా సాయికుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సాయికుమార్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎద్దు సోంబాబు, పొన్నగంటి వాసు, ఉప్పలపాటి శ్రీనివాసరావు, మండ్రు శంకరయ్య, గాలిబ్, నల్లపాటి ఆనంద్, బండ్లమూడి బాబూరావు, లక్ష్మీనారాయణచౌదరి, తదితరులున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

బాపట్ల,జనవరి5,ప్రభాతవార్త : సమాన పనికి సమాన వేతనం ఇచ్చి పారిశుద్య కార్మికులందరికి పర్మినెంట్ చేయాలని ఎఐటియూసి రా ష్ట్ర డిపూ ్యటీ సెక్రటరీ బందేలు రవికుమార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద తమన్యాయమైన కోర్కెలు పరిష్కరించాలంటూ గత మూడు రోజులుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో శుక్రవారం వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సె క్రటరీ రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి పదే పదే నా ఎస్సీలు,ఎసీ ్టలు,నా బీసిలు ,నా మైనార్టీలు అనే సిఎంఎస్సీలు, ఎస్టీలు,బీసి, మైనార్టీలు ఉండే పారిశుధ్యకార్మికులను విస్మరించడం విచారకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్య కార్మికులు తమన్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ దశల వారిగా ధర్నా కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. పారిశుధ్య కార్మికులు సమస్యలు పరిష ్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డివి సుబ్బారావు, ఏఐటియూఐసి వర్కింగ్ ప్రిసిడెంట్ కోటి దాసు, సెక్రటరీ డి.మాల్యాద్రి, సి.అంకమ్మరావు, ఎన్ సత్యవతి, జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీ దళాయి దుర్గారావు, ట్రెజరర్ సాల్మన్, శారద, పద్మావతి, నాగమణి, గోపమ్మ, లక్ష్మి, ఎలిజబెత్రాణి, ములక అంకాలు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలి

బాపట్ల,జనవరి5,ప్రభాతవార్త : జిల్లాలో సార్వత్రిక ప్రక్రియను నిర్వహించడానికి సిద ్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్,పి.రంజిత్బాష తెలిపారు. స్థానికజిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నోడల్ అధికారులకు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నోడల్ అధికారులు ఎన్నికలనిర్వహణ పై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. నోడల్ అఫీసులకు ఇచ్చిన బాధ్యతలు తెలుసుకుని ఎన్నికల సంఘం నిబందన మేరకు పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి కెటాయించిన నోడల్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నిలకు నిర్వహించడానికి అవసరమైన పోలీసు సిబ్బ ందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, అదనపు ఎస్పీ పి.మహేష్, ఆర్అండ్బి ఎస్ సి శ్రీనివాస్, గనుల శాఖ ఎడి రాజేష్కుమార్, డిఎఫ్ ఓ మాధవనాయుడు, మత్స్యశాఖ ఎడి సైదా, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసి బస్సు బాధిత కుటుంబాలకు నగదు చెక్కులు పంపిణీ

బాపట్ల,జనవరి5,ప్రభాతవార్త : విజయవాడ ఎన్టీఆర్ ఆర్టీసీ బస్టాండ్లో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటనలో మృతి చెందినకుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నగదు విడుదలైందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఇటీవల విజయవాడ అర్టీసి బస్టాండ్లో జరిగిన ప్రమాధంలో జిల్లాలోని ఇరువురు వ్యక్తులు మృతి చెందారన్నారు. అ కుంటుంబాలకు రూ.20లక్షలు నగదును మంజూరుచేస్తూ రాష్ట్రముఖ్యమ ంత్రి కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. అ మేరకు బాదిత కుటుంబ సభ్యులకు చెక్కురూపంలో నగదును కలెక్టర్ అందజేసారు. చీరాలకు చెందిన 45 ఏళ్ళ మౌటాని కుమారిమృతి చెందగా అమె కుమారుడుమౌటాని కిషోర్ బాబు కు రూ.10 లక్షల నగదును అందించారు. అదే విదంగా జె పంగులూరు మండలానికి చెందిన ఏడు నెలల కాటి ఝాన్సీ రాణి కి రూ.10లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏవో కె.గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా పభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు

బాపట్ల,జనవరి5,ప్రభాతవార్త : ప్రజల్లో వైసిపి ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైందని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వేగేశననరేంద్రవర్మ అన్నారు.



మండల పరిదిలోని మురుగుంట పాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అద్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట నాబాట కార్యక్రమాన్ని శుక్రవారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వం పతనమవుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో మురుగొండ పాడు గ్రామంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలుకూడా జరగలేదన్నారు. కాని తెలుగుదేశం ప్రభుత్వంలో రోడ్లు వేసి అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత కొన్ని రోజల క్రితం గ్రామంలో విష జ్వరాలు వచ్చి ప్రజలు ఇబ్బ ందులు పడ్డారు కానివైసిపి ప్రభుత్వం కనీసం వారిని పట్టించుకోలేదన్నారు. ప్రజల్లో మార్పువచ్చిందిని కచ్చితంగా రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అందరికి అండగా ఉంటానని మురుగొండపాడు గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన

### --బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్

మంగళగిరి, జనవరి 5,ప్రభాతవార్త : రేవేంద్రపాడు గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఇంటి నిర్మాణానికి ముందుకొచ్చి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి వీరి గురించి తెలుసుకొని గత కొన్ని నెలలుగా వారి కుటుంబానికి సరిపడా సరుకుల విజయా చారిటబుల్ ట్రస్ట్ కాగితాల స్వాతి, మాజి ఉప సర్పంచ్ మాదు నాగ దుర్గల ద్వారా అందిస్తూ వచ్చారు. నిలువనీడ లేక జోరు వానలో సైతం ప్లెక్సీల మాటున నివాసముంటున్న రేవేంద్రపాడు గ్రామంలో ఊరు చివరగల వైఎస్సార్ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న సమాన్ కుమారి అనే పేరుగల ఒక వితంతువు కాళ్ళు చేతులు సరిగాలేని దివ్యాంగులైన ఇద్దరు కుమార్తెలు సమాన్ కోటమ్మ సమాన్ కోటేశ్వరీ కుటుంబం దీనస్థితిలో ఉందని తెలుసుకున్న బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ వారికి నిత్యావసర సరుకులను ప్రతినెలా అందిస్తున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ నెలలో వచ్చిన తుఫానులో వారికి సరైన ఇల్లు లేక ప్లెక్సీ బ్యానర్ల పాకలో గులకరాళ్ళ మీద చాపలు వేసుకొని పడుకోవడం బ్యానర్లను ఇంటికప్పులాగా వేసుకొని మొన్న వచ్చిన తుఫాన్లో నీళ్ళు కారుతూ ఉంటే వాళ్ళు పడిన అవస్థలు చూసి చలించిపోయిన పారేపల్లి మహేష్ ఒక నెలలోగా మంచి ఇల్లు కట్టిస్తానని మాట ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ శుక్రవారం ఆ నిరుపేద కుటుంబానికి ఇచ్చిన హామీ మేరకు పక్కా ఇల్లు కటి ్టంచడం కోసం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, తన తల్లిదండ్రులైన పారేపల్లి రామకృష్ణ, విజయలక్ష్మీ దంపతుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ సమాజం కోసం తపనబడే పారేపల్లి దివ్యాంగులైన ఈ కుటుంబాన్ని దత్తత తీసుకోవడమే కాకుండా ఇల్లు కట్టించడం తన మంచిమనస్సుకు తార్కాణం అని పేర్కొన్నారు. అదేవిధంగా తాను కూడా ఈ కుటుంబానికి అవసరమైన సాయం చేస్తానని మాట ఇచ్చారు. పారేపల్లి మహేష్ తలి ్లదండ్రులు, పారేపల్లి మాట్లాడుతూ బొందిలి కులస్థులు అనగా పాతగుడ్డలు అమ్ముకుంటూ జీవనం సాగించే వారని, గత 30ఏళ్ళుగా భోజనాల్లో విస్తర్లు ఎత్తుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరిద ్దరే కాక దివ్యాంగురాలైన ఇంకొక కూతురు మూడు నెలల క్రితం అనారోగ్య కారణంగా చనిపోయిందని తెలిపారు. కొద్దిగా అవిటితనం ఉన్న కొడుకు కుటుంబభారం తాను ఒక్కడే భరించలేక తన భార్యను, ముగ్గురు పిల్లలను సాకలేక ఆమె భర్త బలవంతపు మరణం చెందాడు. అతని భార య సమాన్ మారెమ్మ అనే పేరుగల ఈ ఇంటికోడలు కుటుంబ భారం మొత్తాన్ని తన భుజాల మీద వేసుకొని పొలం పనులు, కూలి పనులు చేసుకుంటూ వీరందర్ని పోషించకుంటూ వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబ భారం మొత్తం భుజాన వేసుకున్న కోడలు సమాన్ మారెమ్మను అభినందించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, ఉడతా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్, ఆలా శివాజీ, మండ్రు సత్యనారాయణ, ఎనుముల నరసింహారావు, అలా సాంబయ్య, జంజనం వరప్రసాద్, బాలాజీ గొడ్డెలగల జయలక్ష్మీ, దానబోయిన సునీత, మున్నంగి ప్రమీల ఉయ్యూరు రాజేశ్వరీ, చొప్పర శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





## వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, జనవరి 5 ప్రభాతవార్తః పట్టణంలోని వార్డుల్లో వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 28వ వార్డులో రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సైడ్ డ్రెయిన్, వాటర్ ప్లాంట్ను ఆయన ప్రారంభించారు. వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కేకు వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ వార్డుల్లో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పట్టణాభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలంతా సుఖంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్మోహన్రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, పోలూరి నరసింహారావు, బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, సుభానిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీకి ఎక్స్పైరీ డేట్ దగ్గర పడింది: డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, జనవరి 5 ప్రభాతవార్తః వైసీపీ పాలనకు ఎక్స్పైరీ డేట్ దగ్గర పడిందని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ మరింత పుంజుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫలితాలను తారుమారు చేసే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. వైసీపీ నుంచి భారీగా వలసలు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటికే చాలా మంది మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు తమతో టచ్లో ఉన్నారన్నారు. ఏప్రిల్లో వైసీపీ ఎక్స్పైరీ పూర్తి కావడం ఖాయమని, ఇది తెలుసుకున్న వైసీపీ నేతలు భారీ వలసలకు సమాయత్తమవుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం హస్తగతం చేసుకునే స్థాయిలో ఉందన్నారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేఖ వర్గాలు ఇండియా పేరుతో ఐకమత్యంతో బీజేపీకి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆయన వెంట షేక్ బాబు, వంగపాటి నాగరాజు, వజీర్ తదితరులు ఉన్నారు.




## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాచర్ల, జనవరి 5 ప్రభాతవార్తః మున్సిపల్ కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని లారీ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. కార్మికుల పట్టణంలో నిర్వహిస్తున్న సమ్మెకు శుక్రవారం యూనియన్ నేతలు సంఘీబావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లు అమలయ్యే వరకు మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేత శివ, అబ్రహం లింకన్, బాబు, అన్నమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, జనవరి 5 ప్రభాతవార్తః పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో శుక్రవారం నిర్వహించిన వైఎస్ఆర్ పెన్షన్ కానుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవ్వాతాత, అక్కాచెల్లెమ్మల మోములో ఆనందం చూసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పెన్షన్ పెంపుదల చేశారన్నారు. ఇకపై పెన్షన్ రూ. 3 వేలు అందించనున్నట్లు చెప్పారు. అన్ని వర్గాలకు సమన్యాయం కల్పిస్తూ అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ముందుకు సాగిపోతున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు సంక్షేమ పథకాల అమలులో తన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని గెలిపించి మరోమారు జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ చింతా శివరామయ్య, బాలునాయక్, నారాయణరెడ్డి, సర్పంచ్ బలిగొడుగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ రంగుల రంగవల్లిక: సంక్రాంతి ముగ్గుల పోటీలు

మంగళగిరి, జనవరి 5,ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 13వ తేది శనివారం ఉదయం 8గంటలకు ముగ్గులపోటీలు నిర్వహించ నున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు అందె రేవంత్ శుక్రవారం రోటరీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో తెలిపారు. మంగళగిరి టిడ్కో గృహాల ప్రాంగణంలో నిర్వహించే ఈ పోటీల్లో మంగళగిరి, పరిసర గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతితోపాటు 6కన్సోలేషన్ బహుమతులు గెలుచుకోవచ్చని మరియు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి అందజేయబడుతుందని కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు 7995256609 లేదా 9948211176 నంబర ్లకు ఫోన్చేసి తమపేరు నమోదు చేసుకోవచ్చని ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు మాత్రమే ఈ పోటీలకు అనుమతించబడతారని, స్పాట్ రిజిస్ట్రేషన్ ఉండదని కార్యక్రమానికి చైర్పర్సన్గా వ్యవహరిస్తున్న ధనలక్ష్మీ తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి నూతలపాటి వెంకటేశ్వరరావు, చార్టర్ ప్రెసిడెంట్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, డైరెక్టర్లు అందె మురళీమోహన్రావు, బట్టు వెంకటేశ్వరరావు, కాపరౌతు సుందరయ్య, జొన్నాదుల భిక్షారావు తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్పై ఆశ కలిగించాలి

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు అధ్యాపకులుగా, కౌన్సిలర్లుగా వారికి భవిష్యత్ మీద ఆశ కలిగించాలని ఐఎన్ఎల్పీ(ఇంటర్నేషనల్ న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామ్) ప్రెసిడెంట్ విశేష్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని సోషల్ సైన్సెస్ అండ్ హుమానిటీస్, అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్, ఐక్యూఏసి, ఏపిప




ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో ఎంపవరింగ్ త్రూ ప్రివెన్షన్ - ప్రొఫెషనల్ ట్రైనింగ్ ఆన్ లైఫ్ సేవింగ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై మూడురోజుల పాటు అధ్యాపకులకు, కౌన్సిలర్లకు నిర్వహించే వర్క్షాప్ను ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశేష్ మాట్లాడుతూ అధ్యాపకులుగా మీరందరూ విద్యార్థులను ఎప్పుడు కూడా సరికొత్తగా ఆలోచించే విధంగా ప్రోత్సహించాలన్నారు. తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించేటప్పుడు అధికార గర్వం కన్నా ప్రజాస్వామిక దృక్పథం ప్రధానమన్నారు. విద్యార్థులు ధైర్యంతో ముందుకు సాగితే జీవితంలో ఏదైనా సాధించగలరని నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో ఏపిఏఐ నేషనల్ వర్కిగ్ ప్రెసిడెంట్ క్రిష్ణ, భరత్, డాక్టర్ జి. రాజేశ్వరరావు, రవి భార్గవ్, ఎంపి జానకిరామ్, పీవివి ప్రసాద్, వీసి పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'నా సామిరంగ' నుంచి 'దేవుడే తన చేతిలో'..

కింగ్ నాగార్జున మోస్ట్ అవైటెడ్ అట్రాక్షన్ నా సామిరంగ.. కోసం ఆస్కార్ అవార్డు విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు.. మొదటి పాట మెలొడీడియస్ చార్ట్‌బస్టర్ అయితే, టైటిల్ నంబర్ ఉన్న రెండో సాంగ్ మ్యాసీగా అలరించింది.. శుక్రవారం మూడవ సింగిల్ 'దేవుడే తన చేతిలో'.. పాటను విడుదల చేశారు. నాగార్జునన, అల్లరి నరేష్ మధ్య ఉన్న స్నేహం గురించి హృదయాన్ని హత్తుకునే పాట ఇది. విజువల్స్ చిన్నప్పటి నుంచి వారి బంధాన్ని



చూపుతున్నారు.. వారి ప్రయాణం మనసుని కదిలించేలా ఉంది.. వారి బంధం చాలా బలంగా ఉంది.. ఎంఎం కీరవాణి రాసిన సాహిత్యం స్నేహం గురించి గొప్పగా చెబుతుంది.. శాండిల్య పిసాపాటి అద్భుతంగా ఆలపించారు. నాగార్జున, అల్లరి నరేష్ కెమిస్ట్రీ బాగుంది.. నాగార్జున సరసన ఆశికా రంగనాద్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రాజ్‌తరుణ్, మిర్నా మీనన్ , రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాసా చిట్టూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది..

**వెంకటేష్‌గారి 75వ చిత్రం సైంధవ్ నిర్మించే అవకాశం రావటం నా అదృష్టమని ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి అన్నారు.. విక్టరీ వెంకటేష్, 75వ చిత్రం సైంధవ్. శైలేస్ కొలను దర్శకత్వం వహించారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు మంచి స్పందన అందుకున్నాయి.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రం జనవరి 13న విడుదల కానుంది. ఈనేపథ్యలో నిర్మాత వెంకట్ బోయనపల్లి మీడియాతో మాట్లాడారు.**

## ఇదంతా డెస్టినీ అని వెంకటేష్ అన్నారు...



**సైంధవ్ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

వెంకటేష్‌గారు నాకు ఇష్టమైన హీరో. నానిగారితో శ్యామ్ సింగరాయ్ సినిమా చేస్తునన సమయంలో శైలేష్ కొలను హిట్ ట్రైలర్ చూశారు.. అది నాకు నాని గారికి చాలా నచ్చింది. అప్పటికే నాకు శైలేష్‌తో పరిచయం ఉంది... వెంకటేష్ గారితో కలసి సినిమా చేస్తే బావుంటుందని అనుకున్నాం... శైలేష్ వెంకటేష్‌గారికి కలిశారు. వాళ్లిద్దరి వేవ్ లెంగ్త్ చక్కగా కలిసింది.. కథ వెంకటేష్‌గారికి నచ్చింది.. 24 గంటల్లో ప్రాజెక్టు ఒకే అవ్వటం నాకు సర్‌ప్రైజ్‌గా అన్పించింది...

**వెంకటేష్ 75వ చిత్రమని మీకు ముందే తెలుసా?**

వెంకటేష్ గారితో కలిసి పనిచేయాలని నా కోరిక.. దర్శకుడు శైలేష్ ఒక్కడే వెళ్లి ప్రాజెక్టు ఒకే చేయించుకుని వచ్చాడు.. ఈ విషయంలో క్రెడిట్ అతనికే దక్కుతుంది.. ఇది వెంకటేష్‌గారి 75వ చిత్రమని తెలుసు.. అయితే ఆయన ఒప్పకుంటారా? లేదా? అనేది తెలీదు.. మా ప్రయత్నం మేం చేశాం... ఇదే విషయం వెంకటేష్‌గారికి చెప్పాను.. ఇదంతా డెస్టినీ అని వెంకటేష్‌గారు అన్నారు.

**సంక్రాంతికి ఫ్యామిలీ కథలు రావటం వేరు.. ఇలాంటి యాక్షన్ కథలు రావటం అరుదు కదా?**

సైంధవ్ చూస్తున్నపుడు అందులోని అద్భుతమైన ఎమోషన్ కన్నీళ్లు తెప్పిస్తుంది.. సినిమా చూసి బయటకు వస్తున్నపుడు ప్రేక్షకుడి కళ్లల్లో గొప్ప భావోద్వేగంతో కూడిన కంటతడి కన్పిస్తుంది... సైంధవ్ న్యూఏజ్ యాక్షన్‌తోపాటు మంచి ఫ్యామిలీ సినిమా.

**వెంకటేష్ ప్రమోషన్స్‌లో కాలేజీ ఈవెంట్స్‌కి హాజరవ్వటం ఎలా అన్పించింది?**

వెంకటేష్‌గారు చాలా సరదాగా ఉంటారు. సినిమా కంటెంట్ పట్ల చాలా ఆనందంగా ఉన్నారు.. ఆయన సహజంగానే చాలా యాక్టివ్‌గా ఉంటారు. ప్రమోషనల్ ఈవెంట్స్‌ను చాలా ఎంజాయ్ చేస్తూ చేశారు.

**మీ చిత్రాల్లో మ్యూజిక్‌ను కొంచెం డిఫరెంట్‌గా ప్రయత్నిస్తున్నారు కదా.?**

ఏదైనా సబ్జెక్ట్‌ను బట్టి ఉంటుంది.. శ్యామ్ సింగరాయ్‌కి సాఫ్ట్ మ్యూజిక్ కావాలి... మిక్కీజే మేయర్ చక్కని మ్యూజిక్ ఇచ్చారు.. సైంధవ్ యాక్షన్, ఎమోషన్ లార్జర్‌గా ఉంటాయి.. సంతోష్ నారాయణ్ చాలా అద్భుతంగా చేశాడు.

**వెంకీ 75 వేడుక ఆలోచన ఎవరిది?**

ఇది రానా గారి ఆలోచన.. సినిమా మొదలుపెట్టినపుడు స్పెషల్ చేయాలని అనుకున్నాం.. రానాగారు వేడుక ఆలోచన చెప్పారు.. ఆ క్రెడిట్ రానా గారికి దక్కుతుంది..

**వెంకటేష్, నానితో కలిసి మల్టీస్టార్ చేయాలనే ఆలోచనలో ఉన్నారని విన్నాం?**

అవునండి.. వెంకటేష్‌గారు, నానిగారు నాకు ఇష్టమైన హీరోలు.. ఇద్దరితో విడివిడిగా సినిమాలు చేశాను. వారిద్దరితో మల్టీస్టారర్ మూవీ చేయాలనేది నా డ్రీమ్.. నేను చేయాలని ప్రయత్నిస్తా.. ఎవరు చేసినా ఎంజాయ్ చేస్తారు.

# రవితేజచే 'లవ్ మౌళి' ఆడియో



సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత లవ్ మౌళిగా సరికొత్తగాప్రేక్షకులను పలకరించబోతున్నారు. విభిన్నమైన వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంరద దర్శకుడు.. వైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్లతో కలిసి సి స్పేస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తోపాటు ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి ..సాంగ్ మంచి స్పందన రాబట్టుకుంది.. ఈ ప్రమోషనల్ కంటెంట్‌లో నవదీప్ డిఫరెంట్‌గా కన్పించటంతోపాటు ఈసినిమా నవదీప్2.0గా అభిమానులు వర్ణిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం ఆడియో జూక్ బాక్స్‌ను మాస్ మహారాజా రవితేజ విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు.. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో పాటలను వినూత్నంగా విడుదల చేశారు.. ఈసినిమాలోని పాటలను ఎవరైతే పాడారో, వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించారు. వారిచేతులమీదుగానే విడుదల చేయించారు.. అనంతరం పాటలన్నీ కలిసి ఉన్న జూక్‌బాక్స్‌ను రవితేజ సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. నవదీప్ మాట్లాడుతూ, రవితేజగారి చేతులమీదుగా పాటలు విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు.. నా ఆలోచన విధానానికి నేనుచేయాలనుకుంటున్న సినిమాలకు లవ్ మౌళి దగ్గరగా అన్పించిందన్నారు.. కార్యక్రమంలో నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.



న్యూ ఫొటో షూట్
నభా నటేష్

# విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప'తో అవ్రామ్ మంచు ఎంట్రీ

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టుగా రాబోతున్న కన్నప్ప చిత్రం మీదున్న అంచనాలు గురించి అందరికీ తెలిసిందే.. న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుని ఇటీవల ఇండియాకు వచ్చింది టీం.. తాజాగా ఈచిత్రం నుంచి మరో అప్‌డేట్‌ను ఇచ్చారు.. ఇపుడు మంచు ఫ్యామిలీ నుంచి మూడోతరం కూడ కన్నప్పలో నటిస్తున్నారు. మోహన్‌బాబు వారసుడిగా విష్ణు మంచు రాగా, విష్ణు మంచు వారసత్వంగా అవ్రామ్ మంచు కన్నప్పతో ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.



విష్ణు మంచు తన ఐదేళ్ల కుమారుడు అవ్రామ్ సినిమా రంగ ప్రవేశాన్ని అద్భుతమైన దృశ్యకావ్యమైన కన్నప్పతో మొదలుపెట్టారు. న్యూజిలాండ్‌లో సుందరమైన ప్రకృతి దృశ్యాల నడుమ 90 రోజులు నిర్విరామంగా షూటింగ్ చేసిన సంగతి తెలిసిందే. అవ్రామ్ పాత్రకు కన్నప్పలో ఎంతో ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది.. తన కొడుకు ఇలా సినీ ఎంట్రా ఇస్తుండటంపై విష్ణు మంచు స్పందించారు.. ఈ కన్నప్ప సినిమాకు నా జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. నా కొడుకు అవ్రామ్ కీలక పాత్రలో నటించటం చాలా గర్వకారణం. ఇది కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు.. ఇది మా కుటుంబం యొక్క మూడు తరాల కలయికతో వస్తున్న అరుదైన చిత్రం అంటూ పేర్కొన్నారు.

# ఈతరాన్ని మెప్పించే 'శ్రీరంగనీతులు'

యువతరం భావోద్వేగాలతో సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంట్‌ఫై చేసుకునే కథలతో, సహజగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి.. సరిగ్గా అలాంటి సినిమానే శ్రీరంగ నీతులు.. ఈచిత్రం టీజర్ చూసిన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇదే ఫీల్ కలుగుతుంది.. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ఆహ్లాదకరమై పాత్ర చెప్పే మాటలతో ప్రారంభమైన టీజర్ ఎంతో నాచరుల్‌గా అన్పించే సంభాషణలతో సన్నివేశాలతో ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కొనసాగుతుంది.. విభిన్నమైన పాత్రలతో వైవిధ్యమైన సినిమాలతో సినిమాలు చేస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, కార్తీక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్, ముఖ్య తారలుగా రూపొందుతున్న ఈచిత్రానికి ప్రవీణ్‌కుమార్ దర్శకుడు.. రాధాని ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. చిత్రీకరణ పూర్తిచేసు కుంది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలను తెలిపారు.. ఈతరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్ ఏవిధంగా ఉంటున్నాయి. అనేది ఈచిత్రంలో ఉండే పాత్రల ద్వారా చూస్తామన్నారు.. ఆసక్తికర కథ, కథనాలు ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తాయన్నారు.



# మురళీమోహన్‌చే 'రేవు' టీజర్

ఆధిపత్యం కోసం ఆశ పుట్టిన ప్రతిచోటా చిన్నదో పెద్దదో ఒక యుద్ధమైతే జరగాల్సిందే.. అలాంటి యుద్ధాలు నిత్యకృత్యంగా జరిగే జాలర్ల జీవిత నేపథ్యంలో రూపొందిన యాక్షన్ కల్ట్ ఫిలిం రేవు.. సముద్రంలోని మత్స్య సందప మీద అధిపత్యం కోసం జరిగే పోరాటాన్ని చాలా వాస్తవికంగా తెరకెక్కించిన యువ దర్శకుడు హరినాథ్ పులిచర్లను మనస్ఫూర్తిగా అభినందించారు ప్రముఖ నిర్మాత , సీనియర్ నటుడు మురళీమోహన్.. ఎఆర్‌ఫిలిం టీం , విజయ టాకీస్ సంయుక్త నిర్మాణంలో రూపొందిన రేవు చిత్రం పోస్టర్, టీజర్‌ను మురళీమోహన్ చేతులమీదుగా ఆవిష్కరించారు.. ఈసందర్భంగా యూనిట్‌ను అభినందించారు.. చేపల వేటయే జీవనోపాధి అయిన జాలర్ల జీవిత నేపథ్యంలో రూపొందిన చిత్రమన్నారు.. ఈచిత్రా న్ని చాలా రియలిస్టిక్‌గా తీశారన్నారు.. కొత్తవాళ్లందరూ చక్కగా నటించిన చిత్రమిదని అన్నారు.. చిన్న సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు హరినాథ్ తదితరులు మాట్లాడారు. ఈచిత్రాన్ని ఫిబ్రవరి మొదటివారంలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈచిత్రంలో హీరోగా వంశీరాం, హీరోయిన్‌గా స్వాతి భీమ్‌రెడ్డి నటించారు.



# గోపీచంద్ 'భీమా' టీజర్

స్టార్ హీరో గోపీచంద్, యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... మేకర్స్ టీజర్ విడుదల చేసి ప్రమోషన్స్‌ని కిక్‌స్టార్ట్‌చేశారు.. ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష తెలుగు డెబ్యు చేస్తున్న ఈచిత్రాన్ని శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత... అనే భగవద్గీత శ్లోకాల పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభం అవుతుంది... ఈ రాక్షసుల్ని వేటాడే బ్రహ్మ రాక్షసుడు వచ్చాడ్రా.. అని బ్యాక్‌గ్రౌండ్లఓ వాయిస్ వినిపిస్తుంది.. ఆ తర్వాత ఎద్దుపై కూర్చొని మ్యాసివ్, వైల్డ్ అవతార్‌లో



గోపీచంద్ పరిచయం అయ్యారు.. టీజర్ ఓపెనింగ్ ఆధ్మాత్మిక కంటెంట్‌తో మునులు, దుష్ట శక్తులు కన్పి స్తాయి. గోపీచంద్ పోలీసు అవతార్‌లో మాచోగా కన్పించారు.. ఖాకీలో పవర్ ప్యాక్డ్ లుక్‌లో గోపీచంద్‌ను చూడటం అభిమానులకు, మాస్‌కు పండగ.. టీజర్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. హర్ష తన అద్భుతమైన టేకింగ్‌తో ఆకట్టుకున్నాడు.. ప్రియభవానీ శంకర్, మాళవిక శర్మ ఈసినిమాలో హీరోయిన్లుగా నటించారు..

# సత్యభామ: భారీ షెడ్యూల్ కంప్లీట్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌రోల్‌లో నటిసు_న్న చిత్రం సత్యభామ.. ఈచిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీసు ఆఫీసర్ పాత్రలో నటిస్తోంది.. సత్యభామ చిత్రానిన అవురమ్ ఆర్ట్స్ పతాకం పై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కపల్లి నిర్మిస్తున్నారు.. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ, స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు.. గత నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపు కుందీ సినిమా.. సత్యభామ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేశారు. 35రోజులపాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీక రణ 90 శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో హ్యూజ్ యాక్షన్ సీన్స్ చేసింది కాజల్... ఫైట్‌మాస్టర్ సుబ్బు ఆధ్వర్యంలో ఈ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించారు.. కాజల్ గతంలో ఎపుడూ కన్పించని యాక్షన్ మోడ్‌లో సత్యభామలో కన్పించబోతోంది.. కాజల్ ఎక్కువగా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులను కంప్లీట్ చేశారు.. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణ అవుతాయని టీమ్ నమ్ముతోంది.. సత్యభామ బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయబోతున్నారు.



# శివ కందుకూరి 'భూతద్ధం భాస్కర్ నారాయణ'

శివ కందుకూరి హీరోగా భూతద్ధం భాస్కర్ నారాయణ సినిమా రూపొందింది.. స్నేహాల , శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఈసినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి స్పందన వచ్చింది.. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది.. న్యూఏజ్ స్టార్ కంపోజర్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందిం చారు. ఈచిత్రం నుంచి టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీచరణ్ పాకాల స్వరపరిచి స్వయంగా పాడిన ఈ పాట చాలా క్యాచీగా ఉంది.. పురుషోత్తం రాజ్, సురేష్ బనిశెట్టి రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టరైజేషన్‌ను ఆకట్టు కునేలా ప్రజెంట్ చేశాయి.. పాటలో విజువల్స్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉన్నాయి.. ఫిబ్రవరిలో ఈచిత్రాన్ని విఉడదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



# ఫిబ్రవరిలో 'గేమ్ ఆన్'

గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన చిత్రం గేమ్ ఆన్.. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి నిర్మించారు..




ఈచిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈసందర భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లా డారు.. గేమ్ ఆన్ చిత్రం సెన్సార్ కార్యక్రమా లు పూర్తిచేసుకుందని తెలిపారు.. విడుదల చేసిన రెండు పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు.. త్వరలో మిగతా పాటలు, ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాను ఫిబ్రవరి 2న విడుదల చేయనున్నట్టు తెలిపారు.. గీతానంద్ ఈచిత్రంతో హీరోగా నెక్ట్స్ లెవల్‌కు వెళ్తాడన్న నమ్మకం ఉందన్నా రు. అలాగే నేహా సోలంకి తన అందంతో పాటు అభినయంతో ఆకట్టుకుంటుందన్నారు. దర్శకుడు దయానంద్ కథ చెప్పిన దానికన్నా కూడ ఈచిత్రా న్ని అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు.. సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. న్యూఏజ్ కథతో ఈచిత్రం రాబోతోందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, ఈచిత్రంలో పాత్రలన్నీ గ్రేషేడ్‌లో ఉంటాయన్నారు.. ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. తన జీవితాన్ని చాలించుకునే ఓ వ్యక్తి రియల్ టైమ్ సైకలాజికల్ గేమ్‌లోకి ఎలా ప్రవేశించాడు.. గేమ్‌లోని టాస్క్‌ను ఎలా స్వీకరిం చాడు... అసలు ఆ గేమ్ ఎంచుకోవటానికి కారణం ఏంటి? ఈ గేమ్ ఎవరు ఆడిస్తున్నారు.. అనే అంశాలతో గేమ్ ఆన్ సినిమా తెరకెక్కిందని తెలిపారు.. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయన్నారు.




## పవార్ మనవడి సంస్థలో ఇడి సోదాలు

**ముంబయి,జనవరి 5:** మనీ లాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ మనవడికి చెందిన సంస్థలో శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. పవార్ మనవడు రోహిత్ పవార్‌కు చెందిన బారామతి ఆగ్రో,అనుబంధ సంస్థల్లో తనిఖీలు జరిగాయి. మహారాష్ట్ర స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు కుంభకోణంలో మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా భారామతి, పుణె, ఔరంగాబాద్, అమరా వతితో సహా దాదాపు ఆరు ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగాయి. రోహిత్ పవార్.. శరద్ పవార్ సోదరుడి మనవడు. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు పలు ఇడీ సమన్లు ఇచ్చిన నేపథ్యంలో శరద్ పవార్ ఆయనకు మద్దతు పలికారు. విపక్షాలను అణచివేసేందుకు దర్యాప్తు సంస్థలను భాజీపా దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. అప్ అధినేతను ప్రజలు ఓటేసి ఎన్నుకున్నారన్నారు. ఇప్పటికే ఆప్‌నేతలు జైల్లో ఉన్నారని, కేజ్రీవాల్‌ను కూడా అరెస్టు చేసేందుకు చర్యలు ప్రారంభించారని దుయ్యబట్టారు. బీజేపీ హిట్లరా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి

**వాషింగ్టన్, జనవరి 5:** కాలిఫోర్నియా హేవార్డ్‌లోని హిందూ ఆలయంపై దాడి జరిగింది. స్థానిక షేరావలి (దుర్గాదేవి) ఆలయంపై కొందరు దుండగులు, ఖలిస్థానీకి మద్దతుగా, భారత్‌కు వ్యతిరేకంగా రాతలురాశాలు. ఈ విషయాన్ని ది హిందూ అమెరికన్ ఫెడరేషన్ (హెచ్‌ఎఎఫ్) ‘ఎక్స్’లో పేర్కొంది. బే ఏరియాలోని మరో హిందూ ఆలయంపై ఖలిస్థానీ మద్దతు రాతలు




రాశాలు. హేవార్డ్‌లోని ది విజయస్ షేరావలి ఆలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రెండు వారాల క్రితం స్వామి నారాయణ్ ఆలయపంఐ దాడి, వారం క్రితం శివ్‌దుర్గ ఆలయంలో దొంగతనం తర్వాత ఇప్పుడీ ఘటన చోటు చేసుకొంది. ఆలయ పెద్దలతో, స్థానిక పోలీసులతో హెచ్‌ఎఎఫ్ టచ్‌లో ఉంది’ అని పేర్కొంది. ఖలిస్థానీల నుంచి ముప్పు పెరుగుతుండడంతో సెక్యూరిటీ కెమెరాలు, అలారమ్ బెల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని హెచ్‌ఎఎఫ్ పేర్కొంది. అమెరికాలోని ఆలయ పెద్దలు హిందూ అమెరికన్ టెంపుల్ సేఫ్టీ గైడ్‌ను చూడాలని సూచించింది. అక్టోబర్‌లో కాలిఫోర్నియాలోని శాక్రమెంటో నగరం పార్క్‌వే ప్రాంతంలో ఉన్న ఓం రాధా కృష్ణా మందిరంలో హుండీ చోరీకి గురైంది. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, ఆరుగురు దుండగులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు.



## మావోరి తెగ భాషలో ప్రసంగించి అదరగొట్టిన మహిళా ఎంపి

**వెల్లింగ్టన్, జనవరి 5:** న్యూజిలాండ్‌లో మావోరి తెగకు చెందిన 21 ఏళ్ల మహిళా ఎంపి హనా రాహితి మైపి క్లార్క్ తొలిసారి ఇటీవల పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 170 యేళ్ల న్యూజిలాండ్ పార్లమెంట్ చరిత్రలో అతిపిన్న వయసులో ఎంపికైన నేతగా ఆమె రికార్డు క్రియేట్ చేశారు. గత యేడాది అక్టోబరులో జరిగిన ఎన్నికల్లో ఆమె పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. హౌరకి వైకాటో స్థానం నుంచి ఆమె గెలుపొందారు. న్యూజిలాండ్ స్థానిక తెగ మావోరిల గురించి మైపిక్లార్క్ చాన్నాళ్ల నుంచి పోరాటం చేస్తున్నారు. అయితే పార్లమెంట్‌లో తొలి ప్రసంగం చేసిన మైపిక్లార్క్ మావోరి భాషలో మాట్లాడారు. భావోద్వేగానికి లోనైన ఆమె చాలలా ఆవేశపూరితంగా మావోరి స్వరాన్ని వినిపించారు. మీ కోసం చస్తా.. కానీ మీ కోసం కూడా జీవిస్తాను అని ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నారు. మావోరిలో తమ భాషలో మాట్లాడుతుంటే ఎలాంటి సంకేతాలు ఇస్తారో.. అలా ఆమె పార్లమెంట్‌లో మాట్లాడుతూ అందర్నీ ఆకర్షించారు. అక్లాండ్, హామిల్టన్ మధ్య ఉన్న చిన్న పట్టణం హంట్లే ఆమె సొంత ఊరు. అక్కడ మావోరి కమ్యూనిటీ గార్డెన్ నడిపిస్తోంది. మొక్కల పెంపకంపై చిన్నారులను ఆమె ఎడ్యుకేట్ చేస్తోంది. చంద్రమానం క్యాలెండర్ ప్రకారం మావోరిలు గార్డెనింగ్ చేస్తుంటారు. మావోరి తెగ ప్రజల స్వరాన్ని పట్టించుకోవాలని ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నారు.


# జైల్లోని తమిళనాడు మంత్రికి సుప్రీంలో ఊరట

**న్యూఢిల్లీ,జనవరి 5:** మనీలాండరింగ్ కేసుతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసిన తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. బాలాజీని మంత్రి పదవి నుంచి తప్పించాలంటూ ఓ సామాజిక కార్యకర్త దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం శుక్రవారం కొట్టివేసింది. తమిళనాడు ముఖ్యమంత్రి అనుమతి లేకుండా రాష్ట్ర కేబినెట్ నుంచి తొలగించడం కుదరదని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. పోర్ట్‌ఫోలియో లేని బాలాజీని మంత్రిగా కొనసాగాలా వద్దా అనేది ముఖ్యమంత్రే నిర్ణయిస్తారని చెబుతూ ఇంతకు ముందు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం సమర్థించింది. ఒక మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు ఉందా?లేదా? అనే విషయాన్ని హైకోర్టు పరిగణలోకి తీసుకుంటుంది. అంతే గానీ సంబంధిత వ్యక్తిగా కొనసాగాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే బాధ్యతను ముఖ్యమంత్రికి వదిలివే



స్తుంది అని జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. మద్రాస్ హైకోర్టు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నామని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. గతంలో మద్రాస్ హైకోర్టు తీర్పును సామాజిక కార్యకర్త ఎంఎల్ రవి సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. మనీలాండరింగ్ కేసులో బాలాజీని దర్యాప్తు సంస్థ ఇడి అరెస్టు చేసినప్పటికీ.. ఆయన తమిళనాడు ప్రభుత్వంలో పోర్ట్‌ఫోలియోలేని మంత్రిగా కొనసాగడంపై అభ్యంతరం వ్యక్తం చేశారాయన. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ప్రజా ప్రాతినిధ్య ప్రకారం కూడా క్రిమినల్ ప్రాసిక్యూషన్ పెండింగ్‌లో ఉన్న వ్యక్తిని మంత్రి పదవిని నిర్వహించకుండా నిరోధించలేదని, కేవలం అతడు దోషిగా తేలితే మాత్రమే ఆ పదవికి అనర్హుడిగా గుర్తిస్తారని కోర్టు ప్రస్తావించింది. ఎంఎల్‌రవి పిటిషన్‌ను తోసిపుచ్చింది. కాగా మనీ లాండరింగ్ కేసులో సింథిల్ బాలాజీని ఇడి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యూడీషల్ కస్టడీలో ఉన్నారు. అయితే ఆయన అనారోగ్యం బారిన పడటంతో మంత్రి సెంథిల్ బాలజీని బెయిల్‌పై బయటకు తీసుకొచ్చేందుకు న్యాయవాదులు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. హైకోర్టు, సుప్రీం కోర్టులోనూ సెంథిల్‌కు బెయిల్ దక్కలేదు.

## అంతరిక్షంలో పిఒఇఎం-3 పనితీరును పరీక్షించిన ఇస్రో



అంతరిక్షంలో కృత్రిమ కక్ష్య కోసం ప్రయోగించిన పిఓఇఎం3

**శ్రీహరికోట (తడ), జనవరి 5 ప్రభాతవార్త:** ఈ నెల 1న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ద్వారా ప్రయోగించిన ఉపగ్రహాల శ్రేణి అక్కడ కృత్రిమ కక్ష్య ఏర్పాటు చేసుకున్న వైనాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు పరీక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఇస్రో ఒక ప్రకటన చేసింది. ఎక్స్‌పో శాట్ ఉపగ్రహంతో పాటు మరో తొమ్మిది మినీ పేలోడ్లను ఆ రాకెట్ ద్వారా ప్రయోగించారు. రాకెట్ శీర్ష భాగంలోని నాలుగో దశలో ఉన్న ద్రవ ఇంధనాన్ని మండిస్తూ ఈ దశను కిందికి దించారు. ఇక్కడ కక్ష్య వేదిక, ఇతర సాంకేతిక అంశాలను ద్రవ ఇంధనం ఎంత మిగిలి ఉందన్న దానిని కూడా శాస్త్రవేత్తలు పరీక్షించారు. ఫ్యూయల్ సెల్ ఫ్లైట్ సామర్థ్యంతో మిషన్లను శక్తివంతం చేయడం, నీటిని మాత్రమే విడుదల చేయడం ఈ ఇంధన ఘట్టాలు అంతరిక్ష ఆవాసాలలో భవిష్యత్‌లో విద్యుత్ ఉత్పత్తికి గల అవకాశాలను కూడా పరిశీలించారు. పిఒఇఎం3 ప్లాట్‌ఫారంపై అయాన్ సెల్స్ యొక్క పరికరాన్ని ఇస్రో విజయవంతంగా ప్రదర్శించింది.

బ్యాటరీ మార్స్ పొదుపుతో సెల్‌లు భవిష్యత్‌లో స్పేస్ మరియు గ్రౌండ్ అప్లికేషన్లను తేలికగా మరింత సమర్థవంతంగా చేయడానికి అనుసంధానం చేశారు. మొత్తంమీద అంతరిక్షంలో కూడా ఇస్రో సామర్థ్యం ఈ విధంగా కృత్రిమ స్టేషన్ల వంటివి ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి పరిశోధనలు చేయడానికి అవకాశాలకు మరింత దగ్గరైంది.

## ఖతర్‌లో భారతీయులకు జైలుశిక్ష: అప్పీలుకు 60 రోజుల గడువు

**ఖతర్, జనవరి 5:** ఖతర్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టైన 8మంది భారత నేవీ మాజీ ఉద్యోగులకు మరింత ఊరట లభించింది. వీరికి విధించిన మరణశిక్షను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చింది. తాజాగా దీనిపై కూడా అప్పీలు చేసుకోవడానికి 60 రోజుల వ్యవధిని ఇచ్చినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు. ‘ఎనిమిది మంది భారతీయుల పిటిషన్‌పై డిసెంబరు 28న అక్కడి కోర్ట్ ఆఫ్ అప్పీల్ తీర్పునిచ్చింది. వారి మరణశిక్ష రద్దు చేసి జైలు శిక్షగా మార్చింది. మా న్యాయ బృందానికి తీర్పు కాపీ అందిది. మరణశిక్షను రద్దు చేసిన విషయాన్ని మాత్రం నేను కచ్చితంగా చెప్పగలను. మిగిలిన అంశాలు రహస్యం. ఈ సందర్భంగా కోర్టు భారత న్యాయ సహాయ బృందాలకు 60 రోజుల గడువు ఇచ్చింది. ఈ లోగా జైలు శిక్షపై కూడా అప్పీలు చేసుకోవచ్చని పేర్కొంది. ఈ అప్పీలు ఖతర్ అత్యున్నత న్యాయస్థానం ఎదుట విచారణకు వస్తుంది’ అని వివరించారు. ఇక మరణశిక్ష రద్దు చేసిన నాటి నుంచి ఈ 60



రోజుల గడువు మొదలైందని పేర్కొన్నారు. 8 మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతర్ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ఠ్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. వీరిపై గూఢచర్యం ఆరోపణలున్నాయని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. దాదాపు రెండు నెలల తర్వాత అతికష్టం మీద భారత దౌత్య సిబ్బందితో కలిసే అవకాశం వీరికి కల్పించారు. 2023 మార్చి దాకా వారిపై నేరాభియోగాలనూ వెల్లడించలేదు. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు, మూడుసార్లు మాత్రమే విచారణ జరిపింది. వారిపై ఉన్న అభియోగాలతో ఏకీభవిస్తూ మరణశిక్షను ఖరారు చేసింది. ఈ కేసు వివరాలపై ఇటు మన విదేశాంగ శాఖ, అటు ఖతర్ ప్రభుత్వం మౌనం వహించాయి. మరోవైపు భారత్ దౌత్య, న్యాయ మార్గాల్లో తీవ్రంగా ప్రయత్నించి కొంత సఫలీకృతమైంది. గల్ఫ్ దేశమైన ఖతర్‌లో లక్షల సంఖ్యలో భారతీయులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారు. భారత్ పెద్ద ఎత్తున ఎల్‌ఎన్‌జిని అక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. దోహాకు గణనీయంగా ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ ఒకటి. ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలపై గతంలో సౌదీ, యుఎఇ, బహ్రెయిన్, ఈజిప్ట్ దేశాలు ఖతర్‌కు దారితీసే జల, వాయు, భూమార్గాలను దిగ్బంధించాయి. ఆ కష్ట సమయంలో కూడా మనదేశం నిర్మాణ సామగ్రి, ఆహార సరఫరాలో దోహాకు లోటు చేయలేదు. ఇరుదేశాల మధ్య రక్షణ సహకార రంగ ఒప్పందాలున్నాయి.

## అగ్రరాజ్య హెచ్చరికలు బేఖాతరు.. ఎర్రసముద్రంలో ఆగని హౌతీ దాడులు



**వాషింగ్టన్, జనవరి 5:** అగ్రరాజ్యం అమెరికా సహా 12 దేశాలు చేసిన హెచ్చరికలను హౌతీ రెబల్స్ బేఖాతరు చేశారు. ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలను మరింత పెంచే దుందుడుకు చర్యలకు పాల్పడ్డారు. పేలుడు పదార్థాలతో కూడిన ఓ డ్రోన్ బోట్‌ను పేల్చివేశారు. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదు. ఎర్రసముద్రంలో సరకు రవాణా నౌకలపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హౌతీ రెబల్స్‌కు అమెరికా సహా 12 దేశాలు బుధవారమే హెచ్చరికలు జారీచేశాయి. ఈ అక్రమ దాడులకు వెంటనే ముగింపు పలకాలని సూచించాయి. ఒక ప్రకటన విడుదల చేశాయి. ఈ ప్రకటనపై బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్ తదితర దేశాలు సంతకాలు చేశాయి. ఇది జరిగిన ఒక రోజు వ్యవధిలోనే హౌతీలు మరో దాడికి పాల్పడడం విశేషం. సముద్రంలో దాదాపు 80 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకెళ్లి, నౌకల రవాణాతో రద్దీగా ఉండే ప్రాంతంలో గురువారం డ్రోన్ బోట్ పేలిపోయిందని పశ్చిమాసియాలో అమెరికా నావికాదళాలకు నేతృత్వం వహిస్తున్న వైస్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తెలిపారు. ఆ సమయంలో కొన్ని మైళ్ల దూరంలో వాణిజ్య, అమెరికా నేవీకి చెందిన నౌకలు ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు హౌతీలు ఎర్రసముద్రంలో 25 దాడులకు పాల్పడ్డట్లు కూపర్ వెల్లడించారు. దీంతో నౌకలకు రక్షణగా గత నెల అమెరికా సహా మరికొన్ని దేశాలు కలిసి ఆపరేషన్ ‘ప్రాస్పెరిటీ గార్డియన్’ చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దీంట్లో 22 దేశాలు భాగస్వామ్యమైనట్లు తెలిపారు. రెండు క్రూజ్ క్షిపణులు, ఆరు ‘యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణులు’, 11 డ్రోన్లను కూల్చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతానికైతే యెమెన్‌లోని హౌతీ స్థావరాలపై దాడి చేసే ఉద్దేశం లేదని చెప్పారు. ఆపరేషన్ ప్రాస్పెరిటీ కేవలం రక్షణాత్మక చర్యల కోసమే ఏర్పాటైందని వివరించారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో అమెరికా ప్రతినిధి మాట్లాడుతూ ఎర్రసముద్రంలో హౌతీల దాడులు తీవ్ర దశకు చేరుకున్నట్లు తాము భావిస్తున్నామని తెలిపారు. యెమెన్‌లో అత్యధిక భూభాగంపై పట్టున్న హౌతీలు 2023 నవంబరు 19 నుంచి ఎర్ర సముద్రంలో దాడులకు పాల్పడుతున్న విషయం విదితమే. గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యను నిరసిస్తూ వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీంతో పలు నౌకలు తమ మార్గాలను మార్చుకున్నాయి. ఫలితంగా రవాణా ఖర్చులు భారమవుతున్నాయి.

# సిజెఐ ముందు రెండు విస్కీ బాటిళ్లు..



**న్యూఢిల్లీ, జనవరి 5:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ముందు రెండు విస్కీ బాటిల్స్ ఉంచారు. ఇది చూసిన ఆయన గట్టిగా నవ్వారు. ఈ బాటిల్స్ మీరు తెచ్చారా? అని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగీని ప్రశ్నించారు. రెండు మద్యం కంపెనీల మధ్య ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన వివాదానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన జెకె ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ ‘లండన్ ప్రైడ్’ పేరుతో మద్యం తయారు చేస్తోంది. అయితే తమ కంపెనీ ‘బ్లెండర్స్ ప్రైడ్’ ట్రేడ్‌మార్క్ ‘ఇంపీరియల్ బ్లూ’ బాటిల్ రూపాన్ని జెకె ఎంటర్‌ప్రైజెస్‌పై తాత్కాలికంగా నిషేధం విధించాలని మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కాగా, మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై పెర్నోడ్ కంపెనీ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. సిజెఐ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం దీనిపై శుక్రవారం విచారణ జరిపింది. రెండు ఉత్పత్తులను కోర్టులోకి తీసుకురావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగీ, ధర్మాసన్నా అభ్యర్థించారు. అనంతరం రెండు మద్యం బాటిళ్లను తన టేబుల్‌పై ఉంచి వాదనలు వినిపించారు. మరోవైపు సుప్రీం కోర్టులో రెండు విస్కీబాటిల్స్ చూసిన సిజెఐ చంద్రచూడ్ బిగ్గరగా నవ్వారు. ‘ఈ సీసాలు మీతోపాటు తీసుకు వచ్చారా?’ అని సీనియర్ న్యాయ వాది ముకుల్‌ను అడిగారు. అవునని బదులిచ్చిన ఆయన రెండు ఉత్పత్తుల మధ్య సారూప్యతను చూపించడానికి వాటిని తెచ్చినట్లు చెప్పారు. ఈ కేసులో ట్రేడ్ మార్క్ ఉల్లంఘన ఎలా జరిగిందో అన్నది ఆయన వివరించారు. దీంతో గతంలో ఇలాంటి తరహా కేసువిచారణ గురించి సిజెఐ చంద్రచూడ్ ప్రస్తావించారు.

కాగా, వాదనల తర్వాత మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్టే విధించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అనంతరం ఈ బాటిల్స్ తీసుకెళతారా? అని సీనియర్ న్యాయవాది ముకుల్ సరదాగా అడిగారు. దీనికి ఆయన నవ్వుతూ ‘ఎస్ ప్లీజ్’ అని అన్నారు.

## రోజుకో మలుపు తిరుగుతున్న డికె శివకుమార్ సిబిఐ కేసు



**బెంగళూరు, జనవరి 5:** కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ అక్రమాస్తుల కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. కేసువిచారణ కోసం గత బిజెపి ప్రభుత్వం హయాంలో సిబిఐకి ఇచ్చిన సమ్మతిని సిఎం సిద్ధరాయమ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఇలా ఉపసంహరించుకోవడం చెల్లదని సిబిఐ తాజాగా హై హైకోర్టును ఆశ్రయిం చింది. దీంతో ఈ కేసు వ్యవహారం మరింత రసకందాయకంలో పడింది. సిబిఐ వేసిన పిటిషన్లపై హైకోర్టు విచారించనుంది. ఈ విచా రణలో కోర్టు తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెల కొంది. దీనిపై స్పందించిన డిప్యూటీ సిఎం డికె సిబిఐకి హైకోర్టులో తమ ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని తెలిపారు. కాగా డికె శివకుమార్ అక్రమాస్తుల కేసులో సిద్ధరామయ్య ప్రభుత్వం సమ్మతి ఉపసంహరించుకోవడంఅనైతికం అని ప్రతిపక్ష బిజెపి, జెడిఎస్‌లు దుమ్మెత్తి పోస్తున్నాయి. అడ్వకేట్ జనరల్ అభిప్రాయం రాకముందే డికె శివకుమార్ కేసువిచారణ కోసం గత బిజెపి ప్రభు త్వం సమ్మతిఇచ్చిందని, ఇదిచెల్లనందునే తాము సమ్మతి ఉపసంహరించుకున్నామనిసిద్ధరామయ్య సమర్థించుకుంటున్నారు.



## రాజస్థాన్ సిఎంకు ఎనిమిది మంత్రిత్వశాఖలు డిప్యూటీలకు సైతం కేబినెట్‌లో సింహభాగమే

**జైపూర్, జనవరి 5:** రాజస్థాన్ కేబినెట్ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ ఏకంగా తనవద్ద ఎనిమిది మంత్రిత్వశాఖలను ఎవ్వరికీ కేటాయించకుండా తనవద్దనే ఉంచుకున్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటయిన 15రోజుల తర్వాత కేబినెట్ విస్తరణ జరిగింది. హోంమంత్రిత్వశాఖతో సహా ఎనిమిదిశాఖలు ఇంకా ఎవ్వరికీ కేటాయించలేదు. ఎక్కువమంది నాయకులు మొదటిసారి మంత్రిపదవులు అలంకరించారు. పోర్టుఫోలియోలు కూడా ప్రకటించారు. డిప్యూటి ముఖ్యమంత్రి దియా కుమారికి ఆర్థికశాఖ, పర్యాటక, ప్రజాపనుల శాఖను కేటాయించారు. జైపూర్ పూర్వపు రాజవంశానికి చెందిన ఆమె మంత్రివర్గంలో కీలకశాఖలు చేజిక్కించుకున్నారు. మరో డిప్యూటి ప్రేమ్‌చంద్ భైర్వాకు ఆరుశాఖలు కేటాయించారు. విద్యాశాఖ, రవాణాశాఖ, ఆయుర్వేదం కూడా వీటిలో ఉన్నాయి. కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే అయిన రాజ్యవర్ధన్ రాథోర్‌కు పరిశ్రమలు ఇచ్చారు. గజేంద్రసింగ్ ఇంసార్‌కు ఆరోగ్యశాఖను ఇచ్చారు. కోటనుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన మదన్ దిలావర్‌కు విద్యాశాఖను కేటాయించారు. దిలావర్ ఎక్కువగా ఆర్ ఎస్‌ఎస్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు.

## దక్షిణ కొరియా ద్వీపం దిశగా కిమ్ దళాల భారీ కాల్పులు!

**ప్యాంగ్యాంగ్, జనవరి 5:** ఉత్తర కొరియా భారీ కవ్వింపు చర్యకు పాల్పడింది. ఈ సారి ఏకంగా దక్షిణ కొరియా ద్వీపమైన యొన్పియోంగ్‌పై వందల సంఖ్య శతఘ్ని గుండ్లను పేల్చింది. ఈ విషయాన్ని దక్షిణకొరియా సైనిక వర్గాలు ధ్రువీకరించాయి. ఆ ద్వీపంలోని ప్రజలు తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీచేశాయి. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్యలో ఉత్తర కొరియా దాదాపు 20 శతఘ్ని గుండ్లను ఈ ద్వీపం దిశగా పేల్చింది. కాకపోతే, అవి దక్షిణ కొరియా భూభాగానికి చేరలేదు. మధ్యలోనే సముద్రంలోని బఫర్ జోన్‌లో పడిపోయాయి. దీనిపై దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్స్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు తమ దేశ పౌరులు, సైనిక సిబ్బందికి ఎటువంటి హానీ జరగలేదన్నారు. ఉత్తరకొరియా చర్యలు ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతకు ముప్పుగా మారాయన్నారు. 2010లో ఉత్తరకొరియా ఈ ద్వీపంపై జరిపిన కాల్పుల్లో నలుగురు చనిపోయారు. అంతేకాకుండా గత రెండేళ్లుగా వరుసగా క్షిపణి పరీక్షలు చేస్తూ సియోల్‌ను కవ్విస్తోంది. వీటిల్లో కొన్నింటి శకలాలు దక్షిణకొరియా సముద్ర జలాల్లో పడ్డాయి. అమెరికా, దక్షిణ కొరియా దేశాలు కవ్విస్తే, వాటిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్న ఇటీవలే సైన్యానికి పిలుపునిచ్చారు. ఇక నుంచి దక్షిణకొరియాతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండవని తేల్చేశారు. ముఖ్యంగా అమెరికా వైపు నుంచి వచ్చే ముప్పును కాచుకొని ఉండాలని ఆయన సూచించారు. వాషింగ్టన్, సియోల్ సైనిక ఘర్షణకు ప్రయత్నిస్తే, మా వద్ద ఉన్న అణ్వాయుధాలు కూడా వాడడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు.

ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే కిమ్ చిన్న కుమార్తె తదుపరి వారసురాలిగా నియమితులయ్యే అవకాశముందని దక్షిణ కొరియా నిఘా సంస్థ వెల్లడించింది.



## కుప్పకూలిన అమెరికా వాయుసేన విమానం

**వాషింగ్‌టన్,జనవరి 5:** అమెరికా వాయుసేనకు చెందిన యుద్ధవిమానం కుప్పకూలింది. శిక్షణ కార్యకలాపాల సమయంలో దక్షిణ డకోటాలోని ఎల్స్‌వర్త్ వాయుసేన స్థావరం సమీపంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. బాంబర్‌పై నియంత్రణ కోల్పోవడంతో అప్పటికే నలుగురు సిబ్బంది సురక్షితంగా బయటకు వచ్చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఆ సమయంలో దట్టమన పొగమంచు ఉంది. ఈ ఘటనలపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. అమెరికా వాయుసేనకు చెందిన ఏకైక సూపర్ సానిక్ బాంబర్ 1985లో దీన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 40వరకు వినియోగంలో ఉన్నట్లు సమాచారం.

ఇటీవల అనేక భద్రతా సమస్య కారణంగా ఈ యుద్ధ విమానాల కార్యకలాపాలను పలుమార్లు నిలిపివేశారు. మరోవైపు అమెరికా సైనిక విమానాలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. గతేడాది నవంబరులో ఓస్ప్రే విమానం జపాన్ తీరంలో కూలింది. ఎనిమిది మంది మంది మృతి చెందారు. అంతకు ముందు ఆగస్టులో ఒకే వారంలో రెండు వేర్వేరు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మొత్తం నలుగురు మరణించారు.

## 15 మంది భారతీయులున్న మరో నౌక హైజాక్

**న్యూఢిల్లీ,జనవరి 5:** హిందూ మహాసముద్రంలో మరో నౌక హైజాక్‌కు గురైంది. సోమాలియ తీరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. లైబీరియా జెండాతో ఉన్న ఈ నౌకలో దాదాపు 15 మంది భారతీయ సిబ్బంది ఉన్నట్లు అధికారులను వార్తలు వెలువడ్డాయి. ఈ ఘటన గురించి సమాచారం అందిన వెంటనే భారత నౌకాదళం స్పందించింది. ఈ హైజాకింగ్ గురించి యూకే మారిటైమ్ ఏజెన్సీకి నౌక సందేశం పంపింది. గుర్తుతెలియని సాయుధులు నౌకలోకి అక్రమంగా ప్రవేశించారని అందులో పేర్కొంది. వెంటనే స్పందించిన భారత నౌకాదళం నౌక గమనాన్ని సునిశితంగా పరిశీలిస్తోంది. సముద్ర తీర గస్తీ కోసం కేటాయించిన ఐఎస్‌ఎస్ చెన్నైను రంగంలోకి దించింది. దీంతోపాటు ఎయిర్‌క్రాఫ్ట్‌ను పంపింది. ప్రస్తుతం నౌకలోని సిబ్బందితో కమ్యూనికేషన్ ఏర్పడిందని అధికారులు తెలిపారు. వారు సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ ఎర్రసముద్రంలో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగుతున్న విషం తెలిసిందే. ఇటీవల కాలంలో హిందూ మహాసముద్రంలో ఈ ఘటనలు పెరుగుతున్నాయి. కొద్దిరోజుల క్రితం భారత్‌కు వస్తున్న ఓ వాణిజ్య నౌకపై గుజరాత్ తీరంలో డ్రోన్ దాడి జరిగింది. సమాచారం అందుకున్న భారత నేవి. వెంటనే ‘ఐసీజీఎస్ విక్రమ్‌ను రంగంలో దించి సహాయక చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదం నుంచి నౌకలోని 20 మంది భారతీయులు సహా సిబ్బంది అంతా సురక్షితంగా బయటపడ్డారని భారత నౌకదళం వెల్లడించింది.

## రాజ్యసభకు ఆప్ నేత స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ,జనవరి 5:** ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్వాతి మలివాల్ రాజ్యసభకు వెళ్లనున్నారు. ఆమెను ఎగువ సభకు నామినేట్ చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు ఈశాన్య రాష్ట్రం సిక్కింలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు జనవరి 19న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు ముగ్గురు అభ్యర్థులను ఆమ్ ఆద్మీపార్టీ నామి నేట్ చేసింది. ఇందులో ఒకరు ఢిల్లీ మహిళా కమిషనర్ ఛైర్‌పర్సన్ స్వాతి మలావాల్ ఆమెను తమ అభ్యర్థిగా నామినేట్ చేస్తున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ శుక్రవారం వెల్లడించింది. ఢిల్లీలోని మూడు రాజ్యసభ స్థానాలకు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు సంజయ్ సింగ్, సుశీల్ కుమార్ గుప్తా. నారాయణ్ దాస్ గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరి ఆరేళ్ల పదవికాలం ఈ నెల 27తో ముగియనుంది. దీంతో వీటికి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ క్రమంలో సంజయ్ సింగ్, నారాయణ్ దాస్ గుప్తాను వరుసగా రెండోసారి నామినేట్ చేస్తున్నట్లు ఆప్ తెలిపింది. ఇక, సుశీల్ కుమార్ గుప్తా.. ఈ ఏడాది చివర్లో జరగబోయే హరియాణా అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించాలని నిర్ణయించుకోవడంతో ఆ స్థానంలో స్వాతి మలివాల్‌ను పార్టీ ఎంపిక చేసింది. ఆమెను రాజ్యసభకు నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. సంజయ్ సింగ్ ప్రస్తుతం మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. దీంతో తాను రెండోసారి రాజ్యసభకు వెళ్లేందుకు వీలుగా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనామినేషన్ పత్రాలపై సంతకం చేసేందుకు తనను అనుమతించేలా జైలు అధికారులను అదేశించాలని కోరారు. ఇందుకు కోర్టు అంగీకరించింది. ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ జనవరి 2వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. 9వ తేదీలోగా నామి నేషన్ పత్రాలు దాఖలు చేయాలి. ఈ నెల19న ఎన్నికలు జరుగనున్నాయి.



# బంగారు పుష్పాలతో అభిషేకాలు బంగారు చీరతో అలంకరణ

**శ్రీకాళహస్తి,జనవరి 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్య పూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వ హించటం ఆన వాయితి. ఈ నేపథ్యం లో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

నిత్యోత్సవం భక్తులకు సంబరం:

శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

ఎనలేని మధురానుభూతి:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

# భక్తిప్రపత్తులతో కొనసాగుతున్న భవానీ దీక్ష విరమణలు

## - దుర్గమ్మకు వెండి త్రిశూలం విరాళం



**ఇంద్రకీలాద్రి, జనవరి 5, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తజనం స్మరించే జై దుర్గ నామంతో బెజవాడ నగరం మార్మోగింది. శుక్రవారం మూడవ రోజు భవానీ మాల విరమణలు భక్తిప్రపత్తులతో కొనసాగాయి. పెద్దఎత్తున భవానీలు జైదుర్గా శరణుఘోషతో తరలివచ్చారు. ఇఓ కెఎస్ రామారావు ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలన్నింటిని కలియ తిరుగుతూ భక్తులకందుతున్న సౌకర్యాలను పరిశీలిస్తూ ఎక్కడికక్కడ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. , దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టేఏర్పాట్లు, ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కెఎస్ రామారావు స్వయంగా పరిశీలించారు. క్యూలైన్లు పరిశీలిస్తున్న ఇఓ భక్తులతో ముచ్చటిస్తూ వారికందుతున్న సౌకర్యాలపై తెలుసుకుని ఎప్పటికప్పుడు ఏఇఒలతో, సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. ఇవో కేశఖండనశాల, రైల్వేస్టేషన్‌లోని ప్రసాదం కౌంటరు పరిశీలించారు. అక్కడి సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు.

- లడ్డూపోటు పరిశీలన :

భవానీ మాల విరమణలకు వస్తున్న భక్తజనానికి అందజేసే లడ్డూ ప్రసాదం తయారుచేసే పోటును శుక్రవారం చైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా లడ్డూ తయారీ దినుసులు ఏమేర, ఏ ఏ పాళ్ళు కలుపుతున్నారో పరిశీలించారు.

- దుర్గమ్మకు వెండి త్రిశూలం వితరణ:

అమ్మలగన్న అమ్మ దుర్గమ్మకు శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన ములగాడ విజయలక్ష్మి, చిట్టబ్బాయి పేరిట వారి కుటుంబ సభ్యులు 1 కెజి బరువు గాల వెండి త్రిశూలాన్ని విరాళంగ అందజేశారు. దాతలతో పాటు సినీనటి పడాల కళ్యాణి పాల్గొనగా వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి, తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- రెండో రోజు 80 వేలమంది భక్తులకు దర్శనం:

ఇక భవానీ దీక్షలు విరమణలు ప్రారంభమయిన బుధవారం రెండోరోజు సుమారు 80 వేలమంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు ఇఓ కెఎస్ రామారావు మీడియాకు శుక్రవారం నాడు వెల్లడించారు. మొదటిరోజు 3.97లక్షల లడ్డూ ప్రసాదం భక్తులు కొనుగోలు చేశారన్నారు. 20060మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారన్నారు. 19 వే ల 800మంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాన్ని అందజేశామన్నారు.

# అధైర్యపడొద్దు.. మీకు అండగా టిడిపి

## - బాధిత కుటుంబాలకు నారా భువనేశ్వరి భరోసా



**గాజువాక జనవరి5,ప్రభాతవార్త** కుటుంబ పెద్దలను కోల్పోయి శోకసంద్రంలో మునిగిన కుటుంబాలకు అధైర్యపడొద్దు…మీకు మేమున్నాము మంటూ తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. ' నిజం గెలవాలి' ఉత్తరాంధ్ర పర్యటన 3వ రోజు విశాఖ పట్నం గాజువాకలో నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్జించుకోలేక ఆకస్మిక మరణానికి గురైన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. నోవాటెల్ విడిది కేంద్ర నుంచి ప్రారంభమైన భువనేశ్వరి మొదటిగా విశాఖ సౌత్ నియోజకవర్గంలోని 47వ వార్డులో టిడిపీ కార్యకర్త జాగారపు చిన్న(47)కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న గత ఏడాది అక్టోబరు 3న గుండెపోటుతో మరణించారు. చిన్న భార్య గౌరి, కుమార్తెలు దేవి, నందిని, కుమారుడు కిరణ్‌లను భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. కుటుంబపెద్ద లేరని అధైర్యపడొద్దు, మీకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ. 3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం 41వ వార్డులోని మలిశెట్టి రమణ(55) కుటుంబాన్ని పరామర్శించారు. రమణ గత ఏడాది అక్టోబర్ 9న గుండెపోటుతో మృతిచెందారు. వారి కుమారుడు రాజు, కోడలు సంతోషి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని వేళలా అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. ఆకుటుంబానికి రూ. 3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం విశాఖ నార్త్ నియోజకవర్గంలోని 45వ వార్డులో పంచిరెడ్డి కనకారావు(52) కుటుంబాన్ని పరామర్శించారు. కనకారావు గత ఏడాది సెప్టెంబర్ 13న గుండెపోటుతో మరణించారు. వారి భార్య పార్వతి, కుమార్తె ఉదయశ్రీ కుమారుడు శ్యామ్‌లను భువనేశ్వరి పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులని, వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి రూ. 3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం చేశారు. భోజనం విరామం అనంతరం గాజువాక నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మొదటిగా గాజువాక 66వ వార్డులోని కోరుకొండ వెంకటరమణ(61) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వెంకటరమణ భార్య మంగ, కుమారుడుశ్రీను, కుమార్తె లక్ష్మిలతో మట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రూ. 3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేసారు. అనంతరం గాజువాక 65వ వార్డులోని ఉప్పలపాటి సరోజిని కుటుంబాన్ని పరామర్శించారు. సరోజిని కుమారుడు శ్రీనివాసరాజు, కోడలు సునీత, కుమార్తె లక్ష్మిలతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబసభ్యులకు రూ. 3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం 69వ వార్డులోని పమిడిముక్కల రాధాకృష్ణమూర్తి కుమారులు వెంకట్రావు, ప్రభాకర్, కోడళ్ళు స్వరాజ్యలక్ష్మి, శశికళలలో మాట్లాడి వారిని ఓదార్చారు. తెదేపా అన్ని విధాలుగా అండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి రూ. 3లక్షల ఆర్థిసాయం అందించారు. బాధిత కుటుంబాల పరామర్శ అనంతరం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకొని హైదరాబాద్ వెళ్ళి పోయారు. ముందుగా గాజువాకకు విచ్చేసిన ఆమెకు మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసావు ఘన స్వాగతం పలికారు. భువనేశ్వరి వెంట తెదేపా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అనురాధ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు న్యాయం జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాలి!

## తిరుపతి జిల్లా అధ్యక్షుడు బి.చంద్రప్ప



**శ్రీకాళహస్తి,జనవరి 5 ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా బిసిలకు అన్ని రకాలుగా న్యాయం జరగాలంటే బిజెపి మళ్ళీ అధికారంలోకి రావాలని అందుకు ప్రజలు బిజెపికి అధికారం కల్పించాలని తిరుపతి జిల్లా అధ్యక్షుడు బి.చంద్రప్ప అన్నారు. శుక్రవారం ఆయన శ్రీకాళహస్తిలో మీడియాతోమాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోని బిసిలకు ఏ ప్రభుత్వం అధికారం చేపట్టినా ఎన్నికల సమయంలో బిసిల జపం చేస్తారని అధికారం చేపట్టిన తరువాత విస్మరిస్తున్నారని ఆరోపించారు. అందుకు కేంద్రంలోనూ, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ పథకాలు అందిస్తుందన్నారు. ముఖ్యంగా బిసిలను ఆదుకొనుటకు పథకాలు అందిస్తూన్నారు. అంతేకాక గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల సంక్షేమానికి వ్యవసాయం మనుగడకు కృషి చేస్తుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నరేంద్రమోదీ మంత్రి వర్గంలో 27 మంది బిసిలకు అవకాశం కల్పించారన్నారు. ప్రధాని కూడా బిసి సామాజిక వర్గానికి చెందిన వారే అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బిసిలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆయన మాటల్లో చేయూత ఆచరణలో మొండిచేయి అన్నట్లు మారిందన్నారు. రాష్ట్రంలో బిసిలకు జరుగుతున్న అన్యాయం, సంక్షేమం పట్ల నిర్లక్ష్యంకు నిరసనగా ఈ నెల 7న విశాఖ పట్టణంలో' బిసి సామాజిక చైతన్య' సభను నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని చంద్రప్ప వివరించారు. ఈ సభకు అతిధులుగా ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష్మణ్, కేంద్రమంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి దేవి పాల్గొంటారని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందని చంద్రప్ప ధ్వజమెత్తారు. ఆయన పాద యాత్రలోనూ, మ్యానిఫెస్టోలో బిసిలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. ఆయన పాలనలో బిసిలు నష్టపోతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 37శాతం ఉన్న రిజర్వేషన్‌ను 22 శాతానికి తగ్గించటం ఎంత వరకు సమంజసమన్నారు. కులగణన పేరుతో మత మార్పిడులకు పాల్పడటం దారుణమన్నారు. అంతేకాక బిసి సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులను ప్రాధాన్యత లేని పోస్టుల్లో నియమిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ నెల 7న విశాఖలో జరిగే సభలకు అత్యధిక సంఖ్యలో బిసిలు పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ చంద్రప్ప పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

# ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలన్నదే ప్రభుత్వ ఆశయం

## రాష్ట్ర ఫుడ్ కమిటీ కమిషన్ సభ్యులు జి. దేవి

**కోవూరు(నెల్లూరు), జనవరి 5 ప్రభాతవార్త :** రేషన్ షాప్‌లో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న బియ్యాన్ని ప్రజలు గంజి వాడ్చుతినడం వలన అందులో అనేక పోషక పదార్థాలు నిరుపయోగంగా ఉన్నాయనిరాష్ట్ర ఫుడ్ కమిటీ కమిషన్ సభ్యులు జి. దేవి అన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ వ్యాన్ సరఫరాను శుక్రవారం సాయంత్రం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదివరకే వీటికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ఎండీయూ వాహన డ్రైవర్లకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పోర్టిఫైడ్ బియ్యంలో అనేక రకాలైన బలవర్ధక మైన పోషకాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా తాము ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఎండీయూ వాహనాలు, వసతి గృహాలు పాఠశాల అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఏజెన్సీలపై తనిఖీలు కూడా చేపడుతున్నా మన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటు బాలింతలకు, గర్భవతులకు, కార్డుదారులకు ఇటువంటి బలవర్ధకమైన పోర్టిఫైడ్ రైస్‌నే అందించేలా చర్యలు తీసుకోవడం జరుగు తందన్నారు. ముఖ్యంగా ఐసీడీఎస్ ద్వారా టేక్ హోమ్ రేషన్ కింద వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఆహార కిట్లలో నాణ్యమైన బియ్యం, కందిపప్పు, నూనె, గుడ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. వీటిపై కూడా తమ కమిషన్ ద్వారా తనిఖీలు నిర్వ హిస్తూనే ఉన్నా మన్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ దిశగా తాము రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతూనే ఉన్నామన్నారు. ప్రతి వాహనం ముందు ఏయే సరుకులు పంపిణీ చేస్తున్నారో వాటి ధర ఎంత అని ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని ఇది వరకే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఆమె రేషన్ పొందుతున్న కార్డుదారులతో పలు విషయాలు చర్చించారు. సకాలంలో పంపిణీ చేస్తున్నారా.. కందిపప్పు ధర ఎంత.. చక్కెర ఎంతకు ఇస్తున్నారు.. ఇళ్ల వద్దకే వచ్చి ఇస్తున్నారా లేక ఒక ధ్గరే పెట్టి అందరినీ అక్కడికి రమ్మంటున్నారా అనే విషయాలను ఆమె ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లయిస్ నరసింహారావు తూనికల, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ సాయి శ్రీకర్, కోవూరు డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్‌రావు, , రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, వై. కోటి లింగాలు, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



రేషన్ బండిలో బియ్యాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిటీ కమిషన్ సభ్యులు జి. దేవి

# కంటైనర్‌ను ఢీకొని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి కారు బోల్తా

## - ఎమ్మెల్సీకి తీవ్రగాయాలు - పిఎ వెంకటేశ్వర్లు మృతి

**నెల్లూరు,జనవరి5 ప్రభాతవార్త-విద్య** కంటైనర్ ను ఢీకొని ఎమ్మెల్సీ కారు ప్రమాదానికి గురి కాగా ఈ ఘటనలో ఎమ్మెల్సీ కి తీవ్ర రక్తగాయాలు కాగా, ఆయన పిఏ మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి విజయవాడ నెల్లూరు జాతీయరహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వ పెద్దలతో చర్చించేందుకు గురువారం విజయవాడ వెళ్లారు. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని, ఇంటర్ బోర్డు కమిషనర్ సౌరబ్‌గౌర్‌ను , పాఠశాలలవిద్య కమిషనర్ సురేష్‌కుమార్ కలిసి వివిధ సమస్యలపై చర్చించారు. అనంతరం రాత్రి విజయవాడనుండి రోడ్డు మార్గంలో ఆయన కారులో నెల్లూరుకు బయలుదేరారు. జిల్లాలోని రాచర్లపాడు ప్రాంతానికి వచ్చేసరికి కారు ముందు వెళ్లుతున్న కంటైనర్‌కు టైరు పేలిపేలిపోవటంతో అదుపుతప్పింది. కంటైనర్ వెనుకటే వస్తున్న ఎమ్మెల్సీ కారు వేగంగా కంటైనర్‌ను ఢీకొనటంతో కారు రోడ్డుపై ఫల్టీలు కొట్టి జాతీయరహదారి డివైడర్‌పై పడిపోయింది. ఈ ప్రమాధంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి తలగి బలమైన రక్తగాయాలు కాగా ఆయన వ్యక్తిగత సహాయకులు(పిఏ) వెంకటేశ్వర్లు41 కారులోనుండి రోడ్డు పై పడిపోవటంతో అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే కారు డ్రైవర్ , గన్‌మెన్ శ్రీనివాసులు లు కూడా గాయపడ్డారు. ప్రమాదం అర్ధరాత్రి జరగటంతో వాహన సచారం తక్కువ ఉంది. కాగా విజయవాడనుండి నెల్లూరు వైపుగా ప్రయాణిస్తున్న నెల్లూరు నగరానికి చెందిన ప్రముఖ చలనచిత్ర నృత్యకారుడు జానీ మాస్టర్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్‌లు ఎమ్మెల్సీ కారు ప్రమాదానికి గురికావడాన్ని గమనించి అక్కడకు చేరుకుని కారు అద్దాలు పగులగొట్టి ఎమ్మెల్సీ ని బయటకు తీసారు.



అప్పటికే తీవ్ర గాయాలతో రక్తస్రావం జరుగుండగా వారు ఆయనను వారి సొంత వాహనంలో ఎక్కించుకుని నగరంలోని అపోలో ఆసుపత్రికి తలరించి, వారి కుటుంబానికి సమాచారం అందించారు. ఎమ్మెల్సీకి చిక్సిత అందించిన అంతసేపు జానీ మాస్టర్ అక్కడే ఉండి మానవత్వాన్ని చాటుకున్నారు. సమాచారం అందుకున్న కొడవలూరు ఎస్ఐ వీర ప్రతాప్ సంఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# కెఎ పాల్‌పై విషప్రయోగం


## -సోషల్ మీడియాలో ఆడియో కలకలం

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త) గ్లోబల్ పీస్‌మేకర్‌గా పేరొందిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్‌పై విషప్రయోగం జరిగిందని స్వయాన కెఎ పాల్ మాట్లాడినట్టు ఓ ఆడియో లీక్ అయ్యింది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. తనను చంపాలని చూస్తున్నారంటుకెఎ పాల్ ఆ ఆడియోలో చెప్పడం దుమారం రేపుతోంది. డిసెంబర్ 25న ఫుడ్‌పాయిజన్‌తో తననుచంపాలనిచూసారని సంచలన ఆరోపనలుచేసారు. అయితే ఎవరూడియోలో చెబుతున్నారు. విశాఖపట్నంలోని ఓ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్నానని చెప్పారు. ఫుడ్‌పాయిజనింగ్ తర్వాత ప్రస్తుతం కోలుకుంటున్నానని.. దేవుడి దయవల్ల ప్రానాలతో బతికి బయటపడ్డానంటుచెప్పుకొచ్చారు. ఈవిషయం బయటకు చెప్పొచ్చో లేదోనని ఇన్నాళ్ళుమౌనంగా ఉన్నట్టు తెలిపారు. పదిరోజుల నుంచి నరకం అనుభవిస్తున్నానన్నారు. రాజకీయ కుట్రలతో తనపై హత్యాయత్నం జరిగిందని కెఎ పాల్‌చెప్పినట్టుగా ఓ ఆడియో సామాజిక మాద్యమాల్లోచక్కర్లు కొడుతోందన్నారు. ఇలా తనపై విషప్రయోగం జరిగిందనికెఎపాల్‌పేరుతో ఆడియో లీక్ కావడం ఇది తొలిసారికాదు. గతంలో కూడా ఇలాంటి సందార్భలులుఅనేకం ఉన్నాయి.

# తెలుగు భాష గొప్పదనం అమోఘం

## - అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించడంఅభినందనీయం

## - చత్తీస్‌గఢ్ గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5, (ప్రభాతవార్త):** తెలుగు భాష యొక్క గొప్పదనం అమోఘంఎైందని దక్షిణాధి రాష్ట్రాల్లో తెలుగు భాష విశేషంగా ప్రాచుర్యం పొందిందని చతీ స్గఢ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. అంతర్జాతీయ రెండవ తెలుగు మహా సభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా తెలుగులో మహోన్నతమైన వ్యక్తులను ఒక వేదిక పైకి తీసుకుని వచ్చి భాష యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు ఆంధ్ర పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల చైర్మన్ చైతన్యరాజుల యొక్క కృషి అభినందనీయమన్నారు. మాతృభాష యొక్క ప్రాశిస్త్యాన్ని ఏ ఒక్కరరూ మరువకూడదని జీవన విధానంలో మిగిలిన భాషలను నేర్చుకోవాలి స వచ్చినా మాతృభాషను ఎప్పుడు విడనాడకూడదని సూచించారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిభూషణ్‌ను గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు గజమాలతో సన్మానించి సత్కరించారు.

# మోసపూరిత రాజకీయాలకు గడువు 3నెలలే

## - మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణ రంగారావు

**బొబ్బిలి: జనవరి5ప్రభాతవార్త:** ఎన్నికల సందర్భంగా హామీలు గుర్తించిన జగన్‌మోహనరెడ్డి మాట మార్చి మడమ తిప్పారని మాజీ, తెలుగుదేశం పార్టీరాష్ట్ర ఉపాధ్యక్షులు మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. మోసపూరితమైన రాజకీయాలు లకు 3నెలలే గడువు ఉందని చరమగీతం పాడే సమయం ఆసన్నమైయిందని అన్నారు. సొంత కుటుంబ సభ్యులు తలోదారి పడుతున్నారని ఆయన ప్రభుత్వఉద్యోగులను సొంతకుంటుసభ్యులుగా చూడగలిగే మన్సతత్వం ఆయనది కాదని అన్నారు. ఉద్యోగులు సంక్షేమం ఆయనకు పట్టదని అన్నారు. తమ ఉద్యోగ బద్రతకోసం వారు ఉద్యమ బాటపడితే వారిపై చర్యలుతీసుకొంటామని హుకుం జారీచేసి భయందోళనకు గురుచేస్తున్నారని అన్నారు. మరో మూడు నెలలో రాష్ట్రానికి పట్టిన పీడా ప్రజలే వదించు కొంటారిని అన్నారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీ పనులు దోపిడీ భూకబ్జాలుధారుణంగా విజృంభించాయని అన్నారు. ధరలు పెరగడంతో రాష్ట్రంలో అన్నికుటుంభాలు సంతోషం కోల్పాయారు అని అన్నారు. వైఎస్ఆర్‌పార్టీఅవినీతికి అడ్డుకట్టవేస్తే ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలు ఇట్టేతీర్చవచ్చు అన్నారు. పాలన చేతకాని జగన్ రాష్ట్రాన్ని అప్పులలో ముంచేస్తున్నారని అన్నారు. ఒక్కచేన్సు ఇచ్చి మోసపోయాం ఇంకా అదే తప్పు మరల చేయకూడదని పిలుపు నిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబునాయుడే సమర్థుడు అన్నారు. ఉద్యోగ, కార్మిక కర్షకులకు పూర్వవైభవం వచ్చేయందకు చంద్రబాబు నాయుడు నాయకత్వం బలపరచాలని అన్నారు. ప్రజలు తమ ఓటుతో జగన్ సర్కారుకు బుద్ధుచెప్పాలని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్తి స్థాయిల మద్దత్ తెలుపుతున్నట్లు అయన ప్రకటించారు. వారికి అన్నివిధాలుగా ఆదుకొంటామని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రౌతురామమూర్తినాయుడు , పట్టణపార్టీ అద్యక్షులు రాంబర్కిశరత్ తదితర పార్టీనాయకులు పాల్గొన్నారు.

# విద్యార్జనతో గొప్పవారుకావచ్చు: రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ డైరెక్టర్ పి పార్వతి

**విజయవాడ, జనవరి 5, ప్రభాతువార్త' :** నిత్యం విద్యార్జన చేస్తూ నేర్చుకునే అలవాటువున్నవారు గొప్పవ్యక్తులుగా మారతారని ఏపి విద్యాశాఖ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ డైరెక్టర్ పి పార్వతి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) విజయవాడ బ్రాంచి 77వ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అన్నిస్థాయి విద్యలను పొందాలని పేర్కొన్నారు. సైంటిస్ట్ ప్రతినిధి ఎంఎజె వినోద్ ప్రారంభ ఉపన్యాసం చేయగా అల్ట్రాటెక్ డైరెక్టర్లు టి సుజాత, రాజశేఖర్, సాయికుమార్‌లు ప్రసంగిస్తూ ఐఎస్ఐ మార్క్ చేసిన వస్తువులను, హాల్‌మార్క్ చేసిన బంగారు ఆభరణాల ధ్రువీకరణకు బిఐఎస్ కేర్ యాప్‌ను ఉపయోగించాలని సూచిచారు. ఐఎస్ఐ మార్క్ వస్తువులు, నిర్వహణ వ్యవస్థ ధ్రువీకరణ, దాంతో అనుసంధానించి విషయాలకోసం బిఐఎస్ అనేక విధాలుగా జాతీయ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనాలను కల్పిస్తోందన్నారు.

# అధికార వైఎస్ఆర్‌సిపిలోని రెండు వర్గాల మధ్యపోరు పోలీసుల సమక్షంలోనే నిందితుడిపై అనిగండ్లపాడు గ్రామ ప్రజల దాడి

**జగ్గయ్యపేట, జనవరి 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వర్గపోరు శుక్రవారం దాడికి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామ సర్పంచ్ జ్యోతికి చెందిన లారీని గుర్తు తెలియని నిందితులు నిప్పుపెట్టి దగ్ధంచేశారు. బోశెట్టి త్రినాధ్‌తోపాటు మరో ఇద్దరిపై జ్యోతి పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

ఈక్రమంలో సిఐ జానకిరామ్ ఒక ప్రైవేట్ కారులో నిందితుడు త్రినాధ్‌ను అదుపులోకి తీసుకుని కారుతో శుక్రవారం ఉదయం అనిగండ్లపాడు గ్రామానికి వచ్చారు. దీంతో అప్పటికే రగిలిపోతూ ఆగ్రహంగావున్న సర్పంచ్ జ్యోతి వర్గంలోని ప్రజలు సిఐ కారు అద్దాలు పగులగొట్టి త్రినాధ్‌పై దాడిచేశారు.

# ఎన్ని శక్తులు ఏకమైనా జగన్మోహన్ రెడ్డిని ఏమి చేయలేరు

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

**వెంకటగిరి, జనవరి 5, ప్రభాతవార్త** ఎన్ని దుష్టశక్తులు ఏకమైన సిఎం జగన్మోహన్ రెడ్డిని ఓడించలేదని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహం వద్ద వైసిపి సామాజిక బస్సు యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి వల్లే వర్గాలకు సామాజిక న్యాయం జరిగిందని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో 175 స్థానాలు వైసిపి విజయం సాధిస్తుందన్నారు. అన్ని వర్గాల వారికి సిఎం జగన్మోహన్ రెడ్డి మేలు చేసినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి వల్లే ఎస్సీ ఎస్టి బిసి మైనారిటీలు గౌరవంగా తిరగకలుగుతున్నారని ఎమ్మెల్సీ పోతుల సునీత తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని పట్టించుకోలేదన్నారు. అందరూ ఏకమై వైసిపి ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. తాను పది సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీలో ఉన్నానని తనకు ఎలాంటి మేలు జరగలేదని ఎమ్మెల్యే సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. సమన్యాయం చేసింది సిఎం జగన్మోహన్ రెడ్డి. అన్ని వర్గాల వారికి మేలు చేసింది సిఎం జగన్మోహన్ రెడ్డి. ఎంపి గురుమూర్తి చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలను చంద్రబాబు నాయుడు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నట్లు ఆరోపించారు. ఎన్ని తోక పార్టీలు ఏకమైన సిఎం జగన్మోహన్ రెడ్డిని చేయలేదని తెలిపారు. బస్సు యాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. వేలాదిమంది ప్రజలు బస్సు యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగుల సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారత బస్సుయాత్రలో సందడి చేసిన సినీ నటుడు ఆలీ పట్టణంలో నిర్వహించిన సామాజిక సాధికారత యాత్రలో సినీ నటులు వైసిపి నేత ఆలీ సందడి చేశారు. వెంకటగిరిలోనే నేదురుమల్లి బంగ్లా నుండి సామాజిక సాధికారత యాత్ర ప్రారంభమై ఆర్టీసి బస్టాండ్ రోడ్డు రాజు వీధి కాసిపేట కూడలి పాల కేంద్రం రాపూర్ రోడ్డు మీదుగా సాగింది. సినీ నటుడు ఆలీని చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు. చేనేతకు పెద్ద పీట సిఎం జగన్మోహన్ రెడ్డి ఎంపి గురుమూర్తి చేనేత పరిశ్రమ అభివృద్ధికి సిఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేసినట్లు తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి తెలిపారు. వెంకటగిరిలోని నేదురుమల్లి భవనంలో చేనేత కార్మికుల సదస్సులు నిర్వహించారు. చేనేత కార్మికుల కోసం 24 వేల రూపాయలు నేతన్న నేస్తం ఇస్తున్నట్లు చెప్పారు. సామాజిక సాధికారత బస్సుయాత్రకు ప్రజలు నీరాజనం పలికారు. పోలేరమ్మ గుడిలో రాంకుమార్ రెడ్డి ఎమ్మెల్సీలు సుబ్రమణ్యం మేరకు మురళి, సునీత ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తదితరులు పూజలు నిర్వహించారు. సామాజిక సాధికార తప్పస్యాత్రకు ప్రజలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దంతు శారద, వైసిపి జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, వైస్ చైర్మన్ బాలయ్య, ఉమామహేశ్వర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సామాజిక సాధికారత బస్సు యాత్రకు అంగన్వాడీ సిబ్బంది నిరసన సెగ తరలింది. బంగారుపేట వద్ద సాధికారత బస్సు యాత్రను అంగన్వాడీ సిబ్బంది వెళ్లలేకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు బస్సు యాత్రను సాగనివ్వమని అంగన్వాడి సిబ్బంది నిలబడి నిరసన తెలిపారు.

# ఆత్మకూరు మండలానికి నెలాఖరులోగా కృష్ణా, తుంగభద్ర జలాలు

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో** రాప్తాడు పరిధిలోని ఆత్మకూరు మండలానికి ఈ నెలాఖరులోగా కృష్ణ, తుంగభద్ర జలాలు తెస్తామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముత్తాల, ఆత్మకూరు, పి.యాలేరు, పంపనూరు, తలుపూరు, మదిగుబ్బ, సనప గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. జల జీవన్ మిషన్ పథకంలోభాగంగా పంపనూరులో ఓ వరవాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయా గ్రామల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల పరిధిలోని గ్రామాలు, కాలనీలకు తాగునీరు ఇచ్చేందుకు 95 కోట్లతో వేపట్టే పైపులైను పనులు ప్రారంభమయ్యాయి. పిఏబిఆర్ నుంచి పైపులైన్ పనులు జరుగుతున్నాయి. సంక్రాంతిలోపు అన్ని పైపులు వచ్చేశాయి. నెలాఖరు పైపులైను పనులు పూర్తవుతాయి. నెలాఖరులోగా ఆత్మకూరు మండలానికి తుంగభద్ర, కృష్ణా జలాలు ఇస్తాం. మాతాత తోపుదుర్తి రామచంద్రారెడ్డి బాగా మానుకున్న ఆత్మకూరు మండలంలో గౌరవం నిలబెట్టేందుకు మేము తాపత్రయ పడుతున్నాం. వైఎస్.జగన్‌కు ఇంటి పెద్దగా బాధ్యత ఉంటే.. చంద్రబాబు, పరిటాల సునీత, తెలుగుదేశం పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. నాలుగున్నరేళ్లు ఎక్కడికి పోయారో తెలీదు అని ఎమ్మెల్యే వెల్లడించారు. పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొస్తే నియోజకవర్గం అంతా భూ గర్భజలాలు పెరుగుతాయనే ఉద్దేశ్యంతో ఉద్యమం ప్రారంభించింది నేనే. 2008లో 10వేల మందితో పేరూరులో బహిరంగ సభ ఏర్పాటు చేశాం. 2009లో దివంగత నేత వైఎస్ఆర్ రాప్తాడుకు వచ్చిన సందర్భంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. పేరూరు డ్యాంకు నీళ్లిస్తామని ప్రకటించారు. జీడిపల్లి నుంచి కంబదూరు మండలం ఐపార్సపల్లి, చె న్నంపల్లి మీదుగా పేరూరు డ్యాంకు నీళ్లు ఇచ్చేలా నివేదిక కూడా అధికారులు తయారు చేశారు. వైఎస్ ఆకాల మరణంతో అది మరుగున పడిపోయింది. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పరిటాల సునీతకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. రొద్దం మ ండలం తురకలపట్నం వరకు హంద్రీనీవా నీళ్లు పోతాయి. అక్కడ గేట్లు ఎత్తితే నేరుగా పెన్నానది మీదుగా పేరూరు డ్యాంకు నీళ్లు వస్తాయంటే కనీసం పట్టించుకోలేదు. జనాలు ఓట్లు వేసేవారే పరిటాల కుటుంబం 20 ఎకరాలు నుంచి ఈ రోజు 2వేల ఎకరాలకు చేరుకుంది. రాప్తాడు నియోజకవర్గాన్ని పరిటాల కుటుంబం టిష్యూ పేపర్‌లా వాడుకుంది. ఇప్పటికే ధర్మవరం టికెట్ కావాలని ధర్నా చేస్తున్నారు. 2026 నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మళ్లీ పెనుకొండకు వెళ్లిపోతారు. రెండుసార్లు నేను ఓడిపోయినా నియోజకవర్గం విడిచి పారిపోలేదు. కష్టంలోనూ సుఖంలోనూ మీతోటే మీకు తోడుగానే ఉన్నా. అప్పటి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశాం. టిడిపి హయాంలో ముద్దులబిడ్డ వాసిని, ఈ మండలానికి ముద్దులబిడ్డను, చంద్రబాబు మాట్లాడినట్లు ఈ మండలానికి నేను తోపును కాదు సేవకుడిని అని ఆయన వివరించారు. నేను పరిటాల కుటుంబానికి పది వజ్రులుంటేపాటు ఉమ్మడి జిల్లాతోపాటు బెంగుళూరులోనూ వందలాది ఎకరాల భూములు ఉన్నాయి. ఆత్మకూరు మండలానికి పరిటాల సునిత ఎ న్ని ఇ ళ్లు తెచ్చిందో.. తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఎన్ని ఇళ్లు తె చ్చాడో చర్చించేందుకు రావాలని సవాల్ విసురుతున్నా. ఆమె పదేళ్లపాటు మంత్రి ఎమ్మెల్యేగా పని చేసినా కనీసం 200 ఇళ్లు కూడా తీసుకురాలేదు. తెచ్చిన ఇళ్లకీ బిల్లులు రాలేదు. నేను ఎమ్మెల్యే అయింత తర్వాత 2400 ఇళ్లు మ ంజూరు చేయించాం. మరో 1500 ఇళ్లు కొత్తగా మ ంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అడిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తాం. మైకులు పట్టుకుంటే చాలు పరిటాల రవి అట్ల చేసినాడు ఇట్ల చేసినాడు అని మాట్లాడతారు. ఆయన చేసిందేమీ లేదు. రక్తం పారించాడు. వాళ్ల హయాంలో దుర్మార్గాలు, దోపిడీలు, హత్యలు, దౌర్జన్యాలు జరిగాయి. మన హయాంలో ఎక్కడైనా రక్తం చుక్క పడిందా..? 40 సంవత్సరాలు ఎండిపోయిన పేరూరు డ్యాంకు ముఖ్యమంత్రి సహకారంతో నీళ్లు తీసుకొచ్చాం. పిఏబిఆర్ కుడికాలువ, హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లిచ్చాం. రైతులకు 6 కోట్లు ఖర్చు చేసి ఉచితంగా బోర్లు వేశాం. పాడి రైతుల కోసం అమ్మ డెయిరీని ఏర్పాటు చేశాం. కోవిడ్ సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డాం. మీ బిడ్డగా బాధ్యత నిర్వహించాం. రూరల్ మండలంలోని వివిధ గ్రామాలకు అతిత్వరలోనే పిఏబిఆర్ నీటిని ఇవ్వబోతున్నాం. ముఖ్యమంత్రి ఆశీస్సులతో రాప్తాడు నియోజకవర్గానికి 17 వేల ఇళ్లను తీసుకొచ్చాం. మరో 10వేల ఇళ్లు మంజూరు కాబోతున్నాయి అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చెప్పారు.

# ఎమ్మెల్యేకాపు రాజీనామాతో కాక రేపుతున్న రాయదుర్గం రాజకీయం

## - మెట్టు వైపు మొగ్గు చూపిన అధిష్టాన వర్గం



**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వం విప్, రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తనకు రాయదుర్గం వైసీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించలేదని అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైసీపీ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు శు క్రవారం విజయవాడలో ప్రకటించడంతో రాయదుర్గం రాజకీయం వేడెక్కింది. రాబోయే ఎన్నికల్లో తాను రాయదుర్గం నుంచి, నా భార్యకాపు భారతి కళ్యాణదుర్గం నుంచి ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతామని కాపు పార్టీ అధిష్టాన వర్గానికి అల్టిమేటం ఇచ్చే విధంగా ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదే జరిగితే రాయదుర్గంలో పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, పార్టీ అధిష్టానవర్గం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని వైసీపీ వర్గీయులు చెబుతున్నారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిపై అవినీతి ఆరోపణలు ఎక్కువ రావటం, తదితర కారణాల వల్ల మళ్లీ కాపుకే టికెట్ ఇస్తే ఎన్నికల్లో ఓటమి ఖాయమని వైసీపీ అధిష్టాన వర్గానికి నివేదికలు అందాయి. వివిధ సర్వేల్లో కూడా అక్కడ కాపు వ్యతిరేకంగా రావడం, ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పట్ల సానుకూలంగా వచ్చినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును గట్టిగా ఎదుర్కొనేందుకు దీటైన అభ్యర్థిని బరిలో దింపాలని వైసీపీ ఉంది. అందులో ఏపిఐఐసి చైర్మన్ గోవింద్‌రెడ్డిని బరిలో దింపాలని సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చింది. అయితే అధికారికంగా ప్రకటించడంలో ఆచిచూసి అడుగు వేస్తోంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తాడేపల్లి కెళ్లి పార్టీ అధిష్టాన వర్గాన్ని కలిసినా టికెట్ ఇవ్వలేమన్న విషయాన్ని స్పష్టం చేశారు. చివరకు కళ్యాణదుర్గం టికెట్ అయినా ఇవ్వాలని ఎమ్మెల్యే కాపు అడిగినా అక్కడ వారికి ఇవ్వాలని నర్ణయించామని అక్కడ ఇవ్వలేము, పార్టీ కోసం పనిచేస్తే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని పార్టీ ముఖ్యులు సూచించినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం తట్టుకోలేక ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు కాపు ప్రకటించడాన్ని రాయదుర్గం వైసిపిలో గందరగోళము నెలకొంది. వైసీపీ రాష్ట్ర నేతలు చొరవ తీసుకొని కాపుతో చర్చ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కావుప రామచంద్రారెడ్డి మొదట్లో ఎన్నో బల్ ఐడియా అను ఫైనాన్స్ సంస్థలో పని చేశారు. ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి చెందిన మైనింగ్‌లో మేనేజర్‌గా పని చేశారు. అప్పట్లో గాలి జనార్ధన్‌రెడ్డికి అత్యంత ఆప్తులుగా ఉన్నారు. ఆ కారణం వల్లే దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్నప్పుడు డిసిసి అధ్యక్షులుగా ఉన్న పాటిల్ వేణుగోపాల్‌రెడ్డి కాదని కాపు రామచంద్రారెడ్డికి 2009 ఎన్నికల్లో రాయదుర్గం కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో కాపు గెలిచాడు. పాటిల్ వేణుగోపాల్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి తగిన గుర్తింపు ఇచ్చాడు. ఆ క్రమంలో ఆ తర్వాత వైఎస్ఆర్ చనిపోవడం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టడం జరిగిపోయాయి. ఆ సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే నడిచిన ఎమ్మెల్యేలలో కాపు రామచంద్రారెడ్డి ఒకరు, ఆ తర్వాత 2011లో జరిగిన ఉప ఎన్నికల్లో రాయదుర్గం నుంచి వైసిపి తరపున కాపు గెలుపొందారు. 2014 ఎన్నికల్లో కాపు రాయదుర్గం నుంచి వైఎస్ఆర్‌సిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి టిడిపి అభ్యర్థి కాలువ శ్రీనివాసులపై గెలుపొందారు. వైసీపీలో ఎందరో బిసి మంత్రులు, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు ఉన్నప్పటికీ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై తగిన రీతిలో విమర్శలు గుప్పించేవారు కాదని, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చేవాడని అభిప్రాయం ఉంది. వచ్చే ఎన్నికలు టిడిపి, వైసీపీ మధ్య నువ్వానేనా అన్న రీతిలో టగ్ ఆఫ్ ఫైట్ ఉన్నందున అభ్యర్థులు ఎంపికలు ఆచిచూసి వైసీపీ అడుగులు వేస్తోంది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, వైసీపీ పక్కన పెట్టాలని చూసింది. వైసీపీ ఒకటి అనుకుంటే మరొకటి జరిగిపోయింది. ఈ విషయంలో వైసీపీ అధిష్టానం దిద్దుబాటు చర్యలు ఏం తీసుకుంటుందో లేదో చూడాల్సిందే..

# ఉద్యోగాలకు 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

## -ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా కంచర్ల సుధాకర్

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ అసిస్టెంట్, వార్డెలన్, ఫార్మసిస్టె గ్రేడ్-2, డ్రైవర్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేయడం జరిగిందని. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 8వ తేదీలోగా దరఖాసునత చేసుకోవాలని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా కంచర్ల సుధాకర్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో రెండు జూనియర్ అసిస్టెంట్, రెండు వార్డెన్ (మహిళ), ఒక ఫార్మసిస్టె గ్రేడ్-2(ఈడబ్ల్యూఎస్), రెండు డ్రైవర్ (ఎల్ఎంవీ-మహిళ), ఖాళీలను కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో భరీనత చేయనున్నట్లు తెలిపారు. పూరినత వివరాలకు అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు.



# తిరువూరు బహిరంగ సభ నుండి టిడిపి విజయ శంఖారావం

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో ఈనెల 7వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభ నుండి పార్టీ విజయ శంఖారావం వినిపిస్తుందని, రాబోవు రోజులన్నీ రాష్ట్ర ప్రజలకు శుభ సూచికలు అవుతాయని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ తిరువూరు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామగ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా వెంకటనరసింహారావు, వడ్లమూడి రాంబాబు, మైనేని రాధాకృష్ణ, గట్టిడి దుర్గాప్రసాదు, తోట నాగేశ్వరరావు, గింజుపల్లి రమేష్, కసుకుర్తి శ్రీనివాసరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, కళ్యాణం సోదరులు, డెవిడ్, భద్రరావు, గద్దె రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు నియోజకవర్గ టిడిపి పరిశీలకునిగా జగ్గయ్యపేట రమేష్

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వై అచ్చంనాయుడు నూజివీడు నియోజకవర్గ టిడిపి పరిశీలకునిగా జగ్గయ్యపేటకు చెందిన మాజీయార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్‌ను నియమిస్తూ ఉత్వర్వులు విడుదలచేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పార్టీ ఉపాధ్యక్షునిగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వర్తించిన రమేష్ తన నియామకంపట్ల పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, పార్టీ సెంట్రల్ కార్యదర్శి, మాజీ ఎంఎల్‌సి తొండెపు దశరథ జనార్ధన్, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# అ,ఆలతో సంస్కారం అలవడుతుంది

## - అంతర్జాతీయ తెలుగు మహాసభలలో విశ్వనాథ గోపాలకృష్ణ

**రాజమహేంద్రవరం బ్యూరో, జనవరి 5, (ప్రభాతవార్త):** చదువు కన్నా సంస్కారం ముఖ్యమైనవని, తెలుగు భాష నేర్చుకుంటే సంస్కారం అలవడుతుందని మహా మహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అన్నారు. అ అంటే అమ్మ, ఆ అంటే ఆవు అని నేర్చు కుంటామని ఆయన చెబుతూ అమ్మ ప్రేమకు సంకేతమైతే, ఆవు త్యాగానికి సూచికని అందుకే తెలుగు నేర్చుకుంటే సంస్కారం అలవడుతుందని విశ్లేషించారు. గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమైన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహా సభలలో ఆయన ఆశీస్సులు పలుకుతూ మాతృభాష పట్ల అభిమానం ఉండాలన్నారు. మాతృభాష కళ్ళు అయితే, పరభాష కళ్ళద్దలాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చెబుతుంటారని ఆయన ప్రస్తావిస్తూ, కళ్ళు లేకపోతే కళ్ళద్దాలతో, పనే ముంటుందని అందుకే కళ్ళు వంటి మాతృ భాష నేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా యువతలో భాషమీద అభిమానం కలగాలన్నారు. తెలుగులోనే మాట్లాడటం, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకపోవడం అన్నీ తెలుగులోనే జరిగితే తెలుగు భాషకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఇంతమంది విద్యార్థులు, యువత ఉన్న గైట్ కళాశాల ప్రాంగణంలో తెలుగు మహాసభలు జరపడం నిజంగా అభినందనీయమన్నారు. ఇక్కడి విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అన్నారు.



శుక్రవారం న్యాయవాదులతో సమావేశంలో పవన్‌కళ్యాణ్

# జగన్ దోచుకున్న ఆస్తులను చట్టబద్ధం చేసుకునేందుకే చట్టం

## - ఎపి భూ యాజమాన్య హక్కుల చట్టం..ఓ క్రూరమైన చట్టం

## - న్యాయవాదులతో సమావేశమైన పవన్‌కళ్యాణ్

**అమరావతి, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ తన పాలనలో విశాఖపట్నంతోపాటు రాష్ట్రంలో లెక్క వేసి మరీ దోచుకున్న ప్రజా ఆస్తులను ఎలాంటి అడ్డుఅదుపులేకుండా చట్టబద్ధంగా హస్తగతం చేసుకునేందుకు ఎపి భూ యాజమాన్య హక్కుల చట్టం (ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) తీసుకొచ్చినట్టు కన్పిస్తోందని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ అన్నారు.. ఈ చట్టం ఒక క్రూరమైన చట్టం (డ్రాకొనియాన్‌లా) అని అన్నారు. భారత రాజ్యాంఆగనికి లోబడి పనిచేయాల్సిన రాష్ట్రప్రభుత్వం కనీస ధర్మాన్ని పక్కనపెట్టి పరిపాలన సాగిస్తోందని అన్నారు. సామాన్యుల ఆస్తులకు రక్షణ ఇవ్వని భూయాజమాన్య హక్కుల చట్టంలోని లోగుట్టుని అందరికీ అర్థమయ్యేలా చెప్పి చైతన్యం చేస్తామన్నారు.. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ఎపి భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలన కోరుతూ కొంతకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న న్యాయవాదులతో శుక్రవారం జనసేన కార్యాలయంలో పవన్ భేటీ అయ్యారు. భూ యాజమాన్య హక్కుల చట్టం వల్ల ప్రజలకు ఎంత కీడు జరగుతుందో చట్టంలోని సెక్షన్లవారీగా న్యాయవాదులు వివరించారు. సమావేశంలో పార్టీ పీఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. విపరీతమైన ప్రచార కాంక్షతోనే వైకాపా ప్రభుత్వం ఈ రాద్ధాంతం చేస్తోందన్నారు. మన తల్లిదండ్రులు మనకు వారసత్వంగా ఇచ్చిన ఆస్తికి సంబంధించిన పట్టా పుస్తకాల్లో సిఎం ఫొటోఎందుకు? అని అన్నారు. మనం కష్టపడి సంపాదించుకున్న భూముల్లో సర్వే చేసి రాళ్లు పాతుతున్నారని , వాటిపై బొమ్మ ఏంటి? మా సొంత ఆస్తులపై నీఫొటోను ముద్రించాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు.. అంటే ప్రజల ఆస్తులన్నీ పాలకుడి గుప్పిట్లో ఉన్నట్టు అన్నారు. అతను ఇచ్చేవాడు, మిగిలినవాళ్లంతా చేయి చాచేవాళ్లు అనే ఉద్దేశ్యంతో ఉన్నట్టు ఉన్నారన్నారు. ప్రజల భవిష్యత్తుకే ప్రమాకరంగా మారే ఈచట్టం గురించి సగటు మనిషికి కూడ సులభంగా అర్ధమయ్యేలా చెప్పే బాధ్యత తీసుకుంటానని అన్నారు. కేవలం ఇది న్యాయవాదుల సమస్యే కాదని, ప్రజలందరి సమస్య అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ చైర్మన్ ఈవన సాంబశివప్రతాప్, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులివెళ్ల వెంకట కోటసురేష్, పాల్గొన్నారు.

# జన్‌మన్‌తో గిరిజనుల జీవితాలకు భరోసా కల్పిద్దాం

## క్షేత్రస్థాయి అధికారులకు కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశాలు



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** కొండ సవరలు, కొండ రెడ్డి, కుటియా ఖోండ్ తదితర 11 ఎస్‌టీ ఉప వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన(పీఎం జన్‌మన్) పథకాన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో అమలుచేసేందుకు సమన్వయ శాకల అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఆదేశించారు. ఎ ం జన్‌మన్ పథకం ద్వారా బలహీల గిరిజన వర్గాల ప్రజలకు లబ్ధిచేకూర్చి వారిని అభివృద్ధి దిశగా నడిపించే క్రమంలో అధికారులకు మార్గనిర్దేశనం చేసేందుకు కలెక్టర్ ఢిల్లీరావు. గిరిజన సంక్షేమ అధికారి జె సునీతతో కలిసి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులతో శుక్రవారం వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ కొండ సవరలు, కొండ రెడ్డి, కుటియా ఖోండ్, డోంగ్రియా ఖోండ్, చెంచు, బోడో గదబ, గుటబ్ గదబ, పరేంజి పోర్జా, ఖోండ్ పోర్జా, బోండో పోర్జా, కోలమ్ గిరిజన వర్గాల (పీవీటీజీ) ప్రజలు, వారి స్థితిగతులకు సంబంధించి ఎంపీడీవోలు సమగ్ర సమాచారంతో నివేదికలు అందించాలన్నారు. నిర్దేశ ప్రొఫార్మాలో వివరాలు పొందుపరచాలన్నారు. 11 గిరిజన వర్గాల ప్రజలకు సొంతిల్లు, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణ, టెలికం అనుసంధానం తదితర ముఖ్యమైన సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. అదే విధంగా ఆయా వర్గాల ఆవాసాలను రహదారులతో అనుసంధానించేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గిరిజన ఉప వర్గాల ప్రజలకు సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున అమలుచేస్తున్న కార్యక్రమాల ఫలాలు వారికి అందేలా చూడానలి, పథకాలను సద్వినియోగం చేసుకొని ఎదిగేందుకు దారిచూపాలన్నారు. ఇందుకు గిరిజన, గృహ నిర్మాణ, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారుల పాల్గొన్నారు.



# జగ్గయ్యపేటకు స్విమ్మర్స్ ఐకాన్

## : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు ఎక్కడికి వెళ్ళినా తమ సత్తాచాటుతూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాల పంట పండిస్తున్నారని, జగ్గయ్యపేట ఐకాన్‌గా కీర్తి-ప్రతిష్టలు సాధిస్తున్నారని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్య పేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళా వేదికపై గురువారం రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన విజేతల అభినందన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కర్నూల్‌లో జరిగిన ఏపి స్టేట్ 6వ మాస్టర్స్ స్విమ్మిం గ్ చాంపియన్ షిప్ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట క్రీడాకారులు నాలుగు కేటగిరుల్లో 93 పతకాలు కొల్లగొట్టి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేశారని అభినందించారు. ఈస్ఫూర్తి మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. పది రోజుల్లో జగ్గయ్యపేటలోని స్విమ్మింగ్ పూల్‌ను అన్ని సదుపాయాలతో పట్టణవాసులకు అందిస్తామని ప్రకటించారు.

కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, విజిలెన్స్ డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు మాట్లాడుతూ గత దశాబ్దకాలంలో వేలాది మంది జగ్గయ్యపేట ప్రాంతంలో స్విమ్మర్లుగా వృద్ధి చెందటం సం తోషం కలిగిస్తుందన్నారు. ఆత్మసైర్యం, అవ యవ దానం, పర్యావరణ పరిరక్షణ నినాదాలతో స్విమ్మర్లు నేడు దేశ, విదేశాల్లోసైతం పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధించటం, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవశం చేసుకోవటం గర్వకారణమన్నారు.

# రాష్ట్రంలో తొలి అంబేద్కర్ సంచార అన్నదాన కేంద్రం

**నందిగామ జనవరి 05 ప్రభాత వార్త :** ఏపీలోనే తొలిసారిగా సామాజిక వర్గాలకు అతి ప్రతి ఆదివారం శ్రామిక జనం కోసం దళిత చైతన్య వేదిక స్వచ్ఛంధ సంస్థ పేద ప్రజలకు ఉచితంగా పట్టెడన్నం పెట్టాలనే తలంపుతో అంబేద్కర్ సంచార వాహనం ఏర్పాటు చేసింది. ఈ వాహనంలోనే రూపొందించిన ఆహారాన్ని అన్నివర్గాల వారికి ఉచితంగా అందిస్తారు. ఈ సంచార వాహనాన్ని ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం దళిత చైతన్య వేధిక ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఉచిత బోజన పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అరుణ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతరం ఇద్దరు సామాజిక వేత్తలు కన్నెకంటి సజ్జనరావులు, పెసరమిల్లి శేఖరరావు నిర్వహించడం స్ఫూర్తిదాయకం అన్నారు. దళిత చైతన్య వేదిక నాయకులు అభినందనియమైనదన్నారు. కార్యక్రమం రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా అంబెద్కర్ ఉచిత బోజన క్యాంటిన్ పేరుతో అందరికి ఆహారం పంపిణీ నిర్వహించటం ఆదర్శనీయమైనదన్నారు. ఈ ఉచిత బోజనం ఏర్పాటు చేసిన దళిత చైతన్య వేధిక ప్రతినిధులైన పెసరమల్లి శేఖర్, కన్నెగంటి సజ్జనరావులను, ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ ఘంటా దేశంలో కిలోకి బియ్యం,రూ.100కే నిత్యావసర వస్తువులు అందిస్తున్నామన్నారు.






## సఫారీ సిరీస్‌లో బుమ్రా అరుదైన ఘనత

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అద్భుత బౌలింగ్‌లోరాణించిన బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. రోజున్నరలోనే రెండో టెస్టు ముగియడంపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటరన్సన్ ఆసకినతకరంగా మాట్లాడాడు. రంజీల్లోకి అడుగుపెట్టిన అతిపిన్న వయసైఉక్కడిగా బీహార్‌కుర్రాడు రికార్డు సాధించాడు. ఒకే మైదానంలో అత్యధిక వికెట్లు తీసిన రెండో పర్యాటక బౌలర్‌గా బుమ్రానిలిచాడు. ఈక్రమంలో ప్రముఖ స్పిన్నర్ షేన్ వార్న్‌ను అధిగమించాడు. అందరికంటే ఎకునకవగా ఇంగ్లండ్ మాజీ బౌలర్ కొలిన్ 25 వికెట్లు తీయగా బుమ్రా 18 వికెట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. షేన్‌వార్న్ 17 వికెట్లు తీసాడు. దక్షిణాఫ్రికాలో అత్యధిక సార్లు ఐదు వికెట్లకంటే ఎక్కువ తీసిన భారత బౌలర్ల జాబితాలో జవగళ్ శ్రీనాథ్ సరసన నిలిచాడు. దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (సేన) దేశాల్లో ఐదు వికెట్ల ప్రదర్శనలను బుమ్రా ఆరుసార్లుచేసాడు. ఈ జాబితాలో కపిల్‌దేవ్ ఏడు వికెట్లతో ముందున్నాడు.

# టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌లో భారత్ టాప్

## ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మాత్రం సెకండ్



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌డ్రాచేసుకున్న భారత్‌ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో అగ్రస్థానానికి చేరింది. కానీ ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో మాత్రం రెండోస్థానానికే పరిమితం అయింది. ఈ సిరీస్‌కుముందువరకూ ఆసీస్‌తో కలిసి భారత్ సంయుక్తంగడా 118 పాయింట్లతో ఉంది. తొలి టెస్టులో ఓడిపోవడం రెండోమ్యాచ్‌లో టీమిండియా గెలవడంతో సిరీస్ 1-1తో సమం అయింది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం పాకిస్థాన్‌పై మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

ఆ సిరీస్‌ను దకినకంచుకోవడంతో ఐసిసి ర్యాంకింగ్స్‌లోను ఆసీస్ 118 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది. టీమిండియా 117 పాయింట్లతోరెండో ప్లేస్‌లోనే ఉంది. అంతకుముందు విడుదలయిన ప్లేయర్ల ర్యాంకుల్లో విరాట్‌కోహ్లీ తొమినమదో ర్యాంక్‌లో ఉన్నాడు. రెండేళ్ల తర్వాత టాప్ పదిలోకి వచ్చాడు. జనవరి 25నుంచి ఇంగ్లండ్‌లో ఐదు టెస్టుల సిరీస్‌ప్రారంభం కానుంది. ఆ సిరీస్‌ను టీమిండియా సొంతంచేసుకుంటే మళ్లీ అగ్రస్థానంలోకి దూసుకురావడం కష్టమేమీ కాదు. గత ఏడాది వన్డే క్రికెటర్ల నామినేషన్‌పరంగా ముగ్గురుభారత ఆటగాళ్లు ఉన్నారు. వరల్డ్‌కప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన విరాట్‌కోహ్లీ, అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ మహనమద్ షమీతోపాటు వన్డేల్లో డబుల్‌సెంచరీచేసిన శుభ్‌మన్‌గిల్ ఉన్నాడు. వీరితోపాటు న్యూజిలాండ్‌క్రికెటర్ డారిల్‌మిచెల్ నామినేషన్‌లో చోటుసంపాదించాడు. మహిళల విభాగంలో ఆసీస్‌కు చెందిన ఇద్దరు ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లనుంచి చెరొకరు నామినేషన్ సాధించారు.




## అఫ్ఘాన్ సిరీస్‌తో మళ్లీ కోహ్లీ, రోహిత్ జోడీ!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో సిరీస్ తర్వాత కోహ్లీ, విరాట్‌లకు మరో కొత్తబాధ్యతలు వస్తున్నాయి. భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య మూడు టి20ల సిరీస్ జరుగనున్నది. జనవరి 11న మొహాలి వేదికగా తొలిమ్యాచ్, 14న ఇండోర్‌లో రెండో టి20 మ్యాచ్‌జరుగుతుంది. చివరిమ్యాచ్ బెంగళూరు వేదికగా జరుగుతుంది. ఆఫ్ఘన్ సిరీస్‌కు బుమ్రా,సిరాజ్‌కు విశ్రాంతినివ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. ఈనెల 25నుంచి ఇంగ్లండ్‌తోఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుండటంతో ఈ స్టార్‌ప్లేసర్లపై పనిభారం తగ్గిస్తున్నారు. జట్టుకు గాయంతో దూరం అయిన పాండ్య, సూర్యకుమార్‌యాదవ్‌లకు కూడా విశ్రాంతినిస్తున్నారు.

అందుకే ఈసిరీస్‌కు మరోసారి యువప్లేయర్లకు ఛాన్స్ వస్తుంది. అయితే ఆఫ్ఘన్ సిరీస్‌లో విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు ఆడతారని అంచనా. ఇదనదరూ భారత్ తరపున పొట్టిఫార్మాట్‌కు దూరం అయి 14 నెలలు దాటింది. చివరిగా 2022లో జరిగిన టి20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్స్ ఆడారు. ఆ తర్వాత టి20 ఫార్మాట్‌కుదూరం అయ్యారు. అందువల్లనే మరికొన్ని నెలల్లో టి20 ప్రపంచకప్ జరగనున్నందున స్టార్‌క్రికెటర్ల జోడీని మళ్లీ జట్టులోకి తీసుకువస్తోంది. అందుకే ఆఫ్ఘన్‌స ఇరీస్‌కు ముందు ఎంపికచేస్తోంది.

## ఆర్కా కంపెనీ భాగస్వాములపై ధోనీ చీటింగ్ కేసు




**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ మరోసారి వార్తల్లోకి వచ్చారు. క్రికెట్ అకాడమీ విషయంలో ధోనీ భాగస్వామిగా ఉన్న ఒక కంపెనీ ఆయన్ను 15కోట్లమేర మోసగించిం ది. దీనితో ఆ భాగస్వామ్యంనుంచి వైదొలిగిన ఆయన వారిపై క్రిమినల్‌కేసు పెట్టారు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేసేందుకు ఆర్కా స్పోర్ట్స్ అండ్‌మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌సంస్థ 2017లో ధోనీతో ఒప్పందంచేసుకుంది. దీనిప్రకారం ఆర్కాస్పోర్ట్స్ ఫ్రాంచైజీ ఫీజులు, లాభాల్లో వాటానుక్రికెటర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఒప్పందం షరతులను పాటించడంలో కంపెనీ విఫలం అయింది. దీనిపై ఆర్కా స్పోర్ట్స్‌కు చెందిన మిహిర్ దివాకర్ సౌమ్య విశ్వాస్‌తో చర్చించినా ఫలితం లేకపోవడంతో ఆ ఒప్పందంనుంచి ధోనీ వైదొలిగారు. 2021 ఆగస్టు 15న ఆర్కాస్పోర్ట్స్‌కు ఇచ్చిన అథారిటీ లెటర్‌ను ఆయన రద్దుచేసుకున్నారు. తర్వాత పలు సార్లు లీగల్:నోటీసులు పంపించారు. అయినప్పటికీ అటువైపునుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ధోనీ తాజాగా కోర్టును ఆశ్రయించారు. మిహిర్, దివాకర్, సౌమ్య విశ్వాస్‌పై రాంచీ కోర్టులోక్రిమిల్‌కేసులు దాఖలుచేసినట్లు ఆయన తరపున ఆ్యయవాది వెల్లడించారు ఒప్పందాన్ని ఉల్లంఘించి ఆర్కాస్పోర్ట్స్ చేసిన మోసం కారణంగా ధోనీకి 15 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. దీనితో వారిద్దరిపై క్రిమినల్‌కేసు నమోదయింది. ధోనీ క్రికెట్ అకాడమీ పేరుతో ఆర్కాస్పోర్ట్స్ దేశంలోప లు చోట్ల అకాడమీలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇకదుబాయ్‌లో నూతన సంవత్సర వేడుకలు చేసుకున్న ధోనీ ఇటీవలే స్వదేశానికి తిరిగొచ్చారు. ఈ ఏడాదిజరగబోయే ఐపిఎల్‌కోసం సిద్ధం అవుతున్నారు.

### కొత్త ఐపిఎల్‌కు శక్తివంతమైన

## ముంబయి ఇండియన్స్ టీమ్




**ముంబయి:** వేలం తర్వాత ఐపిఎల్ 2024 కోసం ముంబయి ఇండియన్స్ స్మార్ట్‌గా తయారయింది. అందుబాటులోని బడ్జెట్‌ప్రకారం కావాల్సిన వారిని మాత్రమే కొనుగోలుచేసింది. ఈమినీ వేలంలో ముంబయి ఇండియన్స్ 17.75 కోట్ల పర్స్‌మనీతో బరిలోకి దిగింది. తక్కువ సొమ్ములే ఉన్నా ఎనిమిది మంది కత్తిలాంటి ఆటగాళ్లను కొనుగోలుచేసింది. వీరిలో నలుగురుఓవర్సీస్ ఆటగాళ్లు ఉండగా మరో నలుగురు స్వదేశీ ప్లేయర్లు ఉన్నారు. జోఫ్రా ఆర్చర్‌కు బదులుగా దక్షిణాఫ్రికానుంచి గెరాల్డ్ కోయిట్జీని కొనుగోలుచేస్తే మరో ఓవర్సీస్ పేసర్‌స్లాట్‌ను భర్తీ చేసేందుకు జూనియర్ మలింగగా గుర్తింపుపొందిన శ్రీలంక బైలర్ నువాన్‌తుషార్‌ను సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా ఆఫ్ఘన్ స్పిన్నర్ మహనమద్‌నబీనీ తీసుకుంది. మొత్తం ఆటగాళ్లు ఇపుడు జట్టుపరంగా 25 మందివరకూ ఉన్నారు. ఇంకా జట్టుపర్స్‌లో 1.05 కోట్లు ఉన్నాయి. వేలానికి ముందే గుజరాత్ టైటాన్స్‌కెప్టెన్ హార్థిక్ పాండ్యాను ట్రేడింగ్‌లో సాధించింది. వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ రొమారియో షెపర్డ్‌ను ఎల్‌ఎస్జీనుంచి ట్రేడింగ్‌చేసింది. 50 లక్షలకనీసధరకే కొనుగోలుచేసింది. ఇక ముంబయి ఇండియన్స్ పూర్తిజట్టులో కోయిట్జీ, దిల్షాన్ మధుషంక, శ్రేయస్ గోపాల్, నువాన్ తుషార్, నమాన్‌ధిర్,అన్షుల్ కంబోజ్, మహ్మద్ నబీ, శివాలిక్‌శర్మ, రోహిత్‌శర్మ డెవాల్డ్ బ్రేవిస్ సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, తిలక్‌వర్మ, టీమ్‌డేవిడ్ విష్ణువినోద్, అర్జున్ టెండూల్కర్ శామ్స్‌ములాని నేహాల్ వధేరా, జస్‌ప్రీత్‌బుమ్రా, కుమార్ కారినతకేయ, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, జాసన్ బ్రెహండార్ఫ్, రొమారియో షెపర్డ్ హార్థిక్ పాండ్యాలు ఉన్నారు.

# ప్రగతిపథంలోకి భారత్: ఐక్యరాజ్యసమితి నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 5:** ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. 2024లో భారత వృద్ధిరేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ఈ మేరకు 'ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాలు 2024' పేరిట ఐక్యరాజ్య సమితిలోని 'ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం' శుక్రవారం నివేదిక విడుదల చేసింది. భారత వృద్ధిరేటు 2024లో 6.2 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసినా, 2023 అంచనా అయిన 6.3శాతంతో పోలిస్తే ఇది తక్కువ. ఈ యేడాది వృద్ధికి బలమైన దేశీయ గిరాకీ, తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభిస్తుంది. చైనాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు ప్రైవేట్ పెట్టుబడుల కొరతను పాక్షికంగా భర్తీ చేస్తున్నాయి. అయినప్పటికీ, స్థిరాస్తి రంగంలోని సవాళ్ల వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎదురుగాలులు వీస్తున్నాయి. అందుకు భిన్నంగా భారత్‌లో ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో గణనీయ వృద్ధి నమోదైంది.




ఆర్థిక కార్యకలాపాల తీరును తెలియచేసే మ్యానుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ)' 2023 మూడో త్రైమాసికంలో ఒక్క భారత్ మినహా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో క్షీణించింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయి. దక్షిణాసియాలో ముఖ్యంగా భారత్‌లో 2023లో పెట్టుబడుల సెంటిమెంట్ బలంగా ఉంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ సరఫరా గొలుసులను వైవిధ్యీకరిస్తున్నాయి. దీంతో అనేక దేశాలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంనరదంగా చూస్తున్నాయి. ఇది భారత్‌కు కలిసొస్తుంది. 2023లోనూ ప్రకృతి విపత్తులు దక్షిణాసియా ప్రాంతాన్ని ప్రభావితం చేశాయి. జులై, ఆగస్టులో భారత్, నేపాల్, బంగ్లాదేశ్‌లోని చాలా ప్రాంతాలు అనావృష్టిని ఎదుర్కొన్నాయి. పాకిస్థాన్‌లో మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. భారత్‌లో ఆగస్టు నెలలో గత నాలుగు దశాబ్దాల్లోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో ప్రధాన పంటల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడింది. ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ జిడిపి వృద్ధి 2023లో 2.7 శాతం నుంచి 2024లో 2.4శాతానికి తగ్గుతుందని అంచనా.

## బ్రూక్‌ఫీల్డ్ చేతికి అమెరికన్ టవర్స్ భారత్ బిజినెస్

**న్యూఢిల్లీ, జనవరి 5:** భారత టెలికం రంగంలో మరో భారీ ఒప్పందం ఖరారైంది. 'అమెరికన్ టవర్ కార్పొరేషన్ (ఎటిసి)' భారత వ్యాపారాన్ని కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ సొంతం చేసుకోనుంది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ రెండు బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.16,500 కోట్లు పేర్కొంటూ శుక్రవారం ఓ సంయుక్త ప్రకటన విడుదలైంది. దీనికి నియంత్రణాపరమైన అనుమతులు రావాల్సి ఉంది. ఎటిసి ఇండియా పోర్ట్‌ఫోలియోలో దేశవ్యాప్తంగా 78వేల సైట్లు ఉన్నాయి. భారత టెలికం రంగంలో బ్రూక్‌ఫీల్డ్‌కు ఇది మూడో కొనుగోలు. 2022లో ఈ కంపెనీ దేశంలో 5వేల ఇండోర్ బిజినెస్ సొల్యూషన్ సైట్లు, స్మాల్ సెల్ సైట్లను సొంతం చేసుకుంది. తద్వారా టెలికం ఆపరేటర్లు 5జి నెట్‌వర్క్‌ను మారుమూల ప్రాంతాలకూ విస్తరించేందుకు తోడ్పాటునందించింది. 2020లో రిలయన్స్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ హోల్డింగ్స్ లిమిటెడ్ నుంచి 1,75,000 టవర్లను కొనుగోలు చేసింది. 'భారత దేశంలో మా టెలికం టవర్ పోర్ట్‌ఫోలియోను విస్తరించాలనుకుంటున్నాం. తద్వారా మా కస్టమర్లు, భాగస్వాముల కోసం విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తాం. ఎటిసి ఇండియా వంటి వ్యూహాత్మక కొనుగోళ్ల ద్వారా డిజిటల్ కనెక్టివిటీని విస్తృతం చేస్తాం. టెలికం మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి కట్టుబడి ఉన్నాం' అని బ్రూక్‌ఫీల్డ్ ఇండియా ఎంటి అర్పిత్ అగర్వాల్ అన్నారు. భారత్‌లో ఈ కంపెనీ నిర్వహణలో 25 బిలియన్ డాలర్లు విలువ చేసే ఆస్తులున్నాయి. మౌలిక, స్థిరాస్తి, పునరుత్పాదక ఇంధనం, ప్రైవేట్ ఈక్విటీ రంగాల్లో ఇవి విస్తరించాయి.




## కెసి ఎనర్జీ లిస్టింగ్ జోష్

**ముంబై, జనవరి 5:** కెసి ఎనర్జీ షేర్లు 367 శాతం లాభంతో రూ.252 వద్ద మార్కెట్లో లిస్టయ్యాయి. ఐపిఒలో ఇన్వెస్టర్లు కేసీ ఎనర్జీ షేర్లను గరిష్ఠ ఇష్యూ ధర రూ.54కి పొందారు. దీంతో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు తొలిరోజే ఒక్కో షేరుపై రూజ.198 చొప్పున భారీ లాభాన్ని ఆర్జించారు. అయితే లిస్టింగ్ అయిన వెంటనే అనేక మంది లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో షేర్లు 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరి రూ.239.45 వద్దకు చేరుకున్నాయి. వాస్తవానికి కంపెనీ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడిం ది.




ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించింది. ఈ ఐపిఒలో షేర్లను కొనుగోలు చేసేందుకు రిటైల్ ఇన్వె స్టర్లు ఒక్కోలాట్‌కోసం కనీస పెట్టుబడిగా రూ.1,08,000పెట్టుబడిగా పెట్టారు. అయితే ఒకలాట్ షేర్లు పొందిన వ్యక్తి తొలిరోజు రూ.3,96,000 భారీ లాభాన్ని అందుకున్నారు. కేసీ ఎనర్జీ ఐపిఒ మొత్తంగా 1,052.45 సార్లు సబ్ స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల వర్గం 1,311.10రెట్, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకోటా 1,668.97 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 127.71 రెట్లు సబ్‌స్రైబ్ చేయబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కె ట్ల నుంచి రూ.156.93 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒ కోసం ప్రైస్ బ్యాండ్ పరిశీలిస్తే రూ.51-54గా కంపెనీ నిర్ణయించింది.

## ప్రపంచ దేశాలపై డాలర్ పెత్తనం..అగ్రరాజ్యానికి భారీ షాక్!

## వాణిజ్యం

**వాషింగ్టన్, జనవరి 5:** అగ్రరాజ్యం అమెరికాకు భారీ షాక్. ఈ యేడాది ప్రపంచంలో పలు దేశా లు వ్యాపార నిమిత్తం వినియోగించే డాలర్‌ను ఇకపై తాము వినియోగించబోమని, సొంత కరెన్సీతో సంబంధిత లావాదేవీలు నిర్వహించేం దుకు సిద్ధంగా ఉన్నామని 20 దేశాలు తీర్మానించుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ వాణిజ్యం అంటే మనకు టక్కున గుర్తుకొచ్చేది అమె రికన్ డాలర్. ప్రపంచంలోనే 95శాతం దేశాలు అమెరికన్ డాలర్ ఆధారంగా వ్యాపారాన్ని కొనసాగిస్తూ వస్తున్నాయి. అయితే ఇకపై ట్రెండ్ మారనుంది. ఇప్పటికే బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్ వినియోగాన్ని తగ్గించేశాయి. సొంత కరెన్సీని ఆయా వాణిజ్య లావాదేవీలకు ఉప యోగిస్తున్నాయి. అయితే తాజాగా మరిన్ని బ్రిక్స్‌లో కూటమైన దేశాలు, ఆసియన్ దేశాలు డాలర్ పెత్తనాన్ని అంగీకరించడం లేదు. సొం తంగా తమ స్థానిక కరెన్సీని మాత్రమే ఉప యోగించుకునేందుకు సిద్ధమయ్యాయి. అటు బ్రిక్స్ కూటమితో పాటు ఆసియన్ దేశాలు కూడా డాలర్ ఆధిపత్యానికి చెక్ పెట్టనున్నాయి. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జా తీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం పెంచేందుకు, గళాన్ని వినిపించేం దుకు 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనాలకు 'బ్రిక్' కూటమి ఏర్పాటైంది. 2010లో దక్షిణాఫ్రికా చేరాక అది బ్రిక్స్‌గా అవతరించింది. తాజాగా మరో 5 దేశాలకు బ్రిక్స్ కూటమిలో సభ్యత్వం ఇస్తూ ప్రభుత్వం అధ్యక్షత వహిస్తున్న రష్యానయ ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్తగా ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వచ్చి చేరాయి. ప్రస్తుతం బ్రిక్స్ 10 దేశాల కూటమి అమెరికన్ డాలర్ వినియోగాన్ని విరమించుకోనున్నాయి. అదే సమయంలో 10 ఆసియన్ దేశా లు బ్రూనై, కంబోడియా, ఇండోనేషి యా, లావోస్, మలేసియా, మయ న్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయి లాండ్, వియత్నాంలు వ్యాపార లావా దేవీలకు యుఎస్ డాలర్ సొంత కరెన్సీ ని వినియోగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఫలితంగా ఈ యేడాది అదనంగా మరో 16 దేశాలు ఈ డి-డాలరైజేషన్ మిషన్‌లో చేరతాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఇది బలీయమైన ప్రపంచ ఆర్థిక కూటమిగా బ్రిక్స్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# ఆసియా బిలియనీర్ మళ్లీ అదానీయే


**న్యూఢిల్లీ, జనవరి 5:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ తిరిగి ఆసియా కుబేరుడిగా అవతరించారు. అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలపై సెబి విచారణను మినహాయించి ప్రత్యేకమైన దర్యాప్తులేమీ అవసరం లేదంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆయన సంపద గణనీయంగా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం గౌతమ్ అదానీ సంపద ఒక్కరోజే 7.7 బిలియన్ డాలర్లు పెరిగి 97.6 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఆయన రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీని దాటేసి ప్రపంచ సంపన్నుల జాబితాలో 12వ స్థానానికి చేరారు. 97 బిలియన్ డాలర్లతో అంబానీ 13వ స్థానంలో కొనసాగుతున్నారు.



అదానీ గ్రూప్ నమోదిత సంస్థల స్టాక్ విలువ పెంచేందుకు అవకతవకలు జరిగాయని, అకౌంట్ మోసాలకూ పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ గతేడాది ఆరంభంలో ఆరోపించిన విషయం విదితమే. దీంతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీ పతనమయ్యాయి. ఒ దశలో అదానీ కంపెనీల మార్కెట్ విలువ 150 బిలియన్ డాలర్ల మేర తగ్గిపోయింది. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు అదానీ గ్రూప్ అనేక చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను గడువు కంటే ముందుగానే చెల్లించింది. ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపేందుకు కొత్త పెట్టుబడిదారులతో భాగస్వామ్యం కుదుర్చుకొంది. బ్యాంకుల నుంచి కొత్తగా రుణాలు సమీకరించుకుంది. దీంతో కంపెనీ షేర్లు తిరిగి గాడినపడ్డాయి. హిండెన్‌బర్గ్ నివేదికపై సెబి దర్యాప్తు చేసి, అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలకు ఆధారాలు లేవని పేర్కొంది. సెబి దర్యాప్తుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సెబి దర్యాప్తుపై తమకు విశ్వాసం ఉందని తెలిపింది. విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా దర్యాప్తు సంస్థకు బదలీ చేయడానికి నిరాకరించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూల లాభపడ్డాయి. రిలయన్స్, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 72వేల మార్కును అందుకుంది. నిఫ్టీ కూడా 21,700 మార్కుపైన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 178.58 పాయింట్లు పెరిగి 72,026.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 52.20 పాయింట్లు పెరిగి 21,710.80 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.16గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్‌క్రూడాయిల్ ధర 78.35 డాలర్లుగా ఉంది. అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 2045 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14